## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.09-02-2015 సోమవారం** ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 31-01-2015.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/577- ది.13-11-2014 గురువారం మరియు ది.14-11-2014 శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవీకరించుట గురించి.

2/578- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/579- ప్రాజెక్టు ఆఫీసరు, రాజీవ్ విద్యామిషన్, కృష్ణా, మచిలీపట్నం వారు నెం: 10149(B4)A5/2012, ది.19-05-2014 గల లేఖలో అర్బన్ డిప్రైవ్‌డ్ బాలలకు అనగా వీధి బాలలకు, తల్లితండ్రుల సంరక్షణ లేని వారికి, అనాథ పిల్లలకు రెసిడెన్సియల్ స్కూలు ఒకటి కృష్ణా జిల్లాకు మంజూరు అయినట్లు, ఇందు నిమిత్తము రూ.105.00 లక్షలు రాజీవ్ విద్యామిషన్ క్రింద మంజూరు అయినట్లు, ఇందు నిమిత్తము స్థలము కొరకు తనిఖీ చేయగా, 23వ డివిజను అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ నగరపాలక సంస్థ ఎలిమెంటరి స్కూలు ఆవరణలో ఖాళీ స్థలము ఉన్నట్లు, సదరు స్థలము 38.80 x 45.50 మీ. కొలతలు గల స్థలము అర్బన్ డిప్రైవ్‌డ్ బాలల రెసిడెన్సియల్ స్కూలు నిర్మాణము నిమిత్తము రాజీవ్ విద్యామిషన్, కృష్ణా వారికి కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియచేయునది, అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎల్.పి. నెం: 47/74లోని లేఅవుట్ ఖాళీ స్థలము మొత్తము 3430.55 చ.గ.లు ఉన్నది. సదరు స్థలములో ఉత్తర, దక్షిణ కార్నర్‌లో బాల భవనము మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారి RSTC (Residential Special Training Center) హాస్టల్ భవనము ఉన్నది. సదరు లేఅవుట్ ఖాళీ స్థలము ప్రైమరీ స్కూలు నిమిత్తము రిజర్వు చేయబడినది. రాజీవ్ విద్యామిషన్ వారికి సదరు లేఅవుట్ ఖాళీ స్థలములో తూర్పు వైపున 35 మీ. x 40 మీ. కొలతల స్థలము కేటాయించవచ్చును. సదరు కొలతలు గల స్థలము పై ప్రాజెక్టు ఆఫీసరు గారి నిర్ణయము కొరకు లేఖ వ్రాయగా వారు సదరు స్థలము సరిపోవునని తెలుపుచూ ది.05-12-2014న లేఖ వ్రాసియున్నారు. అయితే ప్రభుత్వము వారు జి.వో.యం.యస్.నెం.72 యం.ఏ., ది.20-02-2002 గల ఉత్తర్వులలో లే అవుట్ ఖాళీ స్థలములను లేఅవుట్ నందు రిజర్వు చేసిన ఉపయోగమునకు తప్ప ఇతర ప్రయోజనములకు ఉపయోగించవలదని ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున రాజీవ్ విద్యామిషన్ వారు కోరిన విధముగా అర్బన్ డిప్రైవ్‌డ్ బాలల రెసిడెన్షియల్ స్కూలు భవన నిర్మాణము నిమిత్తము అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎల్.పి.నెం: 47/74లోని లేఅవుట్ ఖాళీ స్థలములో స్కెచ్‌లో చూపిన విధముగా తూర్పు వైపున 35 మీ. x 40 మీ. కొలతలతో స్థలము ఖరీదు కృష్ణా జిల్లా కలెక్టరు గారు నిర్ణయించిన ఖరీదు చెల్లించుట లేక ఉచితముగా ప్రభుత్వము వారి అనుమతికి లోబడి మరియు స్థలము కేటాయించుచూ కౌన్సిలు తీర్మానము చేసిన రెండు నెలలలో నిర్మాణము చేయవలెను లేని యెడల స్థలము కేటాయింపు రద్దు పరచబడునని షరతుపై స్థలము కేటాయించుటపై కౌన్సిలు వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి1-121138/2014)

4/580- శ్రీ యేదుపాటి రామయ్య, 28వ డివిజను కార్పోరేటరు గారు తమ ప్రతిపాదనలో భవానీపురం ఆర్.యస్.నెం: 63, ఎల్.పి.నెం: 53/89లో మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ లేఅవుట్‌లో ప్లానులకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు. ఇందుపై కౌన్సిలువారు తమ తీర్మానము నెంబరు: 190, ది.07-08-2014న గల తీర్మానములో సి.ఏ.నెంబరు: 3329/2008, సి.ఏ.నెంబరు: 3337 మరియు 3339/2008లలో సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంటు ఇచ్చియున్నదని అందులో జి.పి.గారు కూడా అప్లికెంట్సుకు అనుకూలముగా ఉన్నారని సదరు విషయములను పరిగణలోనికి తీసుకుని భవన నిర్మాణములకు అనుమతులు మంజూరు చేయవలసినదిగా తీర్మానించియున్నారు.

సదరు తీర్మానము నకలు జతపరచుచూ ప్రభుత్వము వారికి ది.30-10-2014న లేఖ వ్రాయబడినది.

అయితే ది.24-11-2014, నెంబరు: యం2-130849/2014 గల యు.వో.నోటులో కార్యదర్శి ఇన్‌చార్జి, విజయవాడ నగరపాలక సంస్థ వారు ది.07-08-2014న జరిగిన కౌన్సిలు తీర్మానము నెంబరు: 190/190 పొరపాటున తప్పుగా వ్రాయబడినందున ఈ క్రింది విధముగా సవరించడమైనదని తెలిపియున్నారు.

"రివైజ్ చేసిన తీర్మానము : 190/190 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనదని తెలిపియున్నారు."

ఇందుపై తెలియచేయునది భవానీపురంలోని ఆర్.యస్.నెం.63లోని ఎ.35.20 సెంట్లు భూమి హజరత్ గాలీబ్ సాహెబ్ దర్గాకి చెందిన భూమిని మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారికి అమ్మకం చేయగా మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారు సదరు ఎ.35.20 సెంట్లు భూమికి ఉడా వారి ద్వారా ఎల్.పి.నెం: 53/89 ద్వారా లేఅవుట్ ఆమోదము పొంది యున్నారు . అయితే దర్గా కమిటీ అంతకు ముందే లక్ష్మీ శ్రీనివాస కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారితో సేల్ అగ్రిమెంటు కుదుర్చుకొని వున్నందున సదరు లేఅవుట్ స్థలము విషయమై లక్ష్మీ శ్రీనివాస కో-ఆపరేటివ్ సొసైటీ, మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ మరియు దర్గా కమిటీ మధ్య స్థానిక కోర్టులలో హైకోర్టులో మరియు సుప్రీం కోర్టులో దావాలు జరిగినవి.

గౌరవ సుప్రీం కోర్టు వారు ది.06-05-2008 గల సివిల్ అప్పీలు నెం: 3329, 3337, 3338 మరియు 3339/2008 గల ఉత్తర్వులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని ఈ విషయముపై మరియు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు వ్యవహారములపై ఎంక్వయరీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

ప్రభుత్వము వారు సుప్రీంకోర్టు ఉత్తర్వులు పై జి.వో.నెం.219 M.W.(W.1) శాఖ, ది.30-07-2012 గల ఉత్తర్వుల ద్వారా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎ.పి.హౌసింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ వారిని వక్ఫ్ బోర్డు వ్యవహారముపై మరియు మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారికి దర్గా హజరత్ గాలీబ్ సాహెబ్‌కి వారికి చెందిన భూమి ఎ.35.20 సెంట్లను వక్ఫ్ బోర్డు అమ్ముటపై ఎంక్వయరీ చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందుపై ఎంక్వయరీ ఆఫీసరు నివేదిక ప్రభుత్వము వారికి సమర్పించుచూ సదరు భూమి మహమ్మదీయ కో-ఆపరేటివ్ సొసైటీ వారికి అమ్ముటలో, సదరు సొసైటీ సభ్యులకు ప్లాట్ల కేటాయింపులో అనేక అవకతవకలు జరిగినట్లు నివేదిక ఇచ్చియున్నారు. దీనిపై ప్రభుత్వము వారు జి.వో.నెం.134, ది.08-08-2013 M.W.(IDM) శాఖ వారు సదరు ఎంక్వయరీ ఆఫీసరు నివేదిక ప్రకారము సంబంధిత శాఖల అధికారులు/సిబ్బంది పై చర్యల కొరకు మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారిని సదరు అక్రమ ప్లాటుదారులకు నోటీసులు జారీ చేయుట మొదలయిన వాటిపై ఉత్తర్వులు ఇచ్చియున్నారు. దీనిపై ప్రభుత్వము వారి నుండి తుది ఉత్తర్వులు ఏమియూ ఇప్పటి వరకు వచ్చియుండలేదు.

విజయవాడ నగరపాలక సంస్థ వారిచే మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారి లేఅవుట్‌లో గతములో భవన నిర్మాణ ప్లానులు అనుమతి మంజూరు చేయడమైనది. అయితే స్పెషల్ ఆఫీసరు మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగు, విజయవాడ వారు వారి లేఖ నెం: B1/105/86, ది.01-07-2006 ప్రకారము సదరు మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ లేఅవుట్‌లో ప్లానుల మంజూరును అప్పటి కమీషనరు గారి నోటు ఉత్తర్వులు ది.17-05-2007 ప్రకారం నిలుపుదల చేయడమైనది.

సదరు మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారు ప్లానులు మంజూరు చేయవలసినదిగా అనేక ధరఖాస్తులు సమర్పించియున్నారు. అయితే అధ్యక్షులు, లక్ష్మీ శ్రీనివాస కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ వారు సదరు లేఅవుట్‌లోని ప్లాట్లలలో ఎటువంటి నిర్మాణాలు జరపకుండా చర్యలు తీసుకొనవలసినదిగా అనేక ధరఖాస్తులు సమర్పించియున్నారు. సదరు లేఅవుట్‌లోని ప్లాట్లలలో నిర్మాణాల కొరకు B.A. ధరఖాస్తులు సమర్పించగా విజయవాడ నగరపాలక సంస్థ వారిచే సదరు ప్లానులు త్రిప్పి పంపడమైనది. సదరు లేఅవుట్‌లో ప్లానులో మంజూరు చేయవలసినదిగా గతములో కౌన్సిలు వారు 361, ది.25-02-2004లో మరియు కౌన్సిలు తీర్మానము నెం: 535, ది.08-02-2007లో తీర్మానించియున్నారు.

పై అంశముల దృష్ట్యా మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ లేఅవుట్‌లోని ప్లాట్లలలో భవన నిర్మాణం ప్లానుల అనుమతి విషయముపై గతములో శ్రీమతి జి. ఝాన్సీ గారు, స్టాండింగు కౌన్సిలు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి వ్రాయగా వారు తమ లీగల్ ఒపీనియన్‌లో ప్లానుల అనుమతి తిరస్కరించవలసినదిగా సలహా ఇచ్చియున్నారు. ఇందు విషయమై ప్రభుత్వము (M.W.Department) వారికి కూడా ది.06-08-2011 మరియు ది.08-02-2013 (M.A.& U.D.Department వారికి)న మరియు ది.30-10-2014 (M.A.& U.D.Department) వారికి లేఖలు వ్రాసి తదుపరి ఉత్తర్వులు కోరగా ప్రభుత్వము వారి నుండి ఎటువంటి ఉత్తర్వులు వచ్చియుండలేదు. గవర్నమెంటు ప్లీడరు M.A.& U.D.Department, హైదరాబాదు వారు ది.03-04-2014 గల లీగల్ ఒపీనియన్‌లో హైకోర్టులో గల W.P.No: 18873/2011 గల దావా తీర్పునకు లోబడి ప్లానులు మంజూరు చేయవచ్చునని న్యాయ సలహా ఇచ్చియున్నారు.

మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ మరియు లక్ష్మీ శ్రీనివాస కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీల మధ్యన భవానీపురంలోని ఆర్.యస్.నెం: 63 లోని భూమి ఎ.35.20 సెంట్లు విషయమై ఉన్న వివాదము పై సుప్రీం కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారు ఎంక్వయిరీ నిర్వహిస్తున్నందున మరియు సదరు లేఅవుట్‌లోని ప్లాట్లలలో నిర్మాణాల విషయమై ప్రభుత్వము ఉత్తర్వుల కొరకు M.W.Department and M.A.& U.D.Department, Hyderabad వారికి లేఖలు వ్రాసినప్పటికిని ఎటువంటి ఉత్తర్వులు వచ్చియుండనందున, మహమ్మదీయ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ లేఅవుట్‌లో ప్లానులు మంజూరు విషయమై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందుంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి1-43629/1985)

5/581- సూచిక: 1. G.O.Rt.No.399, Revenue (DM-1) Dept., dt.13-12-2010.
2. Proceedings No.16488/2010/N2, dt.17-01-2011 of the Commissioner & Director of Municipal Administration.
3. Lr.No.16060/2012/N2-7, dt.28-08-2012 of CDMA, Hyderabad.
4. Memo No.18643/Bud.2/2011, dt.20-09-2012 of Principal Secretary, MA & UD Dept., Govt., of A.P., Hyderabad.
5. కార్య నిర్వాహక ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, విజయవాడ వారి లేఖ నెం.236/AB/A4/2014, తేది: 03-09-2014.

6. మున్సిపల్ కమీషనరు, విజయవాడ వారి లేఖ నెం.SE-11318/2006, dt.7-10-2014.
7. కమీషనర్ మరియు డైరెక్టరు, హైదరాబాద్ వారి ఉత్తర్వుల నెం.16488/2010/J2, తేది: 15-11-2014.
8. మున్సిపల్ కమీషనరు, విజయవాడ వారి లేఖ నెం.CE-11318/2006, dt.25-11-2014.
9. కార్య నిర్వాహక ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, విజయవాడ వారి లేఖ నెం.236/AB/A4/2014, తేది: 28-11-2014.

విజయవాడ నగరములో జల్ తుఫాను కారణముగా పాడైపోయిన రోడ్లు మరమ్మత్తుల కొరకు గవర్నమెంటు వారు G.O.Rt.No.399 Revenue (DM-1) Department, Dt.13-12-2010 ద్వారా జల్ తుపాను కొరకు కేటాయించిన రూ.430.98 కోట్లలో Municipal Administration & Urban Development Department కు రూ.61.13 కోట్లు కేటాయించుట జరిగినది.

తదుపరి సూచిక నెం.2లో Proceedings No.16488/2010/N2, Dt.17-01-2011 of Commissioner & Director of Municipal Administration ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు రూ.1.75 కోట్లు మంజూరు చేసియున్నారు.

సదరు గ్రాంటు నుండి విజయవాడ నగరపాలక సంస్థలోని 3 నియోజకవర్గ పరిధిలో Public Health Department వారు రూ.1.75 కోట్లుకు ఈ క్రింద తెలిపిన పనులు చేపట్టుట జరిగినది. సదరు పనులకు ఇంజినీరు-ఇన్-చీఫ్, హైదరాబాదు వారు సాంకేతికముగా ఆమోదము తెలిపి సూపరింటెండింగ్ ఇంజినీరు, పబ్లిక్ హెల్త్ వారు టెండర్లు పిలిచి పనులు చేపట్టుట జరిగినది.

సదరు పనిని M/s.వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ప్రై.లి. వారికి అగ్రిమెంటు నెం.45/2011-12 తేది.03-03-2012 న రూ.1,61,96,229/- లకు అప్పగించియున్నారు. వారు ఆ పనిని రూ.1,24,81,600/-ల విలువైన పనిని పూర్తి చేసిన పిదప రూ.35,73,168/-లకు మాత్రమే బిల్లులు చెల్లించుట జరిగినది. ఇంకనూ రూ.89,08,432/-లు చెల్లించవలసియున్నది. మిగిలిన పనిని ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము నిలిపివేయుట జరిగినది.

తదుపరి సూచిక 4 ద్వారా గవర్నమెంటు వారు జల్ తుపాను పనులకు తదుపరి చెల్లింపులు సంబందిత పురపాలక సంస్థ వారే వారి సొంత నిధుల నుండి చెల్లించవలెనని ఆదేశములు ఇచ్చియున్నారు.

సూచిక 5లో కార్యనిర్వాహక ఇంజినీరు, పబ్లిక్ హెల్త్, విజయవాడ వారు ఇంకనూ చెల్లించవలసిన మొత్తము రూ.89,08,432/-లు గత 25 మాసముల నుండి పెండింగులో ఉన్నందున మునిసిపల్ కార్పోరేషను వారి నిధుల నుండి చెల్లించవలసినదిగా కోరియున్నారు. సూచిక 6 లో, కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారు ఈ విషయముపై సంబంధము లేదని తెలిపియున్నారు. సూచిక7 లో CDMA, హైదరాబాదు వారి ఉత్తర్వులలో జల్ తుపానుకు సంబందించి పూర్తి అయిన పనులకు గాను మిగిలిన చెల్లింపులు మునిసిపల్ నిధుల నుండి చెల్లించవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సూచిక8 లో CDMA, హైదరాబాదు వారి ఆదేశానుసారము పనులకు సంబందించి అన్ని వివరములను పంపవలసినదిగా పర్యవేక్షక ఇంజినీరు, పబ్లిక్ హెల్త్ (Q.C.Circle) గుంటూరు వారిని కోరడమైనది. సూచిక 9లో కార్యనిర్వాహక ఇంజినీరు, పబ్లిక్ హెల్త్, విజయవాడ వారు అన్ని వివరములను పంపియున్నారు.

సదరు విషయముపై CDMA, హైదరాబాదు వారి ఆదేశానుసారము కాంట్రాక్టరు వారికి చెల్లించవలసిన మిగిలిన సొమ్ము రూ.89,08,432/-లు Pay & Accounts Officer, Works & Projects వారికి చెక్ ద్వారా చెల్లించుటకు కౌన్సిలు వారి ఆమోదము కొరకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.SE-11318/2006)

6/582- శ్రీమతి ఎమ్.రాధ, లాంగ్వేజి పండిట్, హిందీ గారు తాను ప్రస్తుతము గుంటూరు జిల్లా పరిషత్ ఆధీనములోని పెదకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పని చేయుచున్నానియు, తన భర్తగారు విజయవాడ గవర్నరుపేట-1 డిపో నందు కండక్టరుగా పనిచేయుచున్నారనియు, తమ నివాసము విజయవాడ కృష్ణలంకలో ఉన్నందున యిక్కడినుండి ప్రతిరోజు గుంటూరు వెళ్లి వచ్చుట మరియు కుటుంబ బాధ్యతలు నెరవేర్చుట కడు కష్టముగా

ఉన్నందున తనను విజయవాడ నగరపాలక సంస్థలోని ఏదేని పాఠశాలలో హిందీ పండిట్‌గా నియామకమునకు అనుమతించవలసినదిగా కోరినారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ యందు ప్రస్తుతము 5 హిందీ లాంగ్వేజి పండిట్ పోస్టులు ఖాళీగా వున్నవి.

మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్కూళ్ల యందు హిందీ పండిట్ అవసరము మిక్కిలిగా ఉన్నందున, మరియు 10వ తరగతి పరీక్షలు తొందరలో జరుగును. కనుక శ్రీమతి ఎమ్.రాధ, లాంగ్వేజి పండిట్ గారి విజ్ఞప్తిని మన్నించి వారి సేవలను గుంటూరు జిల్లా పరిషత్ ఆధీనము నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయించుటకు ఎటువంటి అభ్యంతరము లేదని ప్రభుత్వము వారికి తెలియచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.K2-154620/2014)

7/583- శ్రీమతి పి.ఇందులక్ష్మి, లాంగ్వేజి పండిట్, హిందీ గారు తాను ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని SPSMCH స్కూలులో హిందీ పండిట్‌గా పని చేయుచున్నాననియు, తన భర్తగారు వేదాద్రిలోని ఆలయము నందు ప్రధాన అర్చకులుగా పనిచేయుచున్నారనియు, తన ఉద్యోగము విజయవాడలో ఉన్నందున తమ నివాసమైన నందిగామ నుండి ప్రతిరోజు విజయవాడ వెళ్లివచ్చుట మరియు కుటుంబ బాధ్యతలు నెరవేర్చుట కడు కష్టముగా ఉన్నందున, అందువలన ప్రతి రోజు షుమారు 100 కి.మీ.లు బస్సులో ప్రయాణము చేయుట వలన తన ఆరోగ్యము దెబ్బతిన్నదనియు మరియు వృద్ధులైన తన అత్తామామలను చూచుకొనవలసిన బాధ్యత తనపై ఉన్నదనియు కావున తన సేవలను విజయవాడ నగరపాలక సంస్థ నుండి కృష్ణాజిల్లా పరిషత్‌కు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ యందు ప్రస్తుతము 5 హిందీ లాంగ్వేజి పండిట్ పోస్టులు ఖాళీగా వున్నవి.

సదరు ఖాళీల వివరములను త్వరలో నిర్వహించబోవు డి.ఎస్.సి.లో పూరించుటకు రాష్ట్రప్రభుత్వము వారికి తెలియచేసియున్నాము.

కనుక శ్రీమతి పి.ఇందులక్ష్మి, లాంగ్వేజి పండిట్ గారి విజ్ఞప్తిని మన్నించి వారి సేవలను విజయవాడ నగరపాలక సంస్థ నుండి కృష్ణాజిల్లా పరిషత్ ఆధీనమునకు బదిలీ చేయించుటకు ఎటువంటి అభ్యంతరము లేదని ప్రభుత్వము వారికి తెలియచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.K2-155366/2014)

8/584- విజయవాడ నగరపాలక సంస్థ డా. జె.డి.ఎమ్. నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో ఎస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీ బి.మహీధర్ గారు తన తలిదండ్రులు రాజమండ్రిలో నివసించుచున్నారనియు, వారిద్దరూ తీవ్ర అనారోగ్యంతో బాధ పడుచున్నందున తన సేవలు వారికి చాలా అవసరమై యున్నందున తన సేవలను విజయవాడ నగరపాలక సంస్థ నుండి బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

పిఠాపురం పురపాలక సంస్థలో ఎస్.జి.టి.గా పని చేయుచున్న శ్రీమతి బషీరున్నీసాగారు తన భర్త విజయవాడలోని సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు నందు పని చేయుచున్నారనియు కావున తన సేవలను పిఠాపురం పురపాలక సంస్థ నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

పై యిద్దరి పరస్పర బదిలీకి అభ్యంతరం లేదని పిఠాపురం పురపాలక సంస్థ కమీషనరుగారు తమ సమ్మతిని ది.17-10-2014 న గల తమ లేఖలో తెలిపియున్నారు.

కావున పై యిద్దరి పరస్పర బదిలీకి ఎటువంటి అభ్యంతరము లేదని ప్రభుత్వము వారికి తెలియచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసువారి ప్రతిపాదన చదవడమైనది.
(Rc.K2-135173/2014)

9/585- శ్రీమతి కె.ఉమా మహేశ్వరీ దేవి, పి.ఇ.టి. గారు తాను ప్రస్తుతము గుడివాడ మునిసిపాలిటీ ఆధీనములోని AGKM ఉన్నత పాఠశాలలో పి.ఇ.టి. గా పని చేయుచున్నాననియు, తన భర్తగారు విజయవాడ నందు ప్రైవేటు కంపెనీలో పని చేయుచున్నారనియు, తన్నపై ఆధారపడిన వృద్ధులైన తలిదండ్రులను సేవించుకొనవలసి యున్నదనియు తమ నివాసము విజయవాడలో ఉన్నందున యిక్కడినుండి ప్రతీరోజు గుడివాడ వెళ్లివచ్చుట మరియు కుటుంబ బాధ్యతలు నెరవేర్చుట కడు కష్టముగా ఉన్నందున తనను విజయవాడ నగరపాలక సంస్థలోని ఏదేని పాఠశాలలో పి.ఇ.టి. గా నియామకమునకు అనుమతించవలసినదిగా కోరినారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ యందు ప్రస్తుతము ఒక పి.ఇ.టి. గారి విజ్ఞప్తిని మన్నించి వారి సేవలను గుడివాడ మునిసిపాలిటీ ఆధీనము నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయించుటకు ఎటువంటి అభ్యంతరము లేదని ప్రభుత్వమువారికి తెలియచేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.K2-154623/2014)

10/586- కౌన్సిలు వారి తీర్మానము నెం.361, ది.13-11-2014 ను చదవడమైనది. 40వ డివిజను కార్పోరేటరు షేక్ ఆసిఫ్ గారు తమ ప్రతిపాదన నందు 40వ డివిజను మహంతిపురం, కృష్ణవేణి మార్కెట్ వెనుకవైపున ఉన్న మస్తాన్ వీధి, తదితర వీధులలో సైడు డ్రైన్సు లోపల వాటర్ పైపులైనులు కూడా ఉండుట వలన చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నదని కావున సదరు డ్రైయిన్ల నుండి పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించుటకు చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. అందుపై కార్పోరేషన్ కౌన్సిలు వారి తీర్మానము నెం.361, ది.13-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా 40వ డివిజను మహంతిపురం, కృష్ణవేణి మార్కెట్ వెనుకవైపున ఉన్న మస్తాన్ వీధి, తదితర వీధులలో సైడు డ్రైన్సు లోపల కల్వర్టునందు వాటర్ పైపులు, కేబులు వైర్లను తొలగించడం జరిగినది. అందువలన మురుగునీరు పోవుటకు ఆటంకము లేకుండా మరియు ప్రజలకు ఎటువంటి యిబ్బంది లేకుండా సిల్టును తొలగించడం జరిగినది. ప్రతి సంవత్సరము సదరు డ్రైన్ల యందు యింజనీరింగు సెక్షను వారిచే సిల్టును తొలగించడం కూడా జరుగుచున్నది. సదరు విషయము కౌన్సిలు వారికి పరిశీలనార్ధము ఉంచడమైనది.
(Rc.F12-142829/2014)

**<u>శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

11/587- 13వ డివిజన్‌లోని కె.జె. గుప్తా కళ్యాణ మండపం నందు ఒక ప్రక్క సౌత్ వెస్ట్ కార్నర్‌లో 0.05 సెంట్ల 2 చ.ల స్థలమును కేటాయించిన యెడల సదరు కాలనీ కె.జె. గుప్తా మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి స్వంత ఖర్చులతో రీడింగ్ రూం నిర్మించుకుని నిర్వహించుకుంటారని తెలిపినారు. కావున, సదరు స్థలమును వారికి రీడింగ్ రూం నిమిత్తం కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

12/588- కె.జె. గుప్తా కళ్యాణ మండపము రోడ్డు ముఖ ద్వారము ఇబ్రాయలపేట వద్ద చాలా ఇరుకున ఉన్నది. గతంలో ఇక్కడ భవన యజమాని బిగ్-సి వారికి భవన ప్లాను మంజూరు చేసినప్పుడు, షరతులతో మంజూరు చేసినారు. కావున ఆ షరతుల ఆధారంగా మరియు అక్కడ ఉన్న ఆక్రమణదారులను తొలగించి ఆ రోడ్డును వెడల్పు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

13/589- నగరంలో స్వయం సంఘ మహిళలు ప్రమాదం వలన సహజ మరణం వలన చనిపోయినటువంటి సందర్భములో అభయ హస్తం, జనశ్రీ, ఇన్సూరెన్సు, కట్టినటువంటి పాలసీదారుల నష్టపరిహారం కొరకు నామినీలు (వారసులు) సమర్పించేటటువంటి ధృవపత్రాలు (అర్జీలు) మరియు బంగారు తల్లి పథకంలో భాగంగా సమర్పించేటటువంటి ధృవపత్రాలు U.C.D. సెక్షన్ నందు సమర్పించే విధానంగాను సమర్పించిన వారికి తగిన రశీదు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

14/590- విజయవాడ నగరంలో ఉన్నటువంటి మహిళా స్వయం సహాయక సంఘాలలోని మహిళలు మరియు వారి భర్తలు సహజ మరణం వలన మరియు ప్రమాదం వలన చనిపోయినటువంటి వారికి ఇచ్చేటటువంటి అభయహస్తం, జనశ్రీ ఇన్సూరెన్సు పాలసీదారులకు నష్టపరిహారం త్వరగా ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

15/591- నగరంలోని స్వయం సహాయక సంఘంలోని మహిళలు చనిపోయిన సందర్భములో చనిపోయినటువంటి మహిళలు బ్యాంకు వారి దగ్గర తీసుకున్నటువంటి రుణము తిరిగి చెల్లించలేకపోతున్నందున చనిపోయిన మహిళలు తీసుకున్నటువంటి లింకేజి రుణము ఇతర మహిళలు కట్టవలసివచ్చుచున్నందున నిర్బంధ భీమా (Insurance) విధానాన్ని అమలుపరచుచూ ప్రీమియం సొమ్ము నేరుగా వారియొక్క పొదుపు ఖాతా నుండి ప్రతి సంవత్సరం (1-4-2014 to 31-3-2015) ఫైనాన్షియల్ ఇయర్ ప్రకారం ఇన్సూరెన్సు కంపెనీ వారి ఖాతాలకు జమ చేసుకొనే విధానాన్ని అమలుపరిచేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/592- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహిస్తున్నటువంటి పాఠశాలల్లో విద్యా కమిటీలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/593- విజయవాడ నగర పరిధిలో ఉన్నటువంటి ఎయిడెడ్ (AIDED) పాఠశాలను విజయవాడ నగరపాలక సంస్థ విద్యా విభాగానికి నిర్వహణ బాధ్యత నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

18/594- విజయవాడ నగరపాలక సంస్థలో యు.జి.డి. నీటి సరఫరా విభాగము నందు కాంట్రాక్టు లేబరుగా పనిచేస్తున్నటువంటి కార్మికులకు చాలీ చాలని వేతనం చెల్లిస్తున్నందున ప్రస్తుత జీవన వ్యయం పెరిగినందున వారి జీవన వ్యయానికి సమానంగా జీతాలు పెంపుదల చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

19/595- విజయవాడ నగరంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహణ సందర్భముగా వివిధ డివిజన్లలో నగర ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలు, సంక్షేమ పథకాల అర్జీలను కంప్యూటరీకరణచేసి నిర్దిష్ట కాల పరిమితితో పరిష్కరించుటకు కావలసిన నిధులు రాష్ట్ర

ప్రభుత్వం వెంటనే మంజూరు చేయునట్లు తగు చర్యలు చేపట్టాలని, అర్హులైన సంక్షేమ పథకాల అర్జీలు సర్వే పూర్తిచేసి శాంక్షన్ చేయుటకు తగు కార్యాచరణ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/596- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడ నగరమునకు అతి దగ్గరలో ఏర్పాటు చేయబడుచున్నందున నగరపాలక సంస్థ పలు అభివృద్ధి ప్రణాళికలు చేపట్టాల్సి వుంటుంది. రాజధాని ఏర్పాటు ప్రభావం నగర పరిధిలోని అన్ని తరగతుల ప్రజా జీవనంపైపడుచున్నది. కావున రాజధాని ఏర్పాటు సందర్భముగా నగరంలో జరుగు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ మరియు రాజధాని ఏర్పాటుకు అనుగుణంగా నగర పరిధిలో అభివృద్ధికి తగు ప్రణాళికలు రూపొందించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-</u>**

21/597- విజయవాడ నగరపాలక సంస్థలో అన్ని వ్యాపార సంస్థలు తెలుగులో వ్యాపార సంస్థ పేరు ఉండునట్లు, తదుపరి వేరే ఏ భాష అయినా వుండునట్లుగా చర్యలు తీసుకొనాలని అలాగే ముందుగా నగరపాలక సంస్థ దుకాణ సముదాయములకు అమలు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కోసూరు శైలజ, 20వ డివిజన్ మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

22/598- కొత్త వంతెన కాలువ ప్రక్కన ఉన్నటువంటి పాత టాయిలెట్‌ను తొలగించి క్రొత్త టాయిలెట్స్ నిర్మించి Paid & Use గా సులభా వారికి అప్పగించి BOT పద్ధతిన నిర్మించవలెను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

23/599- 14వ డివిజన్‌లోని పెన్షన్ల అర్హత కొరకు ఏర్పాటు చేసిన కమిటీ 314 మంది. అర్హత ఉన్నవారీగా నిర్ధారించి పంపడమైనది. వాటిలో 151 మందికి మాత్రమే మంజూరు చేసినందున మిగిలిన వారికి మరియు ఆధార్ లేని పింఛనుదారుల వివరాలు ఆధార్‌తో సహా అందజేసిన వారికి గత కొంత కాలంగా నెలవారీ పెన్షన్లు తీసుకుంటున్న వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

24/600- నగరంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుస్తక నిర్వహణకు శిక్షణలు ఏర్పాటు చేయుట, ఆహార భద్రత, ఆరోగ్యం, విద్య, సామాజిక సాంకేతిక సేవల కొరకు స్లమ్ స్థాయి సమైక్యల సమావేశము నందు అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించటమైనది.

25/601- 14వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పూర్తిఅయిన వీధులల్లోని మురుగు నీటి పారుదల కాలువలు వెడల్పు, లోతు ఎక్కువగా వున్నందున ఆ డ్రైన్ల ద్వారా పందికొక్కులు, ఎలుకలు పెద్ద పెద్ద రంధ్రాలు చేయటం వలన కల్వర్టులు గోడలు విరిగిపోవుట సి.సి. రోడ్లు, బి.టి. రోడ్లు విరిగిపోవుచున్నందున తక్షణం యు.జి.డి. పూర్తయినటువంటి వీధుల్లోని లోతైన అన్ని డ్రైన్లను బాటాలను ఎత్తు పెంచగలందులకు ప్రతిపాదన.

26/602- నగరంలో స్వయం సహాయక సంఘ మహిళలు సహజ మరణం వలన, ప్రమాదం వలన చనిపోయిన సందర్భములో జనశ్రీ మరియు అభయ హస్తం పథకాల ద్వారా వచ్చేటటువంటి నష్టపరిహారము చెల్లించుటకు సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

27/603- విజయవాడ నగరంలో గత నాలుగు సంవత్సరములుగా సామాజిక పెన్షన్ల పంపిణీలో జరిగినటువంటి అవకతవకల మీద సమగ్ర విచారణ జరిపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

28/604- విజయవాడ నగరంలో ప్రతి రోజు తీసుకొనేటటువంటి పారిశుద్ధ్య కార్మికుల హాజరు శాతాన్ని వికేంద్రీకరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

29/605- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు ప్రమేయంలేని వైద్యం అందించడానికి ఉద్దేశించిన హెల్త్ కార్డుల పథకంను మునిసిపల్ ఉద్యోగుల, పెన్షనర్ల నుండి ప్రీమియం వసూలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా పథకం అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది. ఈ పథకం ప్రవేశపెట్టడం వలన గతంలో వున్న అనారోగ్యంనకు గురైన ఉద్యోగ పెన్షనర్ల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించే మెడికల్ రియింబర్స్‌మెంట్ విధానంను రద్దు చేయడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం. మెడికల్ రియింబర్సుమెంట్ విధానం రద్దు చేస్తున్నందున, హెల్త్ కార్డుల పథకంలోని ప్రీమియం వసూలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించి మున్సిపల్ ఉద్యోగుల పెన్షనర్లకు ఉచితంగా హెల్త్ కార్డుల పథకం అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/606- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్యేతర కార్మికులు పార్కు, వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వెహికల్ డిపో, స్ట్రీట్ లైటింగ్ మరియు కంప్యూటర్ ఎంప్లాయీస్ తదితర విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు సవరిస్తూ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (జి2) డిపార్టుమెంటు వారి మెమో నెం.10835/G2/2013, తేది: 19-12-2014 ఉత్తర్వుల ప్రకారం సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/607- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా శాంక్షను చేయబడిన వివిధ పింఛన్లు లబ్దిదారులకు పంపిణీ విధానంలో ఉన్న అవకతవక విధానాలను సవరించి ఆయా పింఛన్లు లబ్దిదారుల యింటికి వెళ్ళి పింఛన్లు యిచ్చునట్లు తగు చర్యలు అమలు జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

32/608- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా శాంక్షను చేయబడిన వృద్దాప్య, వితంతు తదితర పింఛన్లు పంపిణీ కేంద్రాల వద్దకు వచ్చి తీసుకొనుచూ మరణించిన పాత రాజరాజేశ్వరీపేట నివాసి జైనాభి, చిట్టినగర్ నివాసి పడాల కాంతమ్మ, కొత్తపేట నివాసి పిళ్ళా లక్ష్మి కుటుంబాలకు భరోసా యిచ్చుటకు మరణించిన ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున నష్ట పరిహారం వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

33/609- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకములు అమలుపరచుటలో వచ్చుచున్న కొన్ని సమస్యలు తొలగించుటకుగాను విజయవాడ నగర పరిధిలో కార్పోరేషన్ వారు నిర్వహించుచున్న స్మశాన వాటికలు మరియు ప్రైవేట్ వారు నిర్వహించు స్మశాన వాటికలలో జరుగు దహన సంస్కారములు (దహనము మరియు పూడ్చివేతకు సంబంధించిన వివరములు) ఆ మరుసటి

రోజునే కార్పోరేషన్ హెల్త్ సెక్షన్ వారికి వారి నుండి యు.సి.డి. వారికి సమాచారము తెలియునట్లు తగు యంత్రాంగమును ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

34/610- పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా నగరంలోని వీలైన ప్రతి ఒక్క చోట కార్పోరేషన్ వారి ప్రకటనలు కాని, నగర పరిధిలోని అన్ని షాపులకు మరియు ప్రకటనల బోర్డులకు మరియు వీధి పేర్లను ప్రతి ఒక్క చోట అందరికీ అర్థం అయ్యే వాడుక భాష అయిన తెలుగుని ఉపయోగించుటకు తగిన చర్యలు తీసికొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

35/611- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అద్దె గృహములలో నివసించుచున్న ప్రజలు చాల ఇబ్బంది పడుచున్నారు. ఎందుకనగా స్వంత గృహములు గల స్వంత నిర్వాహకులు అద్దెకుంటున్న వారి యొక్క తాలుక పార్థివ దేహములను ఇంటి వాకిట్లో పెట్టుకొననివ్వడం లేదు, ఇబ్బందిపెట్టుచున్నారు. కావున అద్దె కుంటున్న వారి సౌకర్యార్థము నగరపాలక సంస్థకు సంబంధించిన స్థలములలో షెడ్లువేసి నియోజక వర్గముల వారీగా రెండు లేక మూడు షెడ్లువేసి ప్రజలకు ఇబ్బందిగా లేకుండా చూడవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

36/612- 17వ డివిజన్‌లో ఉన్నటువంటి కమ్యూనిటీ హాలు పరిస్థితి చాలా దారుణంగా వున్నది. ఈ కమ్యూనిటీ హాలు గ్రౌండు ఫ్లోరులో పంపింగ్‌కి కావలసిన మెషినరీ పెట్టి దాని ద్వారా వాటర్ సప్లయ్ చేస్తున్నారు. పైన 1st Floorలో అంగన్‌వాడీ స్కూలు పెట్టారు. స్కూల్ కూడా కారిపోయి చాలా యిబ్బందిగా వుంటున్నది. ఈ కమ్యూనిటీ హాలు పునాదులు గోడలు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. కాలువ గట్టున వున్న ఈ హాల్స్ లోపలకి పాములు సంచరిస్తున్నాయి. కాబట్టి ఈ కమ్యూనిటీ హాల్‌ని రిపేర్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

37/613- కమ్యూనిటీ హాలు పాత రాజ రాజేశ్వరీపేటలో ఖాళీగా వున్నది. 49వ డివిజన్ నందు ఒక్క ఈ సేవా కూడా లేదు. ప్రజలు కరెంటు బిల్స్, పన్నులు కట్టాలన్న చాలా ఇబ్బందులు పడుతున్నారు.

38/614- 49వ డివిజన్‌లో పాత రాజ రాజేశ్వరీపేటలో సుబ్బరాజు కాలనీలో చెరువులో 2 యస్.వి. ల్యాంప్స్, 3 ట్యూబ్ లైట్స్ వేయాలని ప్రతిపాదించుచున్నాను.

39/615- పాత రాజ రాజేశ్వరీపేటలో 2 ట్రై సైకిల్స్, 1 రిక్షా మాత్రమే వున్నాయి. కాబట్టి చెత్త లాక్కెళ్ళటానికి చాలా ఇబ్బంది పడుచున్నారు.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

40/616- పశ్చిమ నియోజక వర్గంలోని కబేళా రోడ్డుకు మాజీ మంత్రివర్యులైన కీ.శే.లు శ్రీ దేవినేని వెంకట రమణ పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

41/617- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నగరపాలక సంస్థకు సంబంధించిన జి.ఓ.లను యాక్టులను G.H.M.C. దృష్టిలో పెట్టుకొని చట్టాలను చేయడం జరిగింది. ఇప్పుడు వున్న పరిస్థితిలో రాష్ట్రం విడిపోయినది కాబట్టి ఎ.పి.కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని, విజయవాడ నగరాన్ని దృష్టిలో పెట్టుకొని జి.ఓ.లను మరియు యాక్టులను సవరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి, నగరపాలక సంస్థకు సంబంధించి క్రొత్త ఎ.పి. యాక్టు రూపొందించే విధంగా తీర్మానం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

42/618- విజయవాడ నగరములో చాలా పబ్లిక్ బోర్స్ రిపేరులో వున్నవి. రానున్న వేసవి కాలము దృష్టిలో పెట్టుకొని వెంటనే రిపేర్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

43/619- 17వ డివిజన్‌లో 280 పెన్షన్‌లు వున్నాయని ఇచ్చారు. కాని 242 పెన్షన్‌లు మాత్రమే 17వ డివిజన్‌లో వున్నాయి. మిగిలిన 48 పెన్షన్‌లు 18వ డివిజన్‌లోనివి. Other Divisionలోని పెన్షన్‌లు 17వ డివిజన్‌లో కలిపారు. ఇలా కలుపడం వలన 28 పెన్షన్‌లు అని ఇచ్చారు. Other Divisionsలో వున్న పెన్షన్‌లు 48వ డివిజన్‌కి షిఫ్ట్‌చేసి 17వ డివిజన్‌లో ఉన్నటువంటి నిరుపేదల పెన్షన్‌లు ఇవ్వవలెనని ప్రతిపాదన చేస్తున్నాను. రచ్చబండలో పెట్టిన పెన్షన్‌లు, 103లో 2 సం.ముల నుండి పెట్టిన పెన్షన్‌లు ఇవ్వనందున నిరుపేదలు నా దగ్గరకు వచ్చి మా పెన్షన్‌లు ఎందుకు యివ్వలేదని గొడవపెడుతున్నారు. వీరి పెన్షన్‌లు ఆపటానికి కారణం ఏమిటి. వీరిని కమిటీలో సర్వేచేసి నిరుపేదలు అని గుర్తించి వారి ఆధార్ నెంబర్ సహా యిచ్చారు. అదే విధంగా సర్వే చేసినపుడు కొత్తగా 120 మంది నిరుపేదలు పెన్షన్‌లు పెట్టుకున్నారు. వారిలో 58 పెన్షన్‌లు మాత్రమే శాంక్షన్ చేశారు. కాబట్టి యితర డివిజన్‌లో పెన్షన్‌లు షిఫ్ట్‌చేసి 17వ డివిజన్‌లో పెన్షన్‌లు శాంక్షన్ చెయ్యమని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

44/620- విజయవాడ నగరంలో వున్న పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటీ టాయిలెట్స్ నిరుపయోగముగా పాడైపోయి ఉన్న వాటిని వెంటనే ప్రజలకు ఉపయోగపడే విధముగా తీసుకువచ్చి రద్దీ ప్రదేశములు అయిన వస్త్రలత వెనుక వైపు, బీసెంట్ రోడ్డు అలా కొన్ని ప్లేసెస్‌ను గుర్తించి బయో-టాయిలెట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

45/621- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నీరు, చెట్టు కార్యక్రమము క్రింద వివిధ డివిజన్లలో మొక్కలు నాటినారు. వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

46/622- నగరపాలక సంస్థ పరిధిలో రజకులకు వృత్తి చేసుకొనేందుకు నగరములో దోభి ఘాట్స్ మన కార్పోరేషన్ వారు నిర్మించారు. దీని వలన వేలాది మంది రజక వృత్తిదారులకు ఉపాధి కలుగుతుంది. గతంలో నిర్మించిన కొన్ని దోభిఘాట్స్ పూర్తిగా దెబ్బతిని పాడైపోయినాయి. వాటిని వెంటనే రిపేరు చేయించాలి. కొత్తగా అవసరమైన చోట్ల దోభిఘాట్స్ నిర్మించాలి.

<u>కొత్తగా దోభి ఘాట్స్ / షెడ్స్ నిర్మించవలసినవి</u> :

1) రాజీవ్ గాంధీ పార్కు ఎదురుగా ఉన్న కృష్ణా నది ఒడ్డున దోభిఘాట్స్ నిర్మించాలి. గతంలో ఇది ప్రపోజల్‌లో వుంది.

2) 56వ డివిజన్‌లో డిస్నీల్యాండ్ ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో దోభిఘాట్స్ నిర్మించాలి. Already శంఖుస్థాపన చేశారు.
3) 17వ డివిజన్‌లో మాంటిస్సోరి స్కూల్ వెనుక దోభి ఘాట్స్ వద్ద రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టాలి. ఖాళీ స్థలం వుంది.

<u>రిపేర్ చేయవలసిన ఘాట్స్</u> :
1) చిట్టినగర్, కె.ఎల్. రావు పార్కు వద్ద వున్న దోభి ఘాట్స్ మోటారు పంపు రిపేర్ చేయాలి.
2) విజయటాకీస్ వెనుక వున్న కార్మికపురంలోని దోభిఘాట్స్ రిపేరు చేయాలి.
3) ముత్యాలంపాడులోని దోభిఘాట్స్ రిపేరు చెయ్యాలి.
4) బావాజీపేటలోని దోభిఘాట్స్ పూర్తిగా దెబ్బతిన్నవి. వెంటనే రిపేర్ చేయాలి.

47/623- మొఘల్‌రాజపురం 7వ డివిజన్ రావిచెట్టు సెంటర్‌లో ఎడమ వైపు రెండవ వైపున వీధి పేరు ఇంత వరకు పెట్టలేదు. డోర్ నెం.32-17-11/11, 32-17-11/10, 32-17-11/9, 32-17-11/4, 32-17-11/2 ఈ డోర్ నెంబర్లు గల వారు అందరు ఏకగ్రీవముగా మంచి మనిషి. కీ.శే. E. సత్యవతి గారి పేరు పెట్టవలెనని నిర్ణయించుకున్నారు. కావున అక్కడ స్థానికుల కోరిక మేరకు ఈ వీధికి కీ.శే. శ్రీమతి E. సత్యవతి గారి పేరు పెట్టవలసినదిగా తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

48/624- నగరపాలక సంస్థలో పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రజలకు వేరుగా నగరపాలక సంస్థలో పరిపాలన అందించుటకు చట్టాలలో మార్పులుచేసే విధంగాను, మేయర్‌కు విస్తృత అధికారాలు ఇవ్వాలని ఈ విస్తృత అధికారాలను ఇతర రాష్ట్రాలు అవలంభిస్తున్న మేయర్-ఇన్-కౌన్సిల్ విధానాన్ని అమలు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ కోలపల్లి గణేష్, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

49/625- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ డివిజన్ల యందు పేద, మధ్య తరగతి ప్రజల నివాస సంఖ్య పెరుగుచున్నది. నేటి ఆహార అలవాట్లు, వాతావరణ కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యమునకు గురి కావడం అధికమవుచున్నది. పేద, మధ్య తరగతి ప్రజలు కార్పోరేట్ హాస్పిటల్ సేవలు పొందలేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున నగరపాలక సంస్థకు చెందిన ప్రతి డివిజన్ల యందు కనీసం ఒక్క అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయబడి ప్రాధమిక ఆరోగ్య సేవలు అందించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

50/626- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలందు స్వీపర్లు, వాచ్‌మెన్స్ లేకపోవడం వలన ఆయా పాఠశాలల్లో శానిటేషన్ సమస్యలు ఏర్పడుచున్నవి. అలాగే కొన్ని పాఠశాలలు ఆకతాయిలకు, అసాంఘిక చర్యలకు నిలయాలుగా మారుచున్నవి. కావున నగరపాలక సంస్థకు చెందిన అన్ని పాఠశాలలు ఉన్నత పాఠశాలలందు స్వీపర్లు, వాచ్‌మెన్లను నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/627- విజయవాడ నగరపాలక సంస్థకు అతిచేరువలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణం జరుగుచున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎక్కువ నగరంలో నివాసం ఏర్పాట్లు జరుపబడును. నగరపాలక సంస్థ ద్వారా వివిధ డివిజన్లలో (జిమ్)

వ్యాయామశాలలు ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన వ్యాయామ పరికరాలు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

52/628- విజయవాడ నగరపాలక సంస్థలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తూ సహజ మరణం వలన ప్రమాదాల వలన ఎందరో చనిపోయినారు. మరికొంతమంది దీర్ఘకాలంగా విధులకు హాజరు కావడంలేదు. వారి స్థానంలో 103 ద్వారా అర్జీ దాఖలు చేసినటువంటి పనిచేసే స్వయం సహాయక సంఘాలలోని వారికి పారిశుధ్య కార్మికులుగా అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/629- విజయవాడ నగరంలోని రైతుబజారు నందు స్వయం సహాయక సంఘ మహిళలకు కేటాయించేటువంటి దుకాణాలని సంఘం సీనియారిటీ పరిగణనలోనికి తీసుకొనే విధంగా తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

54/630- NTR సుజల పథకం క్రింద విజయవాడ నగరపాలక సంస్థ వారి మరియు ప్రభుత్వ స్థలాలలో నిర్మించేటటువంటి NTR సుజల పథకం వాటర్ ప్లాంటులకు విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన లోగోతో పాటు నగరపాలక సంస్థ రంగులతో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

55/631- విజయవాడ నగరపాలక సంస్థ వాటర్ సప్లయి, డ్రైనేజి, పార్కులు, స్ట్రీట్ లైటింగ్, వెహికల్ డిపో, కంప్యూటర్స్ విభాగం తదితర పారిశుద్ధేతర విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల వేతనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర MA&UD (G2) డిపార్టుమెంటు వారి మెమో నెం.10835/G2/2013, dt.19-12-2014 ఉత్తర్వుల ప్రకారం సవరించి అమలు జరుపుటకు తగుచర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

56/632- 36వ డివిజన్ వించిపేట రైతుబజారులో గల రామాలయంవీధి కొండ ప్రాంతవాసులకు ప్రధానంగా కావలసిన ర్యాంపు నిర్మాణం చేయాలని ప్రతిపాదించడమైనది.

57/633- 36వ డివిజన్ వించిపేట పెద్దసత్తార్ వీధి మెయిన్‌రోడ్డులో 'రూపాబజార్' ఎదురుగా గల దొడ్లు స్థానికులకు ఏ మాత్రం ఉపయోగపడక నిరుపయోగముగా ఉండి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా ఉన్నాయి. తక్షణమే అక్కడి దొడ్లను తొలగించి స్థానికులకు ఉపయోగపడే విధంగా 'కొట్లు' (షాపింగ్ కాంప్లెక్స్) నిర్మించాలి. దీనివలన కార్పోరేషన్‌కు ఆదాయంతోపాటు స్థానికులకు జీవనోపాధి దొరుకుతుంది.

58/634- 36వ డివిజన్ వించిపేట ప్రాంత ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ డివిజన్‌లో అతి పెద్ద సెంటర్ అయిన నైజాంగేటు సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంత ప్రయాణీకులు నడిరోడ్డుపై ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నానా అవస్థలు పడుతున్నారు. కావున వీరి సౌకర్యార్థం నైజాంగేటు సెంటర్‌లో 'బస్ షెల్టర్' నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

59/635- 36వ డివిజను ఇస్మాయిల్ వీధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డివిజను అవసరాలకు సరిపడా లేదు. దీనిని స్థాయిని పెంచి నాలుగు పడకల మినీ ప్రసూతి వైద్యశాలగా నిర్మాణం చేయాలి. దీనికి సరిపడా స్థలం ఈ ఆసుపత్రిలోనే ఉందని తెలియచేస్తూ సత్వరమే ఈ ఆసుపత్రిని నిర్మాణం చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

60/636- 44వడివిజన్ పరిధిలోని భానునగర్ కేంద్రీయ విద్యాలయం దగ్గర రోడ్డుదాటు సమయమున స్కూలు పిల్లలకు ప్రమాదాలు విపరీతంగా జరుగుచున్నందున జీబ్రాలైన్ వేసి పిల్లలకు రక్షణ కల్పించవలసినదిగా మరియు శ్రీ చైతన్య స్కూలు దగ్గర కూడా జీబ్రా లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/637- కొమ్మువారి వీధి నుండి ఇండియన్ బ్యాంక్ వైపునకు గల షుమారు 50 మంది ఎన్నో ఏళ్లుగా B.R.T.S. రోడ్ ఆనుకొని పాకలు వేసుకొని స్థిర నివాసం వుంటున్నారు. B.R.T.S. రోడ్డుకు మరియు సర్వీసు రోడ్డుకు మధ్యలో పాకలువేసి ఉన్నందున వారికి సరియైన మరుగుదొడ్లు గానీ, మంచినీటి సదుపాయం గానీ లేక వారు తీవ్రమైన ఇబ్బంది పడుచూ పబ్లిక్‌కు కూడా ఇబ్బందికరంగా వుంది. వారికి JNNURM హౌస్‌ను కేటాయించి ఇండియన్ బ్యాంక్ నుండి గిరివీధి మీదుగా దాట్లవారి వీధిని అనుసంధానం చేస్తూ రాజన్ కిళ్లీ షాపు సెంటర్‌కు వెళ్లు విధంగా సర్వీస్ రోడ్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/638- 44వ డివిజను గులాబీతోట అల్లూరి సీతారామరాజు వంతెన నుండి BRTS వంతెన వరకు గల రైవస్ కాలువ ప్రక్కన గల సిమెంటు రోడ్డుకు స్థానిక దివంగత సేవాతత్పరుడు అయిన ఈదర శేషగిరిరావు గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

63/639- 34వ డివిజన్ పరిధిలోని రాజగిరి వారి వీధి అడ్డరోడ్డు పై భాగములో పల్లా కనకయ్య కమ్యూనిటీ హాలు వరకు ర్యాంపు నిర్మాణము చేయవలసి వున్నది. ఆ ప్రాంతములో నివసిస్తున్నటువంటి ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యముగా గర్భిణీ స్త్రీలు నెల నెలా హాస్పిటల్‌కు మరియు ప్రసవ సమయంలో వెళ్లుటకు టూ వీలర్ మరియు ఆటో సౌకర్యం కూడా లేకపోవుట, చికిత్స నిమిత్తం వృద్ధులు వారి అవసరాల కొరకు మరియు అత్యవసర సమయములో 108 వాహనము కూడా వచ్చే మార్గము లేనందున మరియు కార్పోరేషన్‌కు సంబంధించిన శానిటేషన్ వారి ఆటో కూడా రాని పరిస్థితులలో చెత్త ఎక్కువగా వుండుటవలన తద్వారా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. కావున ప్రజల అవసరాల నిమిత్తం తక్షణమే ర్యాంపు నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

64/640- 3వ డివిజన్‌లోని కొండ ప్రాంతములో నివసిస్తున్న ప్రజలకు విద్యుత్ దీప స్తంభాలు, లైట్లు 10కి పైబడి అవసరమున్నందున వాటిని ఏర్పాటు చేయాలని కోరుచున్నాము. క్రీస్తురాజపురం అడ్డరోడ్డులోని కొండప్రాంతములో, గంగిరెద్దులదిబ్బ, మైత్రినగర్, హరిజనవాడ, లూర్ధునగర్ ప్రాంతాలలో స్తంభాలు, లైట్లు అవసరమున్నది. పైన పేర్కొన్న ప్రదేశాలలో స్తంభాలు అవసరమున్నచోట ఇంటి డోర్ నెంబరు సేకరించటమైనది. కావున వెంటనే స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలు సమస్యలు తీర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/641- 3వ డివిజన్‌లోని లూర్ధునగర్, అరుణ్‌నగర్, సున్నపుబట్టీల సెంటర్, వరలక్ష్మీనగర్, క్రీస్తురాజపురం తదితర ప్రాంతాలలో బోరింగు పంపులు వేయటం జరిగింది. ఈ ప్రాంతంలోని పంపులు గత కొంత కాలంగా రిపేర్లు చెయ్యక నిరుపయోగంగా ఉన్నవి. కావున వెంటనే ఈ బోరింగు పంపులు రిపేరు చేయించి రానున్న వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యని తీర్చాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

66/642- విజయవాడ నగరంలో వున్నటువంటి "B" ఫారమ్, "D" ఫారమ్, పట్టా స్థలాలను ప్రభుత్వంతో మాట్లాడి రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

67/643- బి.ఆర్.టి.యస్. రోడ్డు నందు కలిగిన 47వ డివిజన్ భాగంలోని రోడ్డు మీదకు కొన్ని పాకలు ఆక్రమణచేసి వున్నారు. వాటిని కూడా తొలగించి పక్కా ఇళ్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

68/644- 21వ డివిజన్‌లోని మున్సిపల్ హైస్కూలు అయిన C.V.R. Schoolలో ఎప్పటి నుండో "వాచ్‌మెన్" లేక మరియు "స్కావెంజర్" లేక స్కూలు యాజమాన్యం స్కూలులో విలువైన వస్తువులు కంప్యూటర్స్ భద్రతలేక ఇబ్బందిపడుచున్నారు. అలాగే స్కూలులో "E Computer training" రూంలో షుమారు 40 కంప్యూటర్స్ వున్నాయి. వాటికి భద్రత నిమిత్తం కూడా వాచ్‌మెన్ అవసరం వున్నది. స్కూలు యాజమాన్యం హెడ్ మాస్టర్స్ గారు షుమారు 20 రోజుల క్రితం స్కూల్‌కి వాచ్‌మెన్, స్కావెంజర్ కావాలని 103లో కూడా క్రితం పిటీషన్ పెట్టియున్నారు.

కావున, స్కూలు భద్రత దృష్ట్యా వెంటనే ఈ స్కూలుకి వారిని ఔట్‌సోర్సింగ్‌లో అలాట్‌మెంట్ చేయాలని ప్రతిపాదించుచున్నాను.

69/645- 21వ డివిజన్‌లోని చుండూరి వెంకట రెడ్డి, గవర్నరుపేట మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూలు (CVR School) ది.17-10-1945వ సం.మున స్థాపించినారు. ఈ స్కూల్‌కి స్థలం కూడా రెడ్డి గారు దానం చేసియున్నారు. ఈ స్కూలులో చాలా మంది విద్యార్థులు, విద్యార్థునులు చదువుకొనుచున్నారు. C.V.Reddy గారు ది.31-01-1981లో స్వర్గస్థులైనారు. ఈ స్కూల్ కార్పోరేషన్ వారి ఆధీనంలో నడుపుచున్నారు. C.V.Reddy గారు ది.16-1-1896లో జన్మించినారు.

ఈ స్కూల్ స్థలం సుమారు 4 ఎకరాలు. దానం ఇచ్చిన చుండూరి వెంకట రెడ్డి గారు ఆఫ్ విగ్రహాన్ని స్కూల్ ప్రాంగణంలో సరస్వతీ విగ్రహం ప్రక్కన, స్కూల్ స్టేజి దగ్గర ఏర్పాటు చేయుటకు అనుమతి కోసం ప్రతిపాదించుచున్నాము.

ఈ విగ్రహం ఏర్పాటు వలన పిల్లలకు స్కూలు స్థాపించిన ఆ మహనీయుడి పేరు తలచుకుంటారు. డివిజన్‌లోని ప్రజలందరికీ ఈ విషయంపై అవగాహన వుంటుంది. దీనికి ఉపాధ్యాయులు ప్రస్తుతం చదువుతున్న పిల్లలు, ఓల్డ్ స్టూడెంట్స్ (పూర్వ విద్యార్థులు) కూడా విగ్రహం ఏర్పాటుకు శ్రద్ధచూపుచున్నారు.

70/646- 21వ డివిజన్‌లో షుమారు 30 డ్వాక్రా గ్రూపులు వున్నాయి. వీరిలో చాలా మంది స్వయంగా తమ కాళ్ళమీద తాము నిలబడుటకు కుట్టు మిషన్లు నేర్చుకోవటానికి ఆశక్తి కలిగివున్నారు. కానీ 21వ డివిజన్‌లో కుట్టు మిషన్ కేంద్రం లేక నిరాశతో వున్నారు. ఇంకా డివిజన్‌లో చాలా మంది మహిళలు కుట్టు మిషన్ కేంద్రంను పెట్టాలని కోరుచున్నారు. కావున కుట్టు మిషన్ కేంద్రం

అలాగే మిషన్ వర్కు నేర్చుకోవటానికి కావలసిన మహిళలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ 21వ డివిజన్‌లో "బాల భారతి" స్కూలు ప్రాంగణం ఖాళీగా వున్నది. ఈ స్కూలు గత 10 సం.ముల నుండి మూసివేసివున్నది. కార్పోరేషన్ వారి ఈ స్థలం ఖాళీగా వున్నది. కావున ఈ ప్రాంగణంలో కుట్టు మిషన్ కేంద్రంను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

71/647- విజయవాడ నగరపాలక సంస్థ 40వ డివిజన్ డోర్ నెంబరు: 8-9-7 నుండి డోర్ నెంబరు: 8-9-15 వరకు ఉన్న వీధికి MOHAMMAD AZEEZUDDIN (మహమ్మద్ అజీజుద్దీన్) గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది. గతంలో ఈ వీధి చాలా పల్లంగా వుండి సైడు కాల్వలో నీరు రోడ్డుపై ప్రవహిస్తూ వుండేది. స్థానిక పెద్దలైన మహమ్మద్ అజీజుద్దీన్ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధిపరచుటకు రూ.1,00,000/- అక్షరాల లక్ష రూపాయల నిధి నగరపాలక సంస్థ కమీషనర్ గారికి యివ్వడమైనది.

కావున స్థానిక ప్రజల అభిప్రాయం ప్రకారం పై తెల్పిన డోర్ నెం.8-9-7 నుండి 8-9-15 వరకు వున్న వీధికి MOHAMMAD AZEEZUDDIN (మహమ్మద్ అజీజుద్దీన్) గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

72/648- విజయవాడ నగరపాలక సంస్థ 40వ డివిజన్ శ్రీ కస్తూరి సీతారామయ్య నగరపాలక సంస్థ పాఠశాల వద్ద బస్టాపు లేకపోవడం వలన ప్రయాణీకులు తీవ్ర యిబ్బందులుపడుచున్నారు. వర్షా కాలం వర్షానికి తడుస్తూ, వేసవి కాలం ఎండ వేడిమికి ఇబ్బందులకు గురిఅగుచున్నారు. కావున ముఖ్య కూడలి ప్రాంతము నందు వెంటనే బస్టాపు నిర్మాణంనకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

73/649- 59వ డివిజన్ నందు గల రాధానగర్‌లోని శివాలయం వద్ద ఉన్న పార్కు డెవలప్‌మెంట్ కొరకు గతంలో 3 లక్షలు ఖర్చు పెట్టినారని తెలిసినది. కానీ అచ్చట అటువంటి అభివృద్ధి కనబడుటలేదు. కావున ఈ విషయం గూర్చి అధికారులతో చర్చించి వెంటనే పార్కును అభివృద్ధి పరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఎమ్‌డి. ఫాతుల్లా, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదనలు:-**

74/650- 40వ డివిజన్‌లో వస్త్రలత సముదాయానికి వెనుక గల రోడ్డులో బాటసారులకి బహిరంగంగా కాలువలో మూత్ర విసర్జన వలన ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున ఆ రోడ్డులో యూరినల్స్ (URINALS) ను కట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/651- అజిత్‌సింగ్‌నగర్ షాదిఖానా ప్రక్కన 1600 చ.గ.ల స్థలము ఈద్గా కొరకు శంకుస్థాపన చేసినారు. మన కార్పోరేషన్ వారు 13-1-2015వ రోజున రద్దుపరచినట్లు ఈద్గా కమిటీ వారికి నోటీసు జారీ చేసినారు. కావున ఈ స్థలమును గత కౌన్సిల్ వారు తీర్మానము చేసిన విధముగా ముస్లింలు ప్రార్థన చేసుకొనుటకు వీలుగా ఈద్గా లాగా ఆ స్థలమును యధావిధిగా కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

76/652- 29వ డివిజన్‌లోని ఊర్మిళానగర్‌లో డోరు నెం.76-16-27 నుండి 76-16-27/5D వరకు గల రోడ్డుకు యింతవరకు పేరు లేదు. కనుక అక్కడి స్థానికులు 'నబీ సాహెబ్' వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్న తరుణంలో ఆ రోడ్డుకు 'నబీ సాహెబ్' వీధిగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

77/653- ఇటీవల వాతావరణం సమతౌల్యంలో వచ్చుచున్న మార్పుల వలన స్వైన్ ఫ్లూ, డెంగ్యూ తదితర వైరల్ వ్యాధులు సంక్రమించుచున్నవి. ఈ వ్యాధుల ప్రభావం వలన యివి సంక్రమించిన అనతికాలంలోనే ఎక్కువ ప్రజలు మరణాలకు గురి అవుచున్నారు. దీనవలన ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. ఇటీవల మనదేశంలోని వైద్యశాస్త్రజ్ఞులు వారి పరిజ్ఞానంతో వ్యాధులు సంక్రమించక ముందుగానే వ్యాధి నిరోధక వ్యాక్సిన్‌లను కనుగొని ప్రజల భయాందోళనలకు విముక్తి కల్గించినారు. మన చేరువలోని రాష్ట్ర ప్రభుత్వములు ముందు చూపు చర్యగా వ్యాధినిరోధక వ్యాక్సిన్‌లు ప్రజలందరికీ యిచ్చుచున్నట్లు ప్రచారం ద్వారా ప్రజల్ని ప్రభావితం చేసి వ్యాక్సిన్ అందించుచున్నారు. అలాగే మన రాష్ట్రప్రభుత్వం కూడా విజయవాడ నగరంలోని ప్రజలందరికీ వ్యాధి నిరోధక వ్యాక్సిన్ యిచ్చుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

78/654- విజయవాడ నగరమునకు అతి దగ్గరలో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని కేంద్రీకృతమవుచున్నది. రాజధాని ఏర్పాటు కారణంగా నగరంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అధికార, అనధికార బిల్డింగ్స్ విస్తరించుచున్నవి. నగరంలోని ట్రాఫిక్ పెరిగి గందరగోళ పరిస్థితి ఏర్పడుచున్నది. నగరంలో ముఖ్య కూడలి ప్రాంతాలైనా మాహాత్మాగాంధీ రోడ్డు, కారల్‌మార్క్స్ రోడ్డు నందు మాత్రమే వివిధకాలనీలకు, ప్రాంతాలకు సంబంధించిన డైరక్షన్ సూచిక నేమ్ బోర్డులున్నవి. నగరంలోని మిగిలిన ప్రాంతాలలోని పెద్ద రోడ్లకు డైరక్షన్ నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయబడలేదు. దీనివలన నగరమునకు వచ్చు యాత్రికులు, అధికార, అనధికార ప్రయాణీకులకు కాలనీల దిక్కులు తెలియక మోసాలకు గురి అవుచున్నారు. కావున నగరంలోని ప్రతి 60 అడుగుల వెడల్పు పైబడి ఉన్న ప్రతి పెద్ద రోడ్డునకు దిక్కులు సూచిక డైరక్షన్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

79/655- 4వ డివిజన్ పరిధిలోని యారం వారి వీధిలో కోరీ ఉన్నది. షుమారుగా 300 కుటుంబాలు వాడుకునే వేస్టు వాటర్ ఈ కోరీలోనికి వస్తున్నది. ఒకప్పుడు ఈ కోరీ పెద్దదిగా ఉండేది. యిప్పుడు దానిని ఆక్రమించుకునే ప్రయత్నములో అది చిన్నదిగా తయారయినది. కొంతమంది కొండరాయి, మట్టితో దానిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నాలు జరుగుచున్నాయి. ఈ విధంగా జరిగితే కోరీ అనేది అసలు లేకుండా పోయి ప్రజలు తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొనవలసి ఉంటుంది. ఈ వేస్టు వాటర్‌ను మోటరు ద్వారా బయటకు తరలిస్తున్నారు. దయచేసి ఈ కోరి ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి మోటరుకు సరైన రక్షణ కల్పించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

80/656- 4వ డివిజను గణదల ప్రాంతంలో చిన్న బోర్డింగ్ స్కూల్ ఉన్నది. ఈ స్కూల్ మధ్యలో నుండి డ్రైనేజి కాలువ ఉన్నది. కొన్ని సంవత్సరాల నుండి ఈ విధంగా మురికినీరు స్కూల్ మధ్యలో నుండి ప్రవహించుచున్నది. వర్షం వచ్చినప్పుడు స్కూల్ ఆవరణ మొత్తం డ్రైనేజి

వాటర్‌తో నిండిపోతున్నది. దీని కారణంగా విద్యార్థులు తీవ్ర యిబ్బంది పడుతున్నారు. కొంతమంది అనారోగ్య కారణంగా స్కూల్‌కి రాలేకపోతున్నారు. అంతేకాకుండా దుర్వాసన బాగా వస్తున్నది. దీనివలన విద్యార్థులు, టీచర్లు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉన్నది. దీనవలన విద్యార్థులను స్కూల్‌లో చెర్పించడానికి కూడా తలిదండ్రులు ముందుకు రావడం లేదు. దయచేసి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలరని కోరుచున్నాను. ఈ డ్రైనేజీ వాటర్ స్కూల్ ఆవరణలో నుండి కాకుండా రోడ్డు వెంబడి ఈ డ్రైనేజీ వాటర్‌ను తరలించి శాశ్వత పరిష్కారం చేసి ఈ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చేయగలరని ప్రతిపాదించడమైనది.

81/657- 4వ డివిజన్ పరిధిలోని ఎలిశల వారి వీధి, యారం వారి వీధి, కార్మికనగర్, రెవెన్యూ కాలనీ, బెత్లెహెంనగర్, కుమ్మరిబజార్ మరియు దేవినేనినగర్ ఏరియాలో డ్రైనేజీ మూతలు సరిగాలేవు. డ్రైనేజీ మూతలు పగిలిపోయి లేక రంధ్రంపడి వాహనదారులకు మరియు పాదచారులకు మరి ముఖ్యంగా వృద్ధులకు, వికలాంగులు తీవ్రమైన యిబ్బంది పడుతున్నారు. రాత్రిపూట కనపడక పడిపోయే అవకాశం ఉంది. వర్షం వచ్చినప్పుడు ఆ డ్రైనేజీ మూతలు కనపడవు. వర్షపునీరో, డ్రైనేజీ వాటరో తెలియక ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్నారు. అందువలన 4వ డివిజన్‌లో డ్రైనేజీ మూతలు ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కావాటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

82/658- 15వ డివిజన్ పరిధిలో గల కృష్ణలంక కట్టని ఆనుకొని పాత విజయకృష్ణ థియేటర్ పక్కన గల నగరపాలక సంస్థకు సంబంధించిన 150 గజాల పైబడి వున్న స్థలం అన్యాక్రాంతమయ్యే ప్రమాదంలో వుంది. కనుక, సదరు స్థలము నందు 15వ డివిజను యువకులకు ఉపయోగపడే విధంగా వ్యాయామశాల నగరపాలక సంస్థ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

83/659- 24వ డివిజన్ నందు గల ఆనందభవన్ రోడ్డుకు ఫీడర్ రోడ్డుకు కలుపు ప్రాంతములలో ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

84/660- 50వ డివిజన్ నందు పేద, మధ్య తరగతి ప్రజల సౌకర్యార్ధము మ్యాంగో మార్కెట్ నందు కల్యాణమండపం నిర్మాణం చేపట్టినారు. కానీ నిర్మాణం అసంపూర్తిగా మధ్యలో నిలుపుదల చేయబడినది. దీనవలన నిర్మాణం చేసిన భాగం పాడైపోవును. కావున వెంటనే కల్యాణమండపం నిర్మాణమును పూర్తిచేసి నగరపాలక సంస్థకు ఆర్ధికంగా ఉపయోగపడునట్లు తగిన కృషి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

85/661- విజయవాడ నగరంలో కేదారేశ్వరపేట నందు పసిద్ధి చెందిన మ్యాంగో, ఫ్రూట్స్ మార్కెట్టు వున్నది. మ్యాంగో మార్కెట్ వలన నగరంలో ట్రాఫిక్ సమస్యలు, ఫ్రూట్స్ వేస్ట్ వలన చెత్త విపరీతంగా పెరిగి అంటు వ్యాధులకు నిలయంగా మారినది. గతంలో నగరంలో వెలుపల నున్న ప్రాంతమునకు మ్యాంగో, ఫ్రూట్స్ మార్కెట్‌ను తరిలించుటకు ప్రభుత్వ నిధులతో బిల్డింగ్ నిర్మాణాలు చేసినారు. కానీ నగరం నుండి మార్కెట్‌ని తరలింపు చర్యలు చేపట్టబడలేదు. కావున వెంటనే మార్కెట్ తరలింపు చర్యలు త్వరితంగా పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

86/662- 50వ డివిజన్ కేదారేశ్వరపేట మ్యాంగో, ఫ్రూట్స్ మార్కెట్టు వెనుక మరియు దాని ప్రక్కన ఖాళీ స్థలాల్లో మార్కెట్‌లో మిగిలిపోయిన చెత్త, వేస్ట్ ఫ్రూట్స్ అన్నియూ డంపింగ్ చేయడం వలన కల్యాణమండపమునకు దుర్వాసన ఆవహించి ఫంక్షన్లకు లీజుకు తీసుకొనుటకు నిరాకరిస్తున్నారు. అక్కడ చెత్తను డంపింగ్ చేయకుండా ఆ స్థలమును స్థానిక పెద్దల భాగస్వామ్యం సహకారంతో పార్కు లాగా అభివృద్ధి పరచుటకు తగుచర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

87/663- విజయవాడ అభివృద్ధి చెందుతున్న దశలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్నందున పచ్చదనాన్ని పెంచాల్సిన ఆవస్యకత ఉంది. అయితే ఇప్పుడు మనం పెంచుతున్న చెట్లు ఎత్తు పెరగకుండా వెడల్పుగా పెరగటం వలన మరలా ఆ చెట్లను నరకి వేయవలసి వస్తుంది. అందువలన తక్కువ ప్రదేశంలో నిటారుగా చూడచక్కని విధంగా ఉండేలా, ఆక్సిజన్ ఎక్కువ వచ్చే మొక్కలను నాటవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

88/664- విజయవాడ వన్‌టౌన్ బాబూరాజేంద్రప్రసాద్ రోడ్డు నందు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట (భారత్ టైపు ఇనిస్టిట్యూట్) దగ్గరలో ప్రతినిత్యం ప్రజలు వన్‌టౌన్ ప్రయాణీకులు బస్టాండు లేక పోవడం వలన తీవ్ర అసౌకర్యానికి గురి అవుచున్నారు. కావున భారత్ టైపు ఇనిస్టిట్యూట్ ఎదుట పోలీస్ స్టేషన్ గేటు ప్రక్కన ఖాళీ స్థలంలో బస్టాండు నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

89/665- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రాణాంతక స్వైన్ ఫ్లూ వైరస్ వ్యాధి వలన ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. ఈ వ్యాధి నివారణకు అవసరమైన హోమియో మందులు మన వైద్య శాస్త్రజ్ఞులు కనుగొన్నందున ముందు జాగ్రత్త చర్యలుగా విజయవాడ నగరంలోని ప్రజలందరికీ హోమియో మందు ఉచితంగా పంపిణీ చేయుటకు తగుచర్యలు చేపట్టాలని, స్వైన్ ఫ్లూ వ్యాధిపట్ల ప్రజలలో ఉన్న భయాందోళనలు తొలగించుటకు కరపత్రాలు, మీడియా తదితర ప్రచారసాధనాల ద్వారా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించుటకు కూడా తగు చర్యలు త్వరితగతిన చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

90/666- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ ప్రాణాంతక స్వైన్ ఫ్లూ వైరస్ వ్యాధి గురించి తీవ్ర భయాందోళనలు చెందుచున్నారు. స్వైన్ ఫ్లూ కేసులు పి.సి.ఆర్. టెస్టుల ద్వారా నిర్ధారణ చేయుటకు హైదరాబాదులోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐ.పి.ఎమ్) లో మాత్రమే అవకాశం ఉన్నది తప్ప రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు హాస్పటల్స్ నందు మరెక్కడా లేదు. దీనివలన ప్రజల భయాందోళనలు కూడా తీవ్రమైనది. పి.సి.ఆర్. టెస్టులు చేయుటకు అవసరమైన వైరాలజీ ల్యాబ్‌రేటరీలు విజయవాడ, విశాఖపట్నం నందు ఏర్పాటు చేయుటకు అనుమతిని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐ.సి.ఎమ్.ఆర్.) నుండి గతంలో పొంది ఉన్నందున విజయవాడలో వైరాలజీ ల్యాబోరేటరీని త్వరితగతిన నెలకొల్పుటకు రాష్ట్రప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బుగత ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

**91/667-** 56వ డివిజన్ నందు వాంబేకాలనీలో ఇన్‌డివిడ్యువల్ ఇళ్లు ప్రక్కన గల క్రాస్ ముక్కలను (అనగా ఇల్లు కట్టగా మిగిలిన కొంత భూమి) ఆ యిల్లు గలవారికే గవర్నమెంటు రేటు ప్రకారం విక్రయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి కె.దుర్గాభవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

92/668- 51వ డివిజన్‌కు సంబంధించి ఖాళీ స్థలాలు (Vacant Lands) చాలా ఉండటం వలన అలాగే దానికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన చాలా యిబ్బందిగా ఉంది. కావున సంబంధిత ఓనర్లకు నోటీసులు యిచ్చి వారిని కాంపౌండు వాల్ కట్టుకునే విధంగా చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదించడమైనది.

93/669- 51వ డివిజన్‌కు సంబంధించిన అయోధ్యానగర్ కట్ట రోడ్డుకు సంబంధించిన స్థలములో ఉన్న ప్రయివేటు ల్యాండు, యిరిగేషన్ ల్యాండు అలాగే రెవెన్యూ ల్యాండుకు సంబంధించిన సర్వే చేయించి ఆక్రమణలను నిర్మూలించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

94/670- పాత రాజరాజేశ్వరీపేటలో 49వ డివిజన్‌లో 6 కల్వర్టులు బాగా పాడైపోయినవి. అవి మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

95/671- పాత రాజరాజేశ్వరీపేటలో బస్ స్టాప్ కట్టి 3 సంవత్సరాలు అయినది. కానీ ఒక్క బస్ కూడా రావడంలేదు. ఎందుకు? దానికి కారణం ఏమిటి? సంవత్సరన్నర క్రితం ర్యాంపు వేయకముందు బస్సు వచ్చేది. ర్యాంపు వేసినా కూడా బస్సు రావడం లేదు. కనుక, RTC వాళ్లతో మాట్లాడి మా పాత రాజరాజేశ్వరీ పేటకు బస్సును రప్పించుటకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

96/672- పాత రాజరాజేశ్వరీపేటలో గల కంసాలీపేటలో మన విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న తమ్మిన పోతురాజు స్కూలులో పిల్లలకు స్కూల్‌కి వెళ్లే దారిలో కాలువ బాగా పాడైపోయింది. చిన్నపాటి వర్షానికి కూడా స్కూలులోనికి బాగా నీరు వచ్చుచున్నది. టాయిలెట్స్ బాగా పాడైపోయినవి. అన్నీ మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

97/673- కంసాలీపేటలో మరీ అధ్వాన్నంగా సైడుకాలువలు ఉన్నాయి. కావున, ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. పెద్దకాలువ ప్రక్కన సగం కాలువ కట్టి వదిలి వేశారు. దానిని పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

98/674- 57వ డివిజన్‌లో పలుచోట్ల అనగా ఎల్.బి.ఎస్.నగర్, రామాలయం వీధి, పాకిస్తాన్ కాలనీ మొదలగు ప్రాంతాలలో యిళ్లలో కరెంటు స్తంభాలు ఉన్నవి. వాటిని తీసి క్రొత్తవి ఏర్పాటు చేసి వాటికి లైట్లు వేయుటకు మరియు కొన్నిచోట్ల క్రొత్తలైట్లు వేయుటకు ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ యం.డి. ఫాతుల్లా, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

99/675- 32వ డివిజన్‌లో ఈద్గా మోతా మసీద్‌కు చెందిన స్థలంలో ఈద్గా మొహల్లా మున్సిపల్ కార్పోరేషన్ ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ కలదు. కానీ ఆ భవనం శిథిలావస్థకు చేరి పడిపోవుటకు పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. దానికి మన నగరపాలక సంస్థ అద్దె కూడా

చెల్లించుచున్నది. ఆ స్కూలు స్థలమును సదరు మసీదు కమిటీ వారు ప్రక్కన సందులో గల నగరపాలక సంస్థ 40 చ.గ. స్థలం యిచ్చిన యెడల ఈ స్థలం నగరపాలక సంస్థకు యిచ్చుటకు సిద్ధంగా ఉన్నారు. కావున వారితో చర్చలు జరిపి సదరు పాఠశాల స్థలమును నగరపాలక సంస్థ వారే తీసుకొని, అక్కడ మరొక నూతన స్కూల్ భవనమును నిర్మించుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

100/676- విజయవాడ నగర ప్రజలు అతి త్వరలోని వేసవికాలం మంచినీటి సమస్యలకు, యిబ్బందులకు గురికాకుండా నివారించుటకు ఈ క్రింది చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

1) నగరంలో రిజర్వాయర్లు నుండి వాటర్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ప్రతిపాదన.
2) నగర శివారు ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు తగు ట్యాంకర్లు ఏర్పాటు చేపట్టాలని ప్రతిపాదన.
3) వాటర్ పంపింగ్ బూస్టర్లు వద్ద జనరేటర్లు ఏర్పాటు, అదనపు మోటర్లు ఏర్పాటు చేపట్టాలని ప్రతిపాదన.
4) అవసర కొండ ప్రాంతాలు, నగర శివారు ప్రాంతాలలో కొత్త బోరింగ్ పంపులు ఏర్పాటు చేయాలి. పాడైన బోర్లు రిపేర్లు చేపట్టాలని ప్రతిపాదన.
5) వేసవికాలం అవసర రీత్యా అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి తగుచర్యలు చేపట్టాలని ప్రతిపాదన.

101/677- విజయవాడ నగరంలో ప్రధాన రహదార్లుగా ఉన్న మహాత్మాగాంధీ రోడ్డు, కారల్‌మార్క్సు రోడ్డు, NH-5 తదితర రోడ్లలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఆపరేషన్ సిస్టమ్‌లో ఏర్పడుచున్న లోపాలు వలన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి నగరప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ఒక్కొక్కసారి ఈ సమస్యవలన విపరీతంగా ట్రాఫిక్ ఆగిపోవడం, పలు ప్రమాదాలకు కూడా కారణమవుచున్నవి.

కావున ప్రధాన రహదారులలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఆపరేషన్ సిస్టమ్‌లో ఏర్పడుచున్న లోపాలను సవరించుటకు తగుచర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

102/678- విజయవాడ నగరపాలక సంస్థలో ఉన్న విభాగాలలో ముఖ్యమైనటువంటి U.C.D, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, హెల్త్, రెవెన్యూ తదితర విభాగాలలో ఉద్యోగులపై పనిభారం పెరిగిపోయింది. ఈ పరిస్థితి వలన అనేక రకాలైనటువంటి సమస్యలు నిత్యం ఎదుర్కొనడం జరుగుతుంది. కొన్ని విభాగాలలో అయితే రిటైర్‌మెంటు అయిన స్థానాలలో మరల తిరిగి భర్తీ చేసే పరిస్థితి లేదు. విజయవాడ నగరానికి నగరపాలక సంస్థ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, పై విషయాలపై కౌన్సిల్ నందు చర్చ జరపాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

103/679- విజయవాడలోని అన్ని డివిజన్‌లలోనూ పెండింగ్ ఉన్న అన్ని ఫించన్లు వెంటనే యిప్పించవలసినదిగాను, అదేవిధంగా వితంతువులకు, HIV (+) ఉన్నవారికి అధిక ప్రాముఖ్యత యిచ్చి వెంటనే యిప్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

104/680- విజయవాడ నగరంలో ప్రధానమైన నేషనల్ హైవే రహదార్లున్నవి. గొల్లపూడి జంక్షను నుండి కనకదుర్గ వారధి వరకు మరియు కనకదుర్గ వారధి నుండి రామవరప్పాడు జంక్షను వరకు ఉన్న నేషనల్ హైవే రహదారులలో నిత్యం పలు ప్రమాదాలు జరుగుచున్నవి. నగరం మధ్య నుండి ఈ హైవే రహదార్లు వలన ప్రజలు భయపడుచున్నారు. కావున నేషనల్ హైవే రహదారులపై ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు అవసరమైన జంక్షను ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

105/681- 22వ డివిజన్ నందు షుమారు 350 స్వయం సహాయక సంఘాలు ఉన్నవి. ఆ సంఘాలలోని మహిళలు, వారికి సంబంధించిన విషయాలలో అవగాహన లేకపోవుట వలన ఆర్థికంగా నష్టపోవుచున్నందున డివిజన్‌లోకి స్వయం సహాయక మహిళలకు మధ్యవర్తుల (Mediaters) వ్యయభారం సేవలు లేకుండా కార్పోరేషన్ ఉద్యోగులే సేవలందించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

106/682- 14వ డివిజన్‌లోని అద్దెకు ఉన్నటువంటి కుటుంబములోని సభ్యులు చనిపోయిన సందర్భములో గృహ యజమానులు చనిపోయిన దేహాన్ని గృహములో గానీ, గృహము ఎదురుగానీ ఉంచనందున అలాంటి పరిస్థితులలో బందరుకాలువ ఒడ్డున వున్న కర్మలభవనము నందు గతంలో చనిపోయిన దేహాన్ని ఉంచేవారు. ఇప్పుడు కర్మలభవనము ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన దేహాలు పెట్టుటకు అవకాశం కోల్పోయినందున సదరు కర్మల భవనమును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించరాదనీ, VMC వారి పర్యవేక్షణలో ఉండే విధంగా ప్రతిపాదించడమైనది.

107/683- 14వ డివిజన్‌లో 40 వేల మంది జనాభా దిగువ మధ్యతరగతి వున్న ప్రాంతం. రవాణా రంగంలో భాగంగా లారీ కార్మికులు ఎక్కువ. విజయవాడలో HIV వున్న ప్రాంతము కూడా అయినందున NUHM ప్రాజెక్టు క్రింద ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

108/684- గుప్తా సెంటర్ నుండి షాదీఖానాకు వెళ్లే రహదారికి "గుండారపు వారి వీధి" గా నామకరణం చేయుటకు ప్రతిపాదించడమైనది.

109/685- రథం సెంటర్ కెనాల్‌రోడ్డు నందు బస్ స్టాపు ఉన్నది. ఆ బస్ స్టాపు చాలా పాతది అయినందున శిధిలావస్థలో ఉన్నది. కనుక ఆ బస్ స్టాపును తిరిగి పున:నిర్మాణము చేయుటకు తన స్వంత నిధులతో నిర్మాణము చేయుటకు అర్బన్ తెలుగుదేశం కన్వీనర్ శ్రీ బుద్దా వెంకన్న గారు ఆమోదము తెలిపినందున వారి నిధులతో నిర్మాణము గావించి ఆ బస్ స్టాపుకు స్వర్గీయ బుద్దా అప్పారావు జ్ఞాపకార్ధం వారి కుమారులు బుద్దా వెంకన్న నిర్మించిన బస్ స్టాపు అని నామకరణము చేయుటకు ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- మేయరు గారికి,

,, డిప్యూటీ మేయరు గారికి,

,, అందరు సూపరింటెండెంటులకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,

,, కమీషనర్ గారి టేబుల్‌నకు,

,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

oOo

**శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ డివిజన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

110/686- 43వ డివిజన్‌లో దుర్గాపురం నందు విపరీతమైన ట్రాఫిక్ పెరిగి ఒక్క వంతెన చాలటం లేదు. కనుక కొత్త వంతెన బోసుబొమ్మ సెంటర్ నందు మరియొక వంతెన నిర్మించాల్సిన అవసరం ఉన్నది.

సంగీత కళాశాల రోడ్డు నుండి డైరెక్టుగా రైవస్ కాలువ మీద మరో వంతెన నిర్మించడానికి అనువుగా ఉన్నది. ఈ వంతెన వలన దుర్గాపురం నుండి సీతారాంపురంనకు కలిపి ఏలూరు రోడ్డును కలుపుతుంది. కావున, తక్షణం ఇచ్చట వంతెన నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

111/687- స్థానిక 35వ డివిజన్ నందు గల పీతల కనకయ్య వీధి రోడ్డు పల్లము అయినందున వర్షా కాలములో మురుగు నీట మునిగి ఉంటున్నది. కావున, మెరక లేపి రోడ్డు వేయవలెను.

మరియు కాలువ రెండు వైపులా మెరకలేపి కాలువలు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

112/688- స్థానిక 35వ డివిజన్ నందు గల గున్నాబత్తుల అచ్చయ్య వీధి రోడ్డు పల్లము అయినందున వర్షా కాలములో మురుగు నీట మునిగి వుంటున్నది. కావున మెరకలేపి రోడ్డు వేయవలెను.

మరియు కాలువ రెండు వైపులా మెరకలేపి కాలువలు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

113/689- స్థానిక 35వ డివిజన్ నందు గల ముదిలి అప్పల స్వామి వీధి (బెజ్జాల మేడ) రోడ్డు పల్లము అయినందున, వర్షా కాలములో మురుగు నీట మునిగి వుంటున్నది. కావున మెరకలేపి రోడ్డు వేయవలెను.

మరియు కాలువ రెండు వైపులా మెరకలేపి కాలువలు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

114/690- స్థానిక 35వ డివిజన్ నందు గల బంకా కామరాజు వీధి రోడ్డు పల్లము అయినందున వర్షా కాలములో మురుగు నీట మునిగి వుంటున్నది. కావున మెరకలేపి రోడ్డు వేయవలెను.

మరియు కాలువ రెండు వైపులా మెరకలేపి కాలువలు కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

115/691- 17వ డివిజన్‌లో ఉన్నటువంటి రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా వున్నది. 17వ డివిజన్‌లో 1) అభయాంజనేయ స్వామి గుడి రోడ్డు, 2) పోలీస్ క్వార్టర్స్ రోడ్డు, 3) నేతాజీ బ్రిడ్జి ప్రక్క రోడ్డు, 4) పి అండ్ టి. క్వార్టర్స్ రోడ్డు, 5) ఆర్ అండ్ బి క్వార్టర్స్ (పిచ్చయ్య రోడ్డు చివర ఉన్నటువంటి) 6) జార్జిపేట రోడ్లు దారుణంగా దెబ్బతిని ఉన్నాయి. కొత్త రాజధాని అయిన తరుణంలో బందరు రోడ్డు ప్రక్కనే ఉన్న రోడ్డు తక్షణమే వెయ్యాలని ప్రతిపాదన చేస్తున్నాను. మా డివిజన్‌లో ఫకీర్ గూడెం, జార్జిపేటలో 80% వరకూ యస్.సి. ఉన్నారు. యస్.సి.

ఫండ్స్‌తో అయినా మా డివిజన్‌లోని రోడ్లు వెయ్యమని కోరుతున్నాను. అదే విధంగా నిత్యం రద్దీగా వుండే వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డు, డ్రైనేజి కొరకు త్రవ్వి వేయుట వలన నీరు నిల్వ వుండి భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి అదే విధంగా పైడయ్య రోడ్డు కూడా అస్తవ్యస్తంగా కూలిపోయింది. ఈ రెండు రోడ్లు తక్షణం రిపేరు చెయ్యవలయునని ప్రతిపాదన చేస్తున్నాను.

**<u>శ్రీమతి పైడిమల సుభాషిణి, 41వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

116/692- స్థానిక 41వ డివిజన్‌లో ఏలూరు లాకులు (పాత) మరియు క్రొత్తగా నిర్మించిన లాకుల మద్య దోభిఖానాను నిర్మించవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు. దగ్గరలో బట్టలు ఉతికేందుకు ఎచ్చట అనువుగా లేనందున, ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, ప్రజల అవసర్థం దోభిఖానాను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-**

117/693- 36వ డివిజన్ ఫోర్‌మెన్ బంగ్లా కొండప్రాంత వాసుల ప్రధాన సమస్య, వారికి జీవన్మరణ సమస్య అయిన 'రిటైనింగ్ వాల్' నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

118/694- 36వ డివిజను పించిపేటలో గల శానిటరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఆరుపంపుల బావి వద్ద నిరుపయోగంగా ఉన్న కార్పోరేషన్‌కు చెందిన భవనంలోకి మార్చి, నైజాంగేటు సెంటర్‌లో గల శానిటరీ కార్యాలయం స్థలంలో షాదీఖానా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి సరితా సుకాశి, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

119/695- 34వ డివిజనులో ఉన్న అన్నపూర్ణాదేవి నగరపాలక సంస్థ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల నందు షుమారుగా 700 మంది విద్యార్థినీ విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేక ప్రతిరోజూ ఇబ్బందిపడుతున్నారు. స్కూలు ప్రాంగణంలో షుమారు 500 చ. అడుగులు టాయిలెట్స్ కొరకు స్థలము వున్నది. ఇప్పుడు వున్నటువంటి అసంపూర్తిగా వున్న టాయిలెట్స్ శిధిలావస్థకు చేరుకున్నవి. తద్వారా విద్యార్థులు ప్రమాదానపడే అవకాశమున్నది. గ్రౌండ్ ఫ్లోరు మరియు ఫస్ట్ ఫ్లోరు నందు సరిపడినటువంటి టాయిలెట్స్ మరియు త్రాగునీరు కొరకు మంచినీటి పంపులు ఏర్పాటుచేసి ఫస్టు ఫ్లోరు పైన మంచినీటి కొరకు ట్యాంకు నిర్మాణము చేపట్టి విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-**

120/696- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శ్రీ కస్తూరి సీతారామయ్య నగరపాలక సంస్థ పాఠశాల పంజా సెంటర్ వద్ద ఉన్నది. ఈ స్కూలు ట్రాఫిక్ రద్దీ కూడలిగా వున్న ప్రాంతంలో వుండుట వలన విద్యార్థుల సంఖ్య చాలా స్వల్పంగా వున్నది. విద్యార్థులను ఈ స్కూలుకు దగ్గరలో వున్న శ్రీ మరుపిళ్ళ చిట్టి నగరపాలక సంస్థ పాఠశాలకు బదిలీచేసి శ్రీ కస్తూరి సీతారామయ్య ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన స్థలములో నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరునట్లు షాపింగ్ కాంప్లెక్స్ గాని, కమ్యూనిటీ హాలు నిర్మాణం గాని చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

121/697- విజయవాడ నగరపాలక సంస్థ 29వ డివిజన్ జోజి నగర్ పడమర వైపు RCM చర్చికి తూర్పు వైపున ఉన్న రోడ్డు సక్రమంగా లేక పోవడం వలన జోజి నగర్‌లో గత అనేక సంవత్సరముల నుండి నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుచున్నారు. ఇక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వలన ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణలు సాగించి నడచుటకు కూడా ఆటంకాలు ఏర్పరచుచున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన యెడల సుమారు 2000 మంది ప్రజలకు దీర్ఘకాలంగా వున్న సమస్య తొలగిపోవును.

కావున వెంటనే పై తెల్పిన రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

122/698- 4వ డివిజన్‌లో అంబేద్కర్ వీధి, దేవినేనినగర్, కార్మికనగర్, యారం వారి వీధి కొండ ప్రాంతములలో రోడ్లు లేక సిమెంటు మెట్లు సరిగా లేక ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా 4వ డివిజన్ ఎక్కువ శాతం కొండ ప్రాంతంలో ఉండటం వలన ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు, సరిగా సిమెంటు రోడ్లు లేక కొన్ని చోట్ల రోడ్లు పాడైపోయి ఎలుకలు తవ్వి రోడ్లు అధ్వాన్నంగా తయారైనవి. నడవడానికి వీలులేని పరిస్థితులున్నాయి. అంతేకాకుండా వృద్ధులు, వికలాంగులు మెట్లు ఎక్కలేని పరిస్థితి ఉంది. కావున దయచేసి 4వ డివిజన్‌లో రోడ్లు వేయించి కొండ ప్రాంత ప్రజలకు మెట్లు బాగు చేయించి వారు నడవడానికి వృద్ధులు, వికలాంగులకు సరైన సౌకర్యాలు కల్పించి అతి త్వరితగతిన రోడ్లు, మెట్లు వేయించి వారికి సహాయపడగలరని శాశ్వత పరిష్కారం చేయగలరని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

123/699- చిట్టినగర్, కేదారేశ్వరపేట రోడ్డు ఎన్నో ఏళ్ల క్రితం నిర్మాణం జరిగింది. దీన్నిపై ప్రైజరపేట ప్రాంతంలో గల వంతెన నేటి ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా లేక ఈ రోడ్డులో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేకమంది ఈ రోడ్డులో ప్రమాదానికి గురై చనిపోయినారు. ఈ రోడ్డులో భారీగా వాహనాలు ప్రయాణిస్తూ స్థానికులను భయకంపితులను చేస్తున్నాయి. ఈ బైపాస్‌రోడ్డును వెడల్పు చేస్తూ, ఈ రోడ్డులో గల వంతెన ప్రక్కనే సమాంతరంగా మరో వంతెన నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

124/700- 47వ డివిజన్ సత్యనారాయణపురంలోని ముదిగొండ వారి వీధి నందు 26 సంవత్సరములుగా సత్యనారాయణపురం వర్తక సంఘం వారు జెండా ఆవిష్కరణ కొరకై స్తంబమును ఏర్పాటు చేసుకొని వున్నారు. యధావిధిగా అక్కడే స్తంభమును కొనసాగించుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

125/701- 3వ డివిజన్‌లోని ఫిల్మ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు డోరు నెం.54-19-21/C నుండి 54-19-20/9 వరకు షుమారు 150 మీటర్లు సైడు కాలువ లేదు. అదేవిధంగా అండర్ గ్రౌండు డ్రైనేజి కనెక్షన్ కూడా లేక కాలనీ వాసులు తీవ్ర యిబ్బందులు పడుతున్నారు. యింటి నుండి వస్తున్న వాడకపునీరు, మురుగునీరు ప్రవహించే మార్గం సరైనది లేనందున ఆ మురుగునీరు రోడ్ల మీదకు వచ్చి చేరుతుంది. దీనివలన ప్రజలు దోమల బారినుండి అనారోగ్యం పాలవుతున్నారు. కావున వెంటనే కాలనీవాసులకు సైడుకాలువ, అండర్ గ్రౌండు డ్రైనేజి నిర్మించి వారి సమస్య తీర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కె.దుర్గా భవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

126/702- 51వ డివిజన్‌లో ఉన్న బసవతారకనగర్ ప్రధాన అవుట్‌ఫాల్ డ్రయిను రైల్వే ట్రాక్ ప్రక్కనే ఉన్నందున మరియు ఈ మధ్యకాలంలో ట్రాక్ ఎక్స్‌టెన్షన్ జరుగుతున్నందున దానిని వారు బ్లాకు చేయుట జరిగినది. దీనికి ప్రత్యామ్నాయముగా టెంపరరీ డ్రైను తీయించినప్పటికీ తరచూ ట్రాక్ పనుల వలన దీనికి అంతరాయం కలుగుతుంది. కావున, శాశ్వతమైన పక్కా డ్రయిను నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

127/703- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో ఎర్రకట్ట ర్యాంపునకు 'ధనేకుల వెంకటేశ్వర ర్యాంప్' అని నామకార్థం అయినది. కావున 49వ డివిజన్‌లో ఉన్న ప్రజల కోరిక మేరకు ఆర్చి లాగా పెట్టాలని ప్రతిపాదించడమైనది. మా సొంత ఖర్చులతో ర్యాంపు మీద యిరువైపులా ఆర్చిని పెట్టాలని ప్రతిపాదించడమైనది.

128/704- 49వ డివిజన్‌లో పాత రాజరాజేశ్వరీ పేటలో స్వర్గీయ ఎన్.టి. రామారావు (N.T.R.) గారి విగ్రహం ప్రజల కోరిక మేరకు స్వంత ఖర్చులతో పెట్టడానికి ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

129/705- విజయవాడ నగరం నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటుకు అతిచేరువలో ఉండి (CRDA పరిధి) అభివృద్ధి చెందుచున్న నగరంగా ఉన్నది. అభివృద్ధి చెందాల్సిన పరిస్థితులలో అశాంతి, అరాచాలకు, దోపిడీ దుర్మార్గాలకు దూరంగా నగరాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ నగరంలో అర్థరాత్రి వరకు బార్ & రెస్టారెంట్లకు అనుమతులు మంజూరు చేయు విధంగా చర్యలు చేపట్టడం మంచి పరిణామం కాదు. కావున నగరంలో రాత్రి 10 గంటల వరకు మాత్రమే బార్ & రెస్టారెంటను, వ్యాపారమునకు అనుమతి నిచ్చి ఆ పై వేళలలో అనగా తదుపరి మూసివేయు విధంగా తగుచర్యలు చేపట్టాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

130/706- విజయవాడ నగరం నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అధారిటీ (CRDA) పరిధిలో ఉన్నది. రాజధాని నిర్మాణం కొరకు జరుగు ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధానమైన రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు వ్యాపార వాణిజ్యవేత్తలు, బడా పెట్టుబడిదారులు నగరంలో ప్రయాణిస్తూ అనేక సమావేశాల నిర్వహణ కొనసాగిస్తున్నారు. నగరాన్ని పరిశుభ్రపరచాల్సిన నగరపాలక సంస్థ కార్మికుల సంఖ్య తక్కువగా ఉండుట వలన పనిభారం పని వత్తిడి పెరుగుచున్నది. కావున నగరపాలక సంస్థ పరిధిలో వివిధ విభాగాల కార్మికులు కూడా సరిపడు సంఖ్యలో లేరు. కావున, నగరంలో ప్రస్తుతం ఏర్పడుచున్న అభివృద్ధి ప్రక్రియలో భాగంగా కార్మికుల సంఖ్యను కూడా పెంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

131/707- 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొయ్యా పాపారావు యింటి నుండి నూకాలమ్మ గుడి వీధి వరకు ఉన్న కొండ ప్రాంతంలో రెటైనింగ్ వాల్ లేకపోవడం వలన అక్కడ నివసిస్తున్న ప్రజలు వర్షాకాలం తీవ్ర భయాందోళనకు గురి అవుచున్నారు. కావున వెంటనే పై తెల్పిన ప్రాంతంలో రిటైనింగ్ వాలు నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

132/708- నగరపాలక సంస్థలో అన్ని డివిజన్ల నందు పనిచేయుచున్న శానిటరీ ఇన్స్పెక్టర్లను, శానిటరీ మేస్త్రీలను, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను బిల్ కలెక్టర్లను, ఫైర్మన్లను మరియు ప్రతి విభాగము నందు మూడు సంవత్సరములు పూర్తి చేసుకున్న వారిని వెంటనే మార్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

133/709- 43వ డివిజన్ నందు బావాజీపేట 1వ లైను మరియు 2వ లైను మధ్యలో నవజీవన్ బాలభవన్ ముందు సిమెంటు రోడ్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పి.ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

134/710- విజయవాడ నగరం రాజధానిగా ప్రకటించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏ ప్రోగ్రామ్స్ అయినా 18వ డివిజన్ పరిధిలో స్టేడియం (IGMS) నందు కార్యక్రమాలు జరుగుతున్నాయి. 18వ డివిజన్లో శానిటరీ సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారు. ఉన్న సిబ్బందిని స్టేడియం ప్రోగ్రామ్స్కి ఎక్కువగా వాడటం వలన డివిజన్ వీధులలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉంటుంది. కాబట్టి డ్వాక్రాకు సంబంధించిన ఒకటి లేదా రెండు గ్రూపులను 18వ డివిజన్కు కేటాయించినట్లయితే పారిశుద్ధ సమస్యను అరికట్టిన వారమవుతాము. 18వ డివిజన్లో శానిటరీ సిబ్బందిని పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

135/711- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.ఎల్.రావు పార్కులో టెన్నిస్ రోడ్డు వేయుటకు కావలసిన స్థలము కలదు. కొండ ప్రాంతమైన 32, 34, 35, 37 మరియు 30వ డివిజన్లలో క్రీడ స్థలము లేనందున పార్కులో కొంత భాగమును ఆట స్థలమునకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

136/712- 17వ డివిజన్లో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్లకి లోగడ దండమూరి రాజగోపాల ఇండోర్ స్టేడియం మెట్ల క్రింద అతనికి ఒక చిన్న రూమ్ ఉండేది. దాని యందు శానిటరీ వర్కర్లతో మస్తర్ వేయించడానికి అతని పనుల నిమిత్తం ఉపయోగించుకునేవారు. కానీ ఈ మధ్య ఆ మెట్ల క్రింద ఉన్నటువంటి చిన్నరూమ్ Bathrooms క్రింద కట్టివేయటం వలన శానిటరీ ఇన్స్పెక్టర్ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికి అతని ఆఫీసు రూమ్స్ నాలుగు సార్లు మార్చడం జరిగింది. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇబ్బందులు గుర్తించి 17వ డివిజన్లో పర్మినెంటుగా ఆఫీసు రూమ్ని ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదన చేయడమైనది.

**శ్రీమతి షేక్ సహేరా బాను, 6వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

137/713- 6వ డివిజన్లోని కోకోకోల బజారులో కొండ పడిపోయి వున్నది. ఆ రాళ్లను తొలగించవలసినదిగా కోరుచున్నాను. ఈ కొండ రాళ్ల వలన ఓవర్ ట్యాప్ మరియు కొన్ని గృహాలు పాడైపోయినాయి. అంతేకాక వర్షాకాలంలో కొండచర్యలు మరింత ప్రమాదంగా మారుతున్నాయి. కావున, వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

138/714- కార్మికపురంలో ఉన్నటువంటి ఖాళీ జాగాలో కార్పోరేటర్ వారు గతంలో నిర్మించదలచిన కమ్యూనిటీ హాలును (కొత్త వంతెన దగ్గర) ఈ ప్రదేశంలో నిర్మించుటకు ప్రతిపాదించడమైనది. (దుర్గగుడి ప్రక్కన కార్మికపురం)

**శ్రీమతి వీరమాచినేని లలిత, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

139/715- 19వ డివిజన్ విశాలాంధ్ర రోడ్డులో విశాలాంధ్ర ఎదురు (డివైడర్ అవతల వైపు) సైడు డ్రైన్‌లో ఇళ్లల్లో నుంచి వచ్చే డ్రైనేజీ పైపులు మరియు మంచినీటి పైపులైను సైడు కాల్వలలో ఉండుట వలన చెత్త అడ్డుపడి కాలువలోని నీరు రోడ్డు పైకి వచ్చి తరచూ అక్కడివారు ఇబ్బంది పడుతున్నారు. వాటిని డ్రైన్ క్రింది లేదా పై వైపునకు మార్చి మురుగునీరు కాలువ ఆగకుండా షరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

140/716- 19వ డివిజన్ బ్రహ్మానందరెడ్డి నగర్ 6వ లైను నందు మంచినీరు రాని సమయంలో ఆ రోడ్డు లోని వారు ఇబ్బంది పడుతున్నారు. ఆ రోడ్డులో బోర్ పంపు వేయించవలసినదిగా మరియు రాబోయేది ఎండా కాలం కావున డివిజన్‌లోని బోరింగ్ పంపులు అన్ని రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

141/717- విజయవాడ నగరం మొత్తం మీద అన్ని డివిజన్‌లలో కలిపి షుమారుగా 13,000 ల పైచిలుకు అదికారిక లెక్క ప్రకారం, 15,000 పై చిలుకు అనధికారికంగా కుక్కలు ఉన్నట్లు తెలుస్తుంది. దీనిసిబట్టి నగరపాలక సంస్థకు సంబంధించి 13,000 కుక్కలకు వాక్సిన్ వేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని డివిజన్లలో కుక్కకాటుకు గురై మరణపు అంచులకు వెళ్లివస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఇంతకుముందు 29వ డివిజన్‌లో శ్యామ్ అనే బాలునికి వీధి కుక్కలు దాడి చేయటం వలన ఎంత ప్రమాదం జరిగిందో విజయవాడ నగరవాసులందరికీ తెలుసు. ఈ వీధి కుక్కలకు ఫామిలీ ప్లానింగ్ వ్యాక్సిన్స్ కాకుండా, ఈ నియంత్రణలో క్రొత్త పద్ధతులు అవలంబించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

142/718- విజయవాడ నగరంలో I టౌన్, II టౌన్ మొగల్రాజపురం సూర్యారావుపేట తదితర ప్రాంతాలలో ఎక్కువగా పాత భవనాలు మరియు కట్టడాలు శిధిలావస్థలో వున్నాయి. వీటిమీద పరిశీలన చేసి ఏ ఏ డివిజన్లలో ఎక్కువగా శిధిలావస్థకు చేరిన భవనాలకు కట్టడాలకు నోటీసులు జారీచేసి ప్రమాదాలు నివారించే దిశగా చర్యలు తీసుకోవలెనని ప్రతిపాదించడమైనది.

143/719- విజయవాడ నగరం మొత్తం మీద ప్రధానంగా అనగా మురికివాడలలో వీధి కుళాయిల వాడకం ఎక్కువగా వుంటుంది. దశాబ్దకాలం క్రిందట అయితే వీధి కుళాయిల చుట్టూ సిమెంటు వర ఏర్పాటు చేసేవాళ్లము. కాలానుగుణంగా యిప్పుడు ఆ సంస్కృతికి స్వస్తి పలికియున్నాము. అయినప్పటికీ వీధికుళాయిల వాడకం తగ్గలేదు. దీనవలన పబ్లిక్ కుళాయి చుట్టుప్రక్కల ప్రాంతం మురుగునీరు మరియు చెత్తతో పేరుకుపోయి కుళాయి నీరు పట్టుకునే పరిస్థితి లేదు. కావున మరల పాత పద్ధతిలో సిమెంటు వరలు ఏర్పాటు చేసే విధంగా అలాగే కుళాయి హెడ్స్‌ను నీరు వేస్టేజి లేకుండా ప్రతి వీధికుళాయికి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

144/720- విజయవాడ నగరపరిధిలో 59 డివిజన్లలో గాను షుమారు 3,000 పై చిలుకు pensions (సామాజిక ఫించన్లు) 2వ ఫేజ్ క్రింద roll back పద్ధతిన 25-1-2015 ను "కట్ ఆఫ్ డేట్" గా పరిగణించిన మీదట అందరు గౌరవ సభ్యులు వారి వారి డివిజన్లలో పెన్షన్స్‌ను "రోల్‌బాక్" చేసియున్నారు. ఉన్న సరియైన ఆధార్ నంబర్లను UCD డిపార్టుమెంటు నిర్లక్ష్యం వలన 3,000 పై చిలుకు పెన్షన్లు ఆగిపోయి వున్నాయి. కనుక వెంటనే ఈ నెలలోనే వాటిని పునరుద్ధరించి పెన్షన్లు యిచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

145/721- విజయవాడ నగరపరిధిలో అన్ని డివిజన్లలో MEPMA (NULM) S.C., B.C. తదితర కార్పోరేషన్ లోన్లు యిటీవల పెద్ద ఎత్తున గౌరవ సభ్యుల సమక్షంలో నమోదు చేయించడం జరిగింది. (అర్హులైన వారితో) నమోదు చేసి దాదాపు 3 నెలలు పూర్తవుతున్నప్పటికీ నగరపాలక సంస్థలో UCD డిపార్టుమెంటు దీన్పై ఏదేని వివరణగానీ, శ్రద్ధగానీ చూపించిన పరిస్థితి కనబడుటలేదు. తక్షణమే అర్హులైన వారికి కార్పోరేటర్ ఆధ్వర్యంలో లోన్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

146/722- 17వ డివిజనులో ఉన్న జార్జిపేటలో ప్రతిరోజూ డ్రైనేజి ప్రాబ్లమ్స్‌తో అక్కడ నివాసితులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. జార్జిపేటలో మెయిన్‌రోడ్డులో నుండి సిద్ధార్ధ మహిళా కళాశాలకు వెళ్లేవారు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ రోడ్డుకు అంతర్గత రోడ్లు మరీ దారుణంగా ప్రతిరోజూ మురుగునీరుతో నిండిపోయి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ జార్జిపేటలో డ్రైనేజి సిస్టమ్ మొత్తం మార్చి వీరి ఇబ్బందుల నుండి కాపాడవలెనని ప్రతిపాదన చేస్తున్నాను. వీరు ప్రతిరోజూ జ్వరాల బారిన పడి దోమలతో అనేక రోగాలతో బాధలు పడుతున్నారు. కాబట్టి ఈ డ్రైనేజి గొట్టాలు పూర్తిగా మార్చవలెనని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

147/723- విజయవాడ విద్యాధరపురం రాము క్వారీ ఎదుట తోట కనకమ్మ వీధిలో షుమారు 15 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వారికి మంచినీటి మెయిన్ పైపులైను ఏర్పాటు చేయకపోవడం వలన రాము క్వారీ లోపల భాగం వెళ్లి మంచినీరు తెచ్చుకొనుచున్నారు. దీనివలన తీవ్ర ఇబ్బందులకు స్థానికంగా తరచూ గొడవలు జరుగుచున్నవి. కావున వాటర్ సప్లయి మెయిన్ పైపులైను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మెయిన్ పైపులైను ఏర్పాటు చేస్తే గృహ వినియోగ వాటర్ ట్యాపు కనెక్షన్లు తీసుకొనుటకు అక్కడ నివాసప్రజలు సిద్ధంగా ఉన్నారు. కావున వెంటనే వాటర్ పైపులైను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

148/724- విజయవాడ విద్యాధరపురం రామరాజ్యనగర్ రాము క్వారీ ఎదుట తోట కనకమ్మ వీధిలో షుమారు 15 కుటుంబాలవారు నివసిస్తున్నారు. వారికి రోడ్డు సౌకర్యం లేదు. ఉన్న రోడ్డు చాలా పల్లంగా ఉండి వర్షాకాలం నీరు నిల్వ ఉంటుంది. రోడ్డుకి సైడ్ డ్రైన్స్ లేక మురుగునీరు రోడ్డుపై వచ్చుచున్నది. దీనివలన చాలా అసౌకర్యముగా నివసిస్తున్నారు. కావున పై తెల్పిన రోడ్డును గ్రావెల్‌తో మెరకచేసి సైడ్ డ్రైన్స్ నిర్మించి, సిమెంటు రోడ్డు నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవ కుమార్ బొప్పన, 3వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

149/725- 3వ డివిజన్‌లోని లూర్థునగర్, గంగిరెద్దుల దిబ్బ, ESI, కాపులబజార్ చిన్న రైస్ మిల్లు రోడ్డు తదితర ప్రాంతాలలో మంచినీటి పైపులైన్లు కొంతమేరకే వేసి తక్కిన ప్రాంతాలలో ఎవరి ఇంటి మున్సిపల్ వాటర్ కనెక్షన్ వారికి ఇవ్వటం వలన వాటర్ పైపులన్నీ రోడ్ల మీదకు ఎక్కువ అవడం వలన నడవటానికి కూడా స్థలం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున పైన పేర్కొన్న ప్రాంతాలలో పెద్ద పైపులైను వేసి దాని నుండి ఎవరి వాటర్ కనెక్షన్ వారికి ఇచ్చి ప్రజల సమస్యలు తీర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

150/726- విజయవాడ నగరపాలక సంస్థ 40వ డివిజన్‌కు సంబంధించిన గౌస్ మొహిద్దీన్ వీధి రోడ్డు చాలా పల్లంగా వున్నది. వర్షా కాలములో, మిగిలిన కాలంలో మున్సిపల్ వాటర్ సప్లయ్ చేయు సందర్భములలో సైడ్ కాల్వల నీరు రోడ్డుపై ప్రవహించుచున్నది. దీని వలన మసీదు నందు ప్రార్ధనకు వెళ్ళు ముస్లిం సోదరులు ఈ మురుగు నీటి నుండి ప్రార్ధనకు వెళ్ళటానికి తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు.

కావున, 40వ డివిజన్ గౌస్ మొహిద్దీన్ వీధి రోడ్డును సిమెంట్ రోడ్డుగా రైజింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

151/727- విజయవాడ నగరపాలక సంస్థ 40వ డివిజన్‌కు చెందిన ఇబ్రహీం వీధి, మస్తాన్ వీధి (మహంతీపురం) లు చాలా పల్లంగా వున్నవి. వర్షా కాలం సైడు కాల్వలలోని నీరు ఈ వీధి రోడ్లపై ప్రవహిస్తూ స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యమునకు, అంటు వ్యాధులకు గురియగుచున్నారు.

కావున, ఇబ్రహీం వీధి మరియు మహంతీ పురం మస్తాన్ వీధి 2 రోడ్లను సిమెంట్ రోడ్లుగా రైజింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

152/728- నగరంలో ప్రతి డివిజన్‌లలో కార్పోరేషన్ వారు ఏర్పాటు చేసిన టాయిలెట్స్‌ను ఏ పర్యవేక్షణ లేక అవి పాడైపోయి శిథిలావస్థలో వున్నవి మరియు వాటిని క్లీన్ చేయడంగాని కనీసం చూసే వారు లేక పాడైపోయినాయి. వాటిని పరిశీలించవలసినదిగా కోరుచూ అలాగే అవసరమైన చోట్ల కొత్తవి ఏర్పాటు చేయుటకుగాను ప్రతిపాదించుచున్నాను. అలాగే 25వ డివిజన్ నందు కొండ క్రింద వున్నటువంటి టాయిలెట్స్ మరియు కెనాల్ రోడ్డు నందు శనిస్వరూని గుడి దగ్గర బస్ స్టాప్ ప్రక్కన కొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

153/729- విజయవాడ నగరపాలక సంస్థ 29వ డివిజన్ లేబరు కాలనీ నందు ఉప్పలపాటి రామచంద్రరాజు నగరపాలక సంస్థ పాఠశాల వున్నది. దీనికి ఎదురు చిన్న రోడ్డు పల్లంగా వుండి అక్కడ నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుచున్నారు.

కావున, డోర్ నెం.2-8-301 నుండి 2-8-305 వరకు ఉన్న గృహాల వద్ద రోడ్డు నిర్మాణం మరియు సైడు డ్రెయిన్స్ నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

154/730- 59వ డివిజన్‌లోని కండ్రిక విలేజి మరియు ఆంధ్రపత్రిక కాలనీ, కండ్రిక కాలనీ, బర్మా కాలనీ, ప్రజాశక్తినగర్ మరియు రాధానగర్‌ల నందు మిగిలిన రోడ్డులకు వెంటనే ఎస్టిమేట్ తయారు చేయించి రోడ్డు వేయించవలసినదిగా మరియు ప్రత్యేకంగా డ్రైన్స్ మరమ్మత్తులు వెంటనే చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

155/731- 59వ డివిజన్‌లోని కండ్రిక కాలనీ నుండి విలేజి వరకు వేసిన వాటర్ లైన్ తరుచూ మరమ్మత్తులకు గురి కావటం వలన నీరు కలుషితమైనది. మరియు వేసిన లైన్ కూడా పైన కాకుండా మురుగు కాలవలో నుంచి వేసినారు. కావున పాత లైను స్థానంలో కొత్త లైను వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

156/732- 4వ డివిజన్‌లో మంచినీరు ఉదయం పూట మాత్రమే వస్తున్నాయి. దీనికారణంగా ప్రజలకు సరిగా వాటర్ సరిపోవటం లేదు. కావున వాటర్ పైపులైను పెద్దది వేసి వాటర్‌ను ఉదయం పూట మరియు సాయంత్రం పూట రెండు పూటలు వాటర్ ప్రజలకు అందించగలరని అదే విధంగా పైపులైను లీకేజి లేకుండా తుప్పు పట్టిన పైపులైను మార్చి వాటి స్థానంలో కొత్త పైపులు వేయగలరని ప్రతిపాదించడమైనది.

**శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

157/733- 16వ డివిజన్ నందు ఈ క్రింది తెల్పిన వీధులలో భూగర్భ మురుగునీటి పారుదల పైపులైన్లు సక్రమంగా లేకపోవడం వలన మ్యాన్‌హోల్స్ నుండి మురుగునీరు పొంగి స్థానిక ప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

1) మాదాల వెంకటేశ్వరరావు వీధి
2) ఆంతోని మాష్టర్ వీధి
3) ఫిలిప్స్ రోడ్డు
4) సంగుల పేరయ్య వీధి
5) బాలస్వామి వీధి
6) తమ్మిన పోతురాజు వీధి
7) కొరె నామయ్య వీధి

పైన తెలిపిన వీధులలో భూగర్భ డ్రైనేజి పైపులైన్లు మార్పుచేసి నూతన పైపులైన్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

158/734- BRTS రోడ్డుకి యిరువైపులా సుందరీకరించి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

159/735- 22వ డివిజన్ నందు శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిని సైడు కాలువలు విరిగిపోయి పూర్తిగా పాడై పోయినవి. కావున, శానిటేషన్ వ్యవస్థను పునరుద్ధరించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బుగత ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

160/736- 56వ డివిజన్ నందు సైడు డ్రెయిన్లు 'C' బ్లాకు చుట్టూ ఉన్నవి చాలా అధ్వాన్నంగా వున్నవి. కావున, తక్షణం 'C' బ్లాకు మొత్తము సైడు కాలువలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

161/737- 18వ డివిజన్‌లో నెహ్రూనగర్, పిన్నమనేని వీధిలో మంచినీటి పైపులైను చిన్నవి అయిపోవడం ఆ ప్రాంతం మెరక ప్రాంతం అయినందున నీటిని విడుదల చేసినపుడు ఆ ప్రాంతం పైపులైనులు ప్రెషర్ లేకపోవడం వలన మంచినీరు సక్రమంగా రావడం లేదు. ఆ ప్రాంతం నందు పాత పైపుల స్థానంలో ఎక్కువ length ఉన్న పైపులను ఏర్పరిచినట్లయితే ఎక్కువ ప్రెషర్ వచ్చి సమస్య పరిష్కారం అవుతుంది. కావున తక్షణమే పైపులైను మార్చి సమస్య పరిష్కరించాలని ప్రతిపాదించడమైనది.

162/738- 18వ డివిజన్‌లో గల గిరిపురం ఢిల్లీ కోటమ్మ వారి వీధిలో U.G.D. పైపు లైను పూర్తిగా ధ్వంసం అయిపోయింది. ఈ సమస్య వలన ఆ వీధిలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌవుతున్నారు. వెంటనే ఆ వీధిలో UGD పైపులైను పనులను పునరుద్ధరించి వెంటనే నిధులు యిప్పించి సమస్య పరిష్కారం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

163/739- 18వ డివిజన్‌లో గల జమ్మిచెట్టు సెంటర్ వద్ద ఉన్న బోయపాటి శివరామయ్య హైస్కూలు నగరపాలక సంస్థకు చెందినది. ఆ స్కూలు యొక్క ప్రహరీగోడ, గేటు, ఫ్లోరు లెవలింగు, బెంచీలు, కుర్చీలు కొదువవడం వలన విద్యార్థులు పలు అవస్థలు పడుతున్నారు. కావున మన నగరపాలక సంస్థకు చెందిన స్కూల్ కాబట్టి స్కూల్ ఆదర్శవంతమైన స్కూల్‌గా నిర్మాణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కావున వెంటనే ఆ స్కూల్‌కు సంబంధించిన పనులను జరుపుటకు తగు నిధులను యిప్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

164/740- 18వ డివిజన్‌లో ఎక్కువగా SC కులానికి సంబంధించిన 90% ప్రజలు నివాసం ఉంటున్నారు. డివిజన్‌లో ప్రజలు ఏదైనా శుభకార్యాలు చేసుకొనటకు ఎటువంటి కమ్యూనిటీ హాలు లేకుండా పోయింది. వేముల కూర్మయ్య పేరు గల పాఠశాల 18వ డివిజన్‌లో ఉంది. ఆ పాఠశాలను గతంలో మూసివేయడం జరిగింది. ఆ పాఠశాల స్థలం మన విజయవాడ నగరపాలక సంస్థకు చెందినది. కాలక్రమేణా ఆ స్థలం నెమ్మది నెమ్మదిగా ఆక్రమణలకు గురి అవుతున్నది. కనుక ఆ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చెయ్యగల్గితే 18వ డివిజన్ ప్రజలకే కాకుండా 7,19వ డివిజన్ ప్రజలకు కూడా మేలు చేసిన వారమవుతాము. కావున వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు యిప్పించి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

165/741- 18వ డివిజన్‌లో గల సెవంత్‌డే స్కూల్ వీధిలో UGD మెయిన్‌లైన్ పుర్తిగా పూడుకుపోయి, పైపులైనులు లోపల ధ్వంసం అయిపోయి ఉన్నవి. ఈ పైపులైను నిర్మాణం దశాబ్దాల కాలం క్రిందట నిర్మించబడి ఉన్నది కాబట్టి తిరిగి UGD మెయిన్‌లైన్ నిర్మాణం జరిపించి సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ సహేరా బాను, 6వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

166/742- 6వ డివిజన్‌లోని బ్రహ్మానందరెడ్డినగర్ మరియు చాలా సందులలో కూడా సైడ్ డ్రైన్‌లు పూర్తిగా దెబ్బతిని వున్నాయి. మరియు కొన్ని పూడిపోయి వున్నాయి. వీటివల్ల కాలువలో ప్రవహించాల్సిన నీరు రోడ్లపైన వచ్చి వుంటున్నాయి. అందువలన వీటిని వెంటనే పరిశీలించి మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

167/743- దుర్గా అగ్రహారం మల్లెల శ్రీరామమూర్తి వీధి, చాపరాల వారి వీధి లో CC రోడ్డు, సైడు డ్రైన్‌లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

168/744- 17, 13వ డివిజన్‌లలో ఉన్నటువంటి అర్బన్ హెల్త్ సెంటర్‌లో సదుపాయం లేక అక్కడ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వీరికి 3 నెలల నుండి జీతాలు సరిగ్గా యివ్వక నానా యిబ్బందులు పడుతున్నారు. వీరికి జీతాలు త్వరితగతిన యివ్వాలని ప్రతిపాదన చేస్తున్నాను. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ఎక్కువగా వచ్చే ఈ హాస్పిటల్‌లో మలేరియాకి సంబంధించిన ల్యాబ్ కూడా ఉన్నది. ఈ గర్భిణీ స్త్రీలను రక్తపరీక్షలు అనగా H.B.Test & H.I.V.Test చేయుటకుగాను ల్యాబ్‌ను ఏర్పాటు చేయవలనదిగా ప్రతిపాదన చేస్తున్నాను. వీరికి ఈ పరీక్ష కోసం వేరే ల్యాబ్‌కి వెళ్లకుండా యిక్కడే పరీక్షలు చేయించుకునే విధంగా ఏర్పాటు చేయవలెను. సిబ్బంది స్లమ్ ఏరియాలోకి వెళ్లటానికి స్వైన్ ఫ్లూ కి సంబంధించిన మాస్కులు ఏర్పాటు చేయవలెను. అదేవిధంగా స్లమ్ ఏరియా వారికి వాక్సిన్, మందులు (స్వైన్ ఫ్లూకి) ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వీరమాచినేని లలిత, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

169/745- 19వ డివిజన్‌లోని మెట్రో ఎదురు కొండపైన యిజ్జాడవారివీధి కొండపైకి ఏడు అడ్డరోడ్లు. అవి మెట్ల మార్గం. మెట్లు పగిలి పాడై కుంగిపోయి ఉన్నాయి. దానివల్ల డ్రైనేజి లైన్లు పాడైనాయి. ఎక్కిదిగే వారికి చాలా యిబ్బందిగా ఉన్నది. మెట్లు రిపేరు త్వరితంగా చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

170/746- 19వ డివిజన్ మెట్రో ఎదురు కొండపైన మెట్లరోడ్డులో వీధి దీపాలు వెలుగక అక్కడివారు చాలా యిబ్బంది పడుతున్నారు. ఆ ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువ. రాత్రి సమయంలో పనులకు, చదువుకునే విద్యార్థులు ఆ రోడ్లల్లో యిళ్లకు వెళ్లుటకు చాలా యిబ్బంది పడుతున్నారు. ఈ రోడ్లలో కొన్ని లైట్లు, సోలార్ లైట్లు చాలా కాలంగా వెలుగుట లేదు. ఆ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

171/747- 19వ డివిజన్‌లోని బ్రహ్మానందరెడ్డినగర్ 4వ లైను నందు రోడ్డు పల్లంగా ఉండటం, సైడు డ్రైన్‌లు సరిగా లేకపోవుట వలన ఎప్పుడూ రోడ్డు పై నీరు (డ్రైనేజి వాటర్) ఆగి ఉండి నడవటానికి కూడా యిబ్బందిగా ఉన్నందున త్వరగా ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ సందెపు జగదీష్, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

172/748- 57వ డివిజన్ నందు పెట్రోల్ బంక్ వెనుక రోడ్డులో AVS రెడ్డి రోడ్డు నందు పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్ ప్రక్కరోడ్డు నందు ఫైర్ స్టేషన్ వెనుక సందు రోడ్డు నందు, లక్ష్మీనగర్ రోడ్డు సందు నందు, పటేల్‌నగర్ చివరి సందులో ప్లాటు నెం.982 దగ్గర, సుందరయ్యనగర్ రోడ్డులో

రామాలయం వీధి సందులో ప్రకాష్‌నగర్ ఆంజనేయస్వామి గుడి దగ్గర, కల్వర్టు వాల్సు రిపేర్‌నకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడి తులసి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

173/749- 58వ డివిజన్‌లో గల డాక్టర్స్ కాలనీ రబ్బీస్ రోడ్డు నుండి AVS రెడ్డి రోడ్డు వరకు CC రోడ్డు వేసినచో రాజీవ్‌నగర్ మెయిన్‌రోడ్డు నందు ట్రాఫిక్ సమస్య తీరును. వడ్డెరకాలనీ ఆఖరి రోడ్డు CC వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

174/750- 58వ డివిజన్‌లోని సుందరయ్యనగర్ రామాలయము రోడ్డు నుండి రాజీవ్‌నగర్ లింక్ రోడ్డు వరకు కూడా నీటి సరఫరా పైపులైను లేనందున రోజూ వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటి సరఫరా చేయుచున్నారు. ఈ ప్రాంతము మొత్తం షుమారు 2 వేల కుటుంబాలు 4000 కు పైగా జనాభా కలరు. కొన్ని సమయాల్లో ట్యాంకర్లు సకాలములో రాక నీరు సరిపడక జనాభా యిబ్బంది పడుచున్నారు. కావున 250 mm వాటర్ సప్లై పైపులైను వేసి ప్రతి యింటికి కూడా నీటి సరఫరా కనెక్షన్ యిచ్చుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

175/751- విజయవాడ అరండల్‌పేట మౌలానా స్ట్రీట్ నందు ఉన్నటువంటి శ్రీ బాజా వెంకటేశ్వరరావు మెమోరియల్ కార్పోరేషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ మరియు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసు ఉన్నందున అక్కడ స్కూటర్ సెకండ్ హ్యాండ్ సేల్స్ షాపులు ఎక్కువ అయినందున అక్కడ రాత్రిళ్లు అరాచక శక్తులు త్రాగి స్కూల్‌ని అపరిశుభ్రపరుస్తున్నందున అక్కడ ఉన్నటువంటి వాచ్‌మేన్ రిటైరు అయినందున తప్పనిసరిగా వాచ్‌మేన్‌ను అపాయింట్ చెయ్యవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడి తులసి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

176/752- 58వ డివిజన్‌లో గల యిళ్ల మధ్యలో స్తంభాలను తొలగించాలి. పిల్లలకు, వృద్ధులకు తగులుచున్నవి. యిళ్ల మధ్యలో కొత్త స్తంభాలు వేశారు. పాతవి గుమ్మాలకు అడ్డుగా వున్నవి. స్తంభాలకు కొత్త లైట్స్ వేయవలసినవి 25 సెట్స్ వరకు కావలెను. యిళ్లమధ్యలో తీయవలసిన స్తంభాలు 20 వరకు కలవు. త్వరగా ఈ సమస్యను పరిష్కరిచవలసనదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

177/753- 28వ డివిజన్ పరిధిలో గల యిందిరా ప్రియదర్శిని కాలనీ, టీచర్స్ కాలనీ, పి.ఆర్.కె.బిల్డింగ్ వెనుక ఆశ్రమము రోడ్డు వైపు కొరత భాగమునకు మంచినీటి డిస్ట్రిబ్యూషన్ లైనులు లేవు. ఆ ప్రాంత నివాసితులు మంచినీటి పైపులైను కోసం చాలా దూరము నుండి త్రవ్వి కనెక్షన్ తీసుకొనవలసి వస్తున్నది. కావున 28వ డివిజన్‌లో మంచినీటి డిస్ట్రిబ్యూషన్ లైనులు లేనిచోట తక్షణమే ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

178/754- 28వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీలో, హౌసింగ్ బోర్డు వారు 300, 450 చ. అడుగుల ఫ్లాట్లను నిర్మించి, అలాటీస్‌కు అందచేసియున్నారు. అందులో షుమారు 720 కుటుంబాల వారు నివాసములు ఉంటున్నారు. వారందరికీ ప్రస్తుతము గ్రౌండు సంపు ద్వారా మంచినీటి సరఫరా జరుగుచున్నది. కానీ అవి సరిగా అందరికీ అందక, త్రాగునీటికి చాలా యిబ్బందులు పడుచున్నారు. అదే కార్పోరేషన్ వారు ప్రతి ఫ్లాటుకు విడివిడిగా మంచినీటి కనెక్షన్ యిచ్చినట్లయితే, తద్వారా కార్పోరేషన్‌కు ఆదాయము పెరగడమే కాక, మంచినీటి

సరఫరా కల్పించినవారమవుతాము. కావున తక్షణమే వారందరికీ మంచినీటి కనెక్షన్‌లు మంజూరు చేయవలసినదిగాను బ్లాకుల మధ్య వీధి దీపములు, రోడ్లు, సైడు డ్రైనులను ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

179/755- 28వ డివిజన్ పరిధిలో గల భవానీపురం హజరత్ గాలిబ్ సాహెబ్ దర్గా ప్రాంతములో నివసిస్తున్నటువంటి ప్రజలు మురుగు కాలువ సదుపాయము లేక మురుగునీరు రోడ్ల మీద ప్రవహించుట వలన అనేక యిబ్బందులకు గురి అగుచున్నారు. ఆ ప్రాంతములో ప్రస్తుతము ఉన్నటువంటి సైడు కాలువలు, ఎగువకు ఉన్న పైపే మీదకు కనెక్షన్ యివ్వుట వలన అటు పారక యిండ్ల మధ్యనే నిలుస్తున్నవి. కావున దర్గా ప్రాంతానికి క్రింది పైపు భాగమునకు సైడు కాలువలు నిర్మించి రోడ్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

180/756- 28వ డివిజన్ పరిధిలో గల విద్యాధరపురము మరియు భవానీపురము లను కలుపు రామ్మోహన అపార్టుమెంటు రోడ్డు (భవానీపురము మోడలు రైతు బజారు రోడ్డు) కు యిరువైపులా సైడు డ్రైన్స్‌ను నిర్మాణము గావించినట్లయితే, రోడ్డు కిరువైపులా చెట్లు నాటి, వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేయించుటకుగాను ఒక దాత ముందుకు వచ్చినారు గాన ఉపయోగించుకొనవలసినదిగా కోరుచున్నాను. ఈ ప్రాంతములో రాత్రిపూట రైతుబజారు వ్యాపారులు మరియు స్థానిక ప్రజల సంచారము ఎక్కువగా ఉండుట వలన వీధి దీపాలుగా ఉన్నటువంటి ట్యూబ్‌లైట్ల స్థానములో లెడ్ ల్యాంపులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

181/757- కళలకు, కళాకారులకు నిలయం మన విజయవాడ మహానగరం. ఎందరో కళాకారులు రంగ స్థలం నుండి సినిమా రంగానికి ఎదిగి ఖ్యాతి గాంచిన నటులకు నిలయం మన విజయవాడ; నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన విజయవాడ నగరంలో కళాకారులు వారి ప్రదర్శనలను అనేక వేదికలపై పరిషత్‌లలో నిరూపించుకొని ప్రతిష్టాత్మకమైన నంది అవార్డుతోపాటు అనేక అవార్డుల నందుకొని విజయవాడ ప్రతిష్ట పెంచుతున్నారు. అటువంటి కళాకారులు "రిహార్సల్స్" చేసుకొనుటకు రూము (వేదిక) లేక అనేక యిబ్బందులు పడుచున్నారు. బాషా సాంస్కృతిక శాఖ వారి మరియు స్థానిక కళాపోషకులు పెద్దలు, కార్పోరేషన్ వారు స్థలాన్ని కేటాయించిన ఎడల నిర్మించుకొనటుకు సిద్ధంగా వున్నారు. కనుక కార్పోరేషన్ స్థలాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

182/758- నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో P.E.T శాంక్షన్ పోస్టులు 20. కానీ 28 ఉన్నత పాఠశాలలు గలవు. మిగిలిన 8 ఉన్నత పాఠశాలల్లో P.E.T పోస్టుల మంజూరు కొరకు గవర్నమెంటు వారికి వ్రాయుటకుగాను ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

183/759- సిండికేట్ బ్యాంక్ కాలనీ రోడ్డు (5వ లైను) స్విమ్మింగ్ పూల్ రోడ్డుకు యిరువైపుల కె.ఎల్.రావు పార్కు రోడ్డు నుంచి రోడ్డుకు యిరువైపుల కాలువలు కట్టించవలసిందిగా ప్రతిపాదించడమైనది.

184/760- 30వ డివిజన్‌లోని యు.జి.డి. కటింగ్‌లు కొన్ని ప్రాంతాలలో యింతవరకు పనులు చేయలేదు. కావున ఆ పనులన్నీ సత్వరమే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

185/761- మార్కుపేట, లంబాడీపేట లోని సైడు కాలువలు మరీ అధ్వాన్నంగా ఉన్నవి. కావున అవి సత్వరమే (ఎస్.సి., ఎస్.టి.) నిధుల నుండి వాటి నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

186/762- 31వ డివిజన్ కలరా హాస్పటల్ ఎదురు రోడ్డు శాలివాహన వీధి నుండి చిన్న కుండల మార్కెట్ వరకు ఉన్నటువంటి యిళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

187/763- న్యూ రాజరాజేశ్వరీపేటలో ప్రజలు శుభకార్యములు జరుపుకొనుటకు కమ్యూనిటీ హాలు లేదు. కనుక, న్యూ రాజరాజేశ్వరీ పేట కార్పోరేషన్ వారి ఖాళీ స్థలము (JNNURM అపార్టుమెంట్ల సెంటర్) నందు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

188/764- 52వ డివిజన్ నందమూరినగర్‌లో నివసించు ప్రజలకు సైడు కాలువలు, కల్వర్టులు లేవు. కనుక, సైడు కాలువలు, కల్వర్టులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

189/765- 52వ డివిజన్ ఇందిరనాయక్‌నగర్ మరియు తమ్మిన దుర్గారావునగర్ ప్రాంతాలలో CC రోడ్లు ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ, 39వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

190/766- పాతబస్తి శివాలయం వీధిలో public toilet (pay & use) నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

191/767- భావన్నారాయణవీధిలో సుందరమ్మ హైస్కూలు గోడకి అనుసరించి ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా ధ్వంసమై వున్నాయి. వాటి స్థానములో Pay & use Public toilets నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

192/768- భావన్నారాయణ వీధిలో మెడికల్ షాపులు అడ్డ సందులలో గతంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా నిర్జీవావస్థలో వున్నాయి. వాటి ప్లేసులో Pay & use Public toilets నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

193/769- నిత్యం రద్దీగా ఉండే శివాలయం వీధి మరియు మెయిన్‌బజారు గతంలో UGD works నిమిత్తం తవ్వి అలాగే వదిలివేయటం జరిగినది. వాటిని Replace చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

194/770- BRP రోడ్డు నుండి గాంధీ హిల్ వైపు వెళ్లే డ్రైనేజీపై ఉన్న Side walls పూర్తిగా పాడైవున్నాయి. వాటిని నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

195/771- 48వ డివిజన్ పరిధిలో పప్పులమిల్లు ప్రధాన రోడ్డు, పెజ్జోనిపేట రోడ్డు లోకి వెళ్లే సెంటర్ నందు ఒక ముఖద్వారం ఏర్పాటు చేసుకొంటామని పెజ్జోనిపేట పెద్దలు కోరియున్నారు. కావున పెజ్జోనిపేట ముఖద్వారం ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి కోరుతూ ప్రతిపాదించడమైనది.

196/772- 48వ డివిజన్ పరిధిలో పప్పులమిల్లు బస్టాప్ ప్రక్కన కొంత స్థలం ఖాళీగా ఉంది. కాబోయే రాజధాని హంగుల కోసం 48వ డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఒక గ్రంధాలయం ఏర్పాటు చేయాలని 48వ డివిజన్ ప్రజలు కోరగా వారినే ఒక కమిటీగా ఏర్పడి నిర్ణయం తీసుకోమని తెలుపగా వారు స్థలం చూపించినట్లయితే అక్కడ గ్రంధాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావున బస్టాప్ ప్రక్కన స్థలం అన్యాక్రాంతం అవకుండా స్థలం కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

197/773- 48వ డివిజన్ పరిధిలో ఉన్న CK రెడ్డి రోడ్డులో ఉన్న కాలువ గట్టు ప్రాంతంలో వాకర్స్ ఒక కమిటీగా ఏర్పడి, వారు సొంత ఖర్చులతో ట్రాక్ ఏర్పాటు చేసుకుంటామని కోరగా గత కౌన్సిల్‌లో ప్రతిపాదన ఆమోదింపచేయడం అయింది. కొందరు యువకులు వారు కమిటీగా ఏర్పడి వాకింగ్ ట్రాక్ ప్రక్కన కొంతస్థలంలో వారి నిధులతోనే జిమ్‌రూమ్ ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. 48వ డివిజన్‌లో రీడింగ్‌రూమ్‌లో జిమ్ గతంలో ఏర్పాటు చేసుకున్నారు. కానీ అది ఇళ్ల మధ్య ఉండడం చుట్టుప్రక్కల ప్రజలకు అసౌకర్యంగా ఉన్నది కాబట్టి ఆ స్థలం కేటాయించగల్గితే అక్కడ జిమ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకొని నగరపాలక సంస్థ క్రిందే ఇది పరిగణనలోనికి తీసుకురాబడుతుందని కావున ఆ స్థలంలో జిమ్ కొరకు అనుమతి కోరుతూ ప్రతిపాదించడమైనది.

198/774- విజయవాడ నగరంలో రాష్ట్రం మొత్తం మీద 4th Estate అని పిలువబడే పాత్రికేయులకు (Print మరియు Electronic) ఆరోగ్యభీమా మరియు అర్హులైనవారికి ఫించన్లు ఏ విధమైన ఆంక్షలు లేకుండా రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

199/775- 29వ డివిజన్ సంగం రాములు వీధి, ఫిలిదెబ్రిమా చర్చి వీధి, తిరుపతమ్మ గుడి సందు, రాము క్వారీ దగ్గర, ముత్యాల మురళీ వీధులలో కొండ ప్రాంతమందు క్రాస్ రోడ్ల వద్ద ఉన్న సైడు డ్రైయిన్స్ పగిలిపోయి వాడకం మురుగునీరు యిళ్లలోనికి వచ్చుచున్నది. అంబేద్కర్ రోడ్డు డోరు నెం.3-1-139 నుండి 3-1-142 వరకు ఉన్న సైడ్ డ్రైన్ కూడా పాడైనది. కావున పైన తెల్పిన వీధులలో కొండ ప్రాంతం ఉన్న క్రాస్ రోడ్లు సైడ్ డ్రైన్స్, పగిలిపోయిన మెట్లు రిపేర్లు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

200/776- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా పునరావాసం కల్పించబడిన వివిధ కాలనీలలో నివాస గృహాలకు కేటాయించిన యిళ్ల వారికి పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయుటకు అవసరమైన ప్రక్రియ వేగవంతం చేసి ప్రతి ఒక్క నివాస గృహం కూడా రిజిస్ట్రేషన్ జరుగునట్లు పూర్తి చర్యలు చేపట్టాలనీ, వారికి పూర్తి న్యాయం జరపాలనీ కోరుతూ ప్రతిపాదించడమైనది.

201/777- విజయవాడ నగరంలోని వివిధ అసైన్డ్ భూములు, ప్రభుత్వ రెవెన్యూ పోరంబోకు భూములలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న వారి యిల్లు 120 చదరపు గజాలు లోపు ఉన్న నివాస గృహాలకు రాష్ట్రప్రభుత్వం పట్టాలిచ్చి, రిజిస్ట్రేషన్ చేసుకొను సదుపాయం కల్పించాలని కోరతూ ప్రతిపాదించడమైనది.

202/778- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా గత 5 లేక 6 సంవత్సరాల నుండి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు పొందుచూ యిటీవల వివిధ కారణాలచే నిలుపుదల చేయబడిన వారిలో అర్హులైన వారిని గుర్తించడం జరిగింది. కానీ అర్హులైన వారి పెన్షన్లు కూడా యిప్పటికీ కొందరికి పెన్షన్లు యివ్వడం లేదు. దీనివలన వారు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుచున్నారు. కావున నిలుపుదల చేయబడిన పెన్షనర్ల నుండి అర్హతలు పొందిన వివిధ పెన్షనర్లకు వెంటనే పెన్షన్లు చెల్లించనున్నట్లు తగు చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

203/779- 2వ డివిజను, NTR కాలనీలోని 4వ రోడ్డులో నున్న జాయింటు ఖాళీ స్థలములో సరిహద్దు గోడ నిర్మించి దానియందు యోగా కేంద్రము ఏర్పాటు చేయుటకు కొంతమంది దాతలు విరాళము యివ్వటానికి ముందుకు వచ్చినారు. కనుక, దీనికి అవసరమైన అనుమతిని, కొంత ఆర్థిక సహాయమును కూడా కౌన్సిల్ ద్వారా యివ్వమని సదరు కాలనీ వారు కోరుతున్నారు కనుక ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కె. దుర్గా భవాని, 51వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

204/780- 51వ డివిజన్‌లో నాయి బ్రాహ్మణ వృత్తిదారుల శిక్షణా కేంద్రం కె.సుబ్బారాజు గారు, MLAగా ఉన్న సమయంలో నిర్మించడం జరిగింది (2000). దానిలో చాలామందికి డోలు, సన్నాయి శిక్షణ కూడా యివ్వడం జరిగింది. ఈ శిక్షణా కేంద్రం పైన అంతస్తు కొరకు MLC జెల్లీ విల్సన్ గారు 5,00,000/- యిచ్చియున్నారు. వాటితో నిర్మాణం మొదలుపెట్టగా నిధులు సరిపోక మధ్యలో నిలిపివేశారు. కావున మా అందు దయ ఉంచి దానిని పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**ది.09-02-2015 సోమవారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు**
**సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

205/781- ప్రభుత్వము వారి మెమో నెం.10835/G2/2013, dt.19-12-2014 ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు వివిధ శానిటరీ డివిజన్లలో పనిచేయుచున్న డ్వాక్రా మరియు సియంఇవై వర్కర్లకు ప్రభుత్వము వారి మెమో నెం.2795/G2/2013, Dt.22-2-2014 ప్రకారము వేతనము రూ. 6700/- ల నుండి రూ.8300/- లకు పెంచిన వేతనము కౌన్సిలు వారి తీర్మానము నెం.16/264, DT.28-2-2014 ప్రకారము ది.1-3-2014 నుండి చెల్లించడం జరుగుచున్నది. సదరు వేతనము కేవలము పారిశుధ్య కార్మికులకు మాత్రమే వర్తింపచేయడం జరుగుచున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ వర్కర్ల యూనియన్స్ వారు ప్రభుత్వము వారిని సంప్రదించి పారిశుధ్య కార్మికులతోపాటుగా మిగిలిన ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కూడా రూ.8300/- వేతనము చెల్లించవలసినదిగా కోరియున్నారు. సదరు వర్కరు యూనియన్ల యొక్క డిమాండును పరిగణలోనికి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్లలో పనిచేయుచున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనము రూ.8300/- చెల్లించవలసినదిగా ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు, యం.ఏ అండ్ యు.డి. డిపార్టుమెంటు వారు ఉత్తర్వులు 10832/G2/2013, dt.19-12-2014 న జారీచేసియున్నారు. సదరు ఉత్తర్వులను రికార్డు నిమిత్తము మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ విభాగములలో పనిచేయుచున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి పెంచిన వేతనము అనగా రూ.8300/-లను

ది.1-2-2015 నుండి అమలు చేయుటకు గాను కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-40765/2003)

206/782- విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ శానిటరీ డివిజన్ల యందు డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై. వర్కర్లు 3274 మంది పనిచేసేవారు. అందులో ప్రస్తుతము 2984 మంది విధులు నిర్వహించుచున్నారు. సుమారుగా 290 మంది వర్కర్లు వివిధ కారణములచేత గత కొన్ని సంవత్సరములుగా ఎటువంటి కారణములు తెలుపకయే విధులకు గైరు హాజరగుచున్నారు. వారిని నిలుపుదల చేయడమైనది. వారిలో 60 మంది చనిపోవుట జరిగినది. గైరుహాజరైన వారిలో పలువురిని విధులలోనికి తీసుకోవలసిందిగా పలువురు ప్రజాప్రతినిధుల ద్వారా సిఫారుసు అందుచున్నవి. అదేవిధముగా గైరుహాజరైన వారు కూడా తమ అనారోగ్య కారణాలు మరియు వ్యక్తిగత కారణాల వలన గైరుహాజరైనారనియు ఆర్థికముగా బాధపడుచున్నారని విధులలోనికి తీసుకోవలసినదిగా కోరుచూ అర్జీలను సమర్పించుచున్నారు.

ప్రస్తుతము విధులు నిర్వహించుటకు సిద్ధముగా ఉన్నామనియూ కావున విధుల యందు కొనసాగించవలసినదిగా పలు అర్జీల ద్వారా కోరడం జరుగుచున్నది. సదరు డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై వర్కర్లు ఎక్కువ కాలము విధులకు గైరుహాజరైననూ తిరిగి విధులలోనికి తీసుకునే విషయమై గవర్నమెంటు వారి ఉత్తర్వులు గానీ సూచనలు గానీ ఏమియూ లేవు. వివిధ వర్కర్ల యూనియన్ల వారు చాలా కాలము విధులకు గైరుహాజరైన వారిని తిరిగి విధులలోనికి అనుమతించవలసినదిగా కమీషనరు గారిని, గౌ. మేయరుగారిని మరియు లేబరు డిపార్టుమెంటు వారిని కోరడం జరిగినది. శ్రీమతి పి.రత్నకుమారి, డ్వాక్వా వర్కరును తిరిగి విధులలోనికి అనుమతించవలసినదిగా లేబరు డిపార్టుమెంటు నందు కేసును కూడా ఫైలు చేసియున్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబరు, కృష్ణా జిల్లా వారు సదరు యూనియన్లు మరియు కార్పోరేషన్ అధికారులతో చర్చలు జరిపి మానవతా దృక్పధంతో తిరిగి సదరు వర్కరును విధులలోనికి అనుమతించవలసినదిగా సూచించియున్నారు.

పై ఖాళీల వలన శానిటరీ పనులకు ముఖ్యంగా తడి / పొడి చెత్తగా విడగొట్టుటకు మరియు ప్రతియింటి నుండి చెత్తను సేకరించు పనులకు తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది. మొత్తము పై 290 ఖాళీలు భర్తీ చేయుట వలన వేతనములు మరియు యితర ఖర్చుల క్రింద నగరపాలక సంస్థకు నెలకు రూ.28.50 లక్షలు వెచ్చించవలసియున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై. వర్కర్లను వివిధ కారణముల చేత విధులకు గైరు హాజరై తిరిగి విధులలోనికి తీసుకొనవలసినదిగా కోరుచున్న వారిని పనులలో తీసుకునే విషయమందు మరియు యితర ఖాళీలను భర్తీచేయు విషయము నందు ఒక విధి విధానము నిర్ణయించి వారిని తిరిగి విధులలోనికి అనుమతించుటకు తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-134958/2014)

207/783- శ్రీయుత సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆపరేషన్), ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, విజయవాడ వారి లేఖ నెం.SE/O/VJA/Tec/F/D.No.3825/14 తేది 3-1-15 ను పురస్కరించుకొని తూర్పునియోజకవర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ గద్దె రామమోహన రావు గారి లేఖ ది.12-1-2015లో నగరపాలక సంస్థ పరిధిలోని భారతీనగర్, పటమట, వెటర్నరీకాలనీ, పుష్కరంఘాట్, విద్యధరపురం, కె.జి.మార్కెట్ తదితర ప్రాంతములైయుండి, సదరు ప్రాంతములో అత్యధిక జనసాంద్రత కలిగిన ప్రదేశములై యున్నందున, సదరు ప్రాంతములో అత్యధిక విద్యుత్ వినియోగము వలన ప్రస్తుతం వున్న 11 KV ఫీడర్లల సామర్థ్యము సరిపోనందున తరచు లోఓల్టేజ్ ఫిర్యాదులు వచ్చుచున్నందున మరియు ప్రస్తుతము విజయవాడ నగరము CRDA పరిధిలోకి విలీనము చేసినందున ఇంకనూ జనసాంద్రత పెరుగు అవకాశము కలిగియున్నందున ప్రస్తుతము ఉన్న విద్యుత్ సదుపాయములో తగినంత విద్యుత్ ప్రజలకు అందించుట సాధ్యపడని కారణముచేత పైన తెలిపిన సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆపరేషన్) వారి లేఖలో వారు కోరిన ప్రాంతములలో 33/11 KV సబ్ స్టేషన్ ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, విజయవాడ అధికారులచే ప్రజోపయోగార్థము సబ్ స్టేషన్ నిర్మాణము కొరకు తగిన స్థలములు కేటాయించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ కమీషనరుగారిని కోరియున్నారు.

అందుపై ది.30.1.15 న గల కమీషనరు గారి ఆదేశముల మేరకు భారతీనగర్ లోని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని లేఅవుట్ ఓపెన్ స్పేస్‌ను మరియు పటమట ఏరియాలోని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కాలనీలోని లేఅవుట్ ఓపెన్ స్పేస్ లను ఎలక్ట్రికల్ సబ్ స్టేషనుకు కేటాయించుటకు ఈ దిగువ తెలిపిన సదరు స్థలముల విలువల మొత్తమును భవిష్యత్‌లో కార్పొరేషన్ వారిచే ప్రతిపాదించబడిన షిఫ్టింగ్ పనులకు అగు ఖర్చును సర్దుబాటు చేయు షరతుపై సదరు స్థలములను ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారికి సబ్ స్టేషన్ నిర్మాణము నిమిత్తము కేటాయించుటకు తగు ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

అందుపై భారతీనగర్‌లోని శ్రీనివాసనగర్ బ్యాంకుకాలనీలోని లేఅవుట్ ఓపెన్ స్పేస్‌లోని స్థలము ఈ కార్పొరేషను కు ఎల్.పి.నెం. 8/82/UDA ద్వారా గుణదల రెవెన్యూ గ్రామములోని సర్వేనెం. 383/3బి(పార్టు) మరియు 383/2ఎ లో షుమారు 625.23 చ.గ.ల విస్తీర్ణము కలిగియుండి లేఅవుట్ ఓపెన్ స్పేస్ గా నమోదు కాబడి యున్నది. సదరు స్థలము రిజిస్ట్రేషను డిపార్టుమెంటువారి విలువ ప్రకారము చ.గజము ఒక్కింటికి రూ. 21,000/- గా నమోదు కాబడియున్నది. సదరు విలువ ప్రకారము ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు కోరిన 15 మీ X 8 మీ వెరసి 120 చ.మీ. లేక 143.52 చ.గ.ల స్థలము విలువ రూ. 30,13,920/- లు విజయవాడ నగరపాలక సంస్థకు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు చెల్లించవలసియుండును.

మరియు పటమటలోని ఎలక్ట్రిసిటీ కాలనీలో గల స్థలము ఈ నగరపాలక సంస్థకు ఎల్.పి.నెం.46/83 ద్వారా పటమట గ్రామ సర్వే నెం.192/6(P) 201/1, 2 మరియు 202/1 ద్వారా సంక్రమించి షుమారు 983 చ.గ స్థల విస్తీర్ణములో లేఅవుట్ ఓపెన్ స్పేస్ గా నమోదు కాబడి ఉన్నది. సదరు స్థలము రిజిస్ట్రేషను డిపార్టుమెంటువారి విలువ ప్రకారము చ.గజము ఒక్కింటికి రూ. 15,000/- గా నమోదు కాబడియున్నది. సదరు విలువ ప్రకారము ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు కోరిన 15 మీ X 8 మీ వెరసి 120 చ.మీ. లేక 143.52 చ.గ.ల స్థలము విలువ రూ. 21,52,800/- లు విజయవాడ నగరపాలక సంస్థకు ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు చెల్లించవలసియుండును.

పైన తెలిపిన రెండు స్థలముల లేఅవుట్ ఓపెన్ స్పేస్‌లు అయి ఉన్నవి. కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 72 MA, Dt. 20-2-2002 లో ఏదైనా లేఅవుట్ లోని రిజర్వు ఖాళీస్థలములు ఏ ఉపయోగార్ధము కేటాయించబడినవో ఆ ఉపయోగార్ధము మాత్రమే ఉపయోగించవలెనని ఇతరత్రా అవసరములకు ఉపయోగించకూడదని ఆదేశించి యున్నారు. మరియు హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 లోని నిబంధన 148(3) మరియు హైదరాబాదు నగరపాలక సంస్థ రూల్సు 1970 (స్థిరాస్థుల క్రయవిక్రయ) లోని భాగము(2) లోని నిబంధన v ప్రకారము ఏదైనా నగరపాలక సంస్థకు చెందిన స్థిరాస్థిని కౌన్సిల్ వారి నిర్ణయము మరియు ప్రభుత్వమువారి అనుమతి లేకుండా ఇతరత్రా బదలాయింపు చేయకూడదని ఆదేశించి యున్నారు.

కావున పైన తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వులు మరియు HMC Act 1955 లోని నిబంధనల మేరకు భారతీనగర్‌లో శ్రీనివాస బ్యాంకుకాలనీలో గుణదల గ్రామ సర్వే నెం. 383/3బి(పార్టు) మరియు 383/2ఎ లో షుమారు 625.23 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు కోరిన 15 మీ X 8 మీ వెరసి 120 చ.మీ. లేక 143.52 చ.గ.ల స్థలమును మరియు ఎలక్ట్రిసిటీ కాలనీలోని పటమట రెవెన్యూ గ్రామ సర్వే నెం. 192/6(P) 201/1, 2 మరియు 202/1 లో ద్వారా సంక్రమించి షుమారు 983 చ.గ స్థల విస్తీర్ణము గల స్థలములలో ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారు కోరిన 15 మీ X 8 మీ వెరసి 120 చ.మీ. లేక 143.52 చ.గ.ల స్థలమును ప్రజోపయోగార్ధము సబ్ స్టేషన్ నిర్మాణము కొరకు ప్రస్తుత సబ్-రిజిస్ట్రార్ విలువ చెల్లించు షరతుపై లేక APSPDCL వారిచే విజయవాడ నగరపాలక సంస్థకు చేయు వర్క్సుకి సర్దుబాటు చేయు షరతుపై లేక ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారికి భవిష్యత్‌లో కార్పొరేషన్ వారిచే ప్రతిపాదించబడిన షిఫ్టింగ్ పనులకు అగు ఖర్చును సర్దుబాటు చేయు షరతుపై మరియు సదరు పార్కులో ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ వారి సొంత ఖర్చుతో కాంపౌండువాల్ నిర్మించు షరతుపై కేటాయించు అంశముపై తగు ఆమోదము కొరకు ప్రభుత్వము వారికి పంపుటకుగాను తగు నిర్ణయము కొరకు అంశమును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.జి2-101546/2009)

208/784- "శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.యం. ఫ్లోర్‌లీడర్ మరియు 37వ డివిజను కార్పోరేటరు గారు తమ ప్రతిపాదనలో నగరంలో అద్దెకున్న వారికి ఇళ్ళు కేటాయించాలి అని కోరుతున్నాను. మరియు JNNURM ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి అని కోరుతూ ప్రతిపాదించడమైనది."

"సదరు ప్రతిపాదనపై కౌన్సిలు వారు తమ తీర్మానము నెం.235 ది.06-08-2014 లో ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించినారు."

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నివశించుచున్న పేద, బలహీన వర్గాలలో సొంత ఇళ్ళు లేని మురికివాడలయందు నివశించు వారిని గుర్తించుటకు 2007వ సంవత్సరములో సర్వే నిర్వహించడమైనది. సర్వే అందు 1,04,117 కుటుంబాలకు సొంత ఇల్లు లేదని గుర్తించడమైనది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధి యందు JNNURM - BSUP హౌసింగ్ పథకములో G+3 ఇళ్ళను నిర్మించుటకు ప్రభుత్వము వారు అనుమతి మంజూరు చేసియున్నారు. దానిపై ప్రభుత్వము వారు G.O.Rt.No.1277 M.A. & U.D. తేది: 3-10-2011 ఉత్తర్వులలో నగరపాలక సంస్థ పరిధి యందు గల వరద ముంపుకు గురయ్యే బుడమేరు,కృష్ణానది అక్రమణలు గల అభ్యంతరకర ప్రాంతములు, కాల్వ గట్లుమీద ఆక్రమణలు మరియు ఇతర అభ్యంతరకర ప్రాంతములలో నివశించుచున్న ఆక్రమణదారులను గుర్తించుటకు సర్వే జరిపి అర్హత గల లబ్ధిదారులకు Inter Departmental Committee వారి ఆమోదముతో ఇళ్ళ కేటాయింపులు చేపట్టుట జరుగుచున్నది. అద్దెకు వున్న వారికి ఇళ్ళ కేటాయింపు చేయుటకు ప్రత్యేకముగా ప్రభుత్వ ఉత్తర్వుల యందు ఏవిధమైన సూచనలు లేవు.

JNNURM - BSUP Housing పథకము ద్వారా చేపట్టబడిన ఇళ్ళ నిర్మాణములు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకొనబడుచున్నవి. వీటిని JNNURM పథకము పొడిగించబడిన కాలవ్యవధి మార్చి-2015కు లోబడి, ఆర్థిక వనరులు సమకూర్చుకొని పూర్తిచేయబడునని తెలియచేయడమైనది.

ఇదే విషయము కౌన్సిలు వారికి సమాచారము నిమిత్తము తెలుపుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.U6-134587/2013)

209/785- శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ డివిజన్ కార్పోరేటరు గారు విజయవాడ నగర పరిధిలో గల సి.కె. రెడ్డి రోడ్డులో గల బాబూ జగజ్జీవనరామ్ ఉద్యానవనానికి కేటాయించబడిన స్థలం నిరుపయోగముగా ఉన్నదని కావున ఆ స్థలములో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన ఆ ప్రాంత ప్రజలకు మేలు చేసిన వారమవుతామని ఈ ప్రాంత ప్రజలు బి ర్ టి సి రోడ్డును వాకింగ్ ట్రాక్‌గా చేయుట వలన పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొనుచూ ఈ ఉద్యానవనమును సుందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేసియున్నారు అందుపై కౌన్సిలు వారు తీర్మానం నెం.371 ది:13-11-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు

అందుపై సమర్పించునది ఏమనగా శ్రీ బాబు జగజ్జీవనరామ్ ఉద్యానవనము నందు గతములో గ్రీనరీ అభివృద్ధి చేయగా సదరు మొక్కలు పెద్దవైయున్నవి ప్రస్తుతము ఫెన్సింగ్ పోయినందున గ్రీనరీ చేసినప్పటికీ పాడగు అవకాశములు కలవు కావున ఫెన్సింగ్, బోరు ఏర్పాటు చేయుట మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణం మొదలగునవి యింజినీరింగ్ విభాగం వారు పూర్తి చేసిన పిమ్మట మొక్కలతో అందముగా తీర్చిదిద్దబడునని తెలియచేయుచూ రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిలు వారి ముందుంచడమైనది (Rc.H1-103123/2015)

210/786- శ్రీమతి కె. రమాదేవి, 12వ డివిజన్ కార్పోరేటర్ గారు పటమట కృష్ణవేణి స్కూలు రోడ్డులో గల పాతూరి నాగభూషణం పార్కును పార్టీషన్‌చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించగా అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.222, ది.07-08-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

అందుపై తెలియజేయునది ఏమనగా గౌరవ హైకోర్టు మరియు సుప్రీమ్ కోర్టు వారి తీర్పుల ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జి.ఓ.యం.యస్. నెం.72 ఎమ్.ఏ. ది.20-02-2002 నందలి ఆదేశముల ప్రకారము పార్కు మరియు ఆట స్థలముల కొరకు కేటాయించబడిన స్థలములను యితర ఉపయోగముల కొరకు మార్పు చేయరాదని ఉత్తర్వులు జారీచేసియున్నారు. తదుపరి గతములో కౌన్సిల్

వారు కూడా విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పార్కు స్థలాలను కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు, బార్ రెస్టారెంట్ల నిర్మాణాలకు మరియు వ్యాపార సంబంధమైన లీజులకి కేటాయించరాదని కౌన్సిల్ వారి తీర్మానము నెం.313, ది.02-07-2010 ప్రకారము ఆమోదించియున్నారని తెలియచేయుచూ రిమార్కులతో కౌన్సిల్ వారిముందుంచగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.305, ది.13-11-2014 ప్రకారము మరల ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

కావున సదరు గౌరవ సుప్రీమ్ కోర్టు వారి తీర్పు ననుసరించి ప్రభుత్వము వారు జారీ చేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారము పార్కులను షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణమునకు కేటాయించుటకు అవకాశము లేదని కౌన్సిల్ వారి దృష్టినందుంచడమైనది.

ఆ ప్రకారము రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.H1-145258/2014)

211/787- శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ డివిజన్ కార్పోరేటర్ గారు విజయవాడ నగరపాలక సంస్థ సి.కె. రెడ్డి రోడ్డులో గల ఏలూరులాకుల సెంటర్ నందు గల స్థలములో నూతనంగా పార్కు నిర్మాణం చేపట్టవలసినదిగా మరియు డివిజన్ ప్రజలు బట్టలు ఉతికేందుకు ఉపయోగపడే విధంగా దోభిఖానా నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదన చేసియున్నారు. అందుపై కౌన్సిల్ వారు తీర్మానము నెం.365, ది.13-11-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

అందుపై సమర్పించునది ఏమనగా సి.కె. రెడ్డి రోడ్డులో గల ఏలూరు లాకుల సెంటర్ నందు పార్కు అభివృద్ధి చేయుటకుగాను ఫెన్సింగ్ మరియు వాటర్ సప్లయ్ ఏర్పాటు చేయవలసియున్నది. కావున యింజనీరింగ్ విభాగం వారు ఫెన్సింగ్ మరియు బోరు ఏర్పాటు చేసిన పిమ్మట పార్కులో గ్రీనరీ అభివృద్ధి చేయబడునని తెలియజేయడమైనది.

ఆ ప్రకారము రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.H1-103125/2015)

212/788- శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48 వడివిజన్ కార్పోరేటరు గారు ఒకప్పుడు సందర్శకులతో కళకళలాడుతుండే నగరపార్కులు రాజీవ్‌గాంధి పార్కు, డా కె ఎల్ రావు పార్కు, రాఘవయ్య పార్కు, అల్లూరిసీతారామరాజు పార్కు నేడు ఆహ్లాద విహీనంగా సందర్శకులను నిరాశకు గురి చేస్తూ వున్నాయని ప్రస్తుతం నగరపరిధిలో వున్న ఉద్యానవనములు దేనికీ పనికి రాకుండా ఆహ్లాదం పంచలేని స్థితిలో వున్నాయని సందర్శకులనుండి టిక్కెట్లరూపంలో ఆదాయం వసూలు చేస్తున్నామేగాని పార్కుల అభివృద్ధి విషయములో నగరపాలక సంస్థ ఏ మాత్రము దృష్టి సారించడం లేదని కనుక తక్షణమే ఈ పార్కులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదన చేసియున్నారు అందుపై కౌన్సిలు వారు తీర్మానం నెం.367 ది 13-11-2014 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు

అందుపై సమర్పించునది ఏమనగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధి పార్కు, డా కె.ఎల్. రావు పార్కు, టి.వి. రాఘవయ్య పార్కు మాత్రమే నిర్వహించబడుచున్నవి ఒక్కొక్క పార్కు యొక్క ప్రవేశరుసుము పెద్దలకు ఒక్కరికి రు.10/-లు పిల్లలకు ఒక్కరికి రు.5/- మాత్రమే వసూలు చేయుట జరుగుచున్నది. కాగా ఆయా పార్కులను అభివృద్ధి చేయుటకు గాను గతములో దిగువ పేర్కొన్న విధముగా ఆసక్తి వ్యక్తీకరణ(E.O.I) కొరకు టెండర్లు పిలువగా దిగువ పేర్కొన్న ఆటపరికరములు వారి స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసి వారే నిర్వహించుచూ నగరపాలక సంస్థకు లీజు మొత్తము చెల్లించుటకు కొందరు పెట్టుబడిదారులు ముందుకు వచ్చియున్నారు

| క్రమ సంఖ్య | పార్కుపేరు | ప్రతిపాదిత ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్ |
|---|---|---|
| 1) | రాజీవ్‌గాంధి పార్కు | రోబో స్లైడర్, మల్టీ స్వింగ్, క్లైంబింగ్ వాల్, స్ప్రింగ్ రైడర్, జెయింట్ వీల్, మెషిన్ ట్రీ, కొలంబస్ , ఫ్లేషెన్ మరియు స్కేటింగ్ రింక్ రిపేర్లు మరియు నిర్వహణ మొదలగునవి ఓపెన్ స్పేస్ నందు మరియూ రాజీవ్‌గాంధిపార్కులో గల రూములలో వివిధ ఆటపరికరములు అనగా మెర్రీ గోరౌండ్, రేసింగ్ కార్ రైడ్, వీడియో గేమ్స్, బైక్ రైడ్, కార్ రేస్, బాస్కెట్‌బాల్, హెలికాప్టర్,బోట్ తదితర ఆటలు వరియు పిల్లలకు వివిధ రకాలైన కంప్యూటర్ గేమ్స్‌ను ఏర్పాటు చేయుట |

| | | |
|---|---|---|
| 2) | డా. కె.ఎల్. రావు పార్కు | బోటింగ్ ఛానెల్ , ప్లేపెన్ రిపేర్లు మరియు నిర్వహణ |
| 3) | టి. వి రాఘవయ్య & డా .బి.ఆర్. అంబేద్కర్ పార్కు | మిని జెయింట్ వీల్ మరియు డా అంబేద్కర్ పార్కులో గల కోట నందు వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్ ఏర్పాటు మరియు ప్లేపెన్ రిపేర్లు నిర్వహణ |

కాగా పై పార్కులలో ప్రజలకు ఆహ్లాదమును, ఉత్సాహమును యిచ్చు నిమిత్తము మరియు నగర పాలక సంస్థకు ఆర్థికభారము లేకుండా రాబడి వచ్చు విధముగా పెట్టుబడిదారులు వారి స్వంత ఖర్చులతో ఆయా ప్లే ఐటమ్స్‌ను ఆయా పార్కులలో ఏర్పాటు చేసి నగరపాలక సంస్థకు లీజు చెల్లించు నిమిత్తం ఆసక్తి వ్యక్తీకరణ కై టెండర్లు పిలిచి ప్రతిపాదనలు స్థాయీ సంఘం వారి ముందుంచగా స్థాయీ సంఘం వారి తీర్మానం No.1398,1399,1400,01401,1402 & 1403 ది.5-9-2013న ‘‘ఫండ్స్ సేకరించుటకుగాను వి సి ఉడా వైస్ ఛైర్మన్ ఉడా మరియు సంబంధిత ఎం.ఎల్.ఎ మరియు ఎం.పి.లను కోరవలసినదిగా’’ తీర్మానించియున్నారు. అందుపై ఉడా వైస్ ఛైర్మన్ గారిని లేఖ నెం.Rc.H1.120509/13 dt.16-09-2013 ద్వారా Rs.50,00,000/-లు కేటాయించవలసినదిగా కోరడమైనది కాని వారినుండి ఎటువంటి సమాధానము వచ్చియుండలేదు (యిటీవల ఉడా రద్దయినది) కావున ఆయా పార్కుల అభివృద్ధికి నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ ద్వారా కృషి జరిగినప్పటికీ నిధుల లేమి వలన కార్యరూపం దాల్చియుండలేదని తెలియచేయుచూ రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.H1-103124/2015)

213/789- సూ చి క: CR No. 352, dt. 15.11.14.

**శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు కార్పోరేటరుగారి ప్రతిపాదన:**

59వ డివిజను కండ్రికనందు సుమారు 20 సంవత్సరముల క్రితం కరకట్టల వెంబడి నివశిస్తున్న వారికిపునరావాసంకల్పించుటకు NSC బోస్‌నగర్‌అను కాలనీని నిర్మించినారు. కాలక్రమంలో ఇవి శిధిలావస్థకు చేరుకొని నివాసయోగ్యంగా లేవు. వీటిని మరమ్మత్తుల నిమిత్తం హౌసింగ్ కార్పోరేషన్ నుండి రూ.19,500/- గవర్నమెంటువారు శాంక్షను ఇచ్చియున్నారు. కాని ఎన్నికలు ఉన్నందున అది నిలిచిపోయినవి. కాని ఎన్నికలు అయిన తరువాత కూడా ఇవి లబ్దిదారులకు చేరలేదు. కావున దీనిని మన కౌన్సిల్‌నందు తీర్మానించి గవర్నమెంటు వారికి పంపి లబ్దిదారులకు తగు న్యాయం చేయవలసినదిగా కోరుచున్నాను.

పై ప్రతిపాదనపై కౌన్సిలువారు పై సూచికలోని తీర్మానం ననుసరించి ‘ఆఫీసువారి రిమార్కులు కోరియున్నారు’.

**ఆపీసు రిమార్కులు:**

NSC Bose నగర్ కాలనీ నందు గృహములు హౌసింగ్ కార్పోరేషను వారు నిర్మించియున్నారు. ఇందుపై కృష్ణాజిల్లా హౌసింగ్ కార్పోరేషన్ వారిని సంప్రదించగా వారి సమాచారము మేరకు ఆంధ్ర ప్రదేశ్‌ప్రభుత్వము వారు NSC బోస్‌నగర్‌లో శిధిలావస్థలోని మరియు దెబ్బతిన్న గృహములకు రిపేరు చేయు నిమిత్తము 2393 గృహములకు, గృహము ఒక్కంటికి రూ. 19,500/- మరియు 63 గృహములకు, గృహము ఒక్కంటికి రూ.4500/- చొప్పున ఒక ప్రత్యేకమైన కేసు క్రింద పరిగణిస్తూ అనుమతులు ఇచ్చియున్నారని, అదేవిధముగా విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ డిపార్టుమెంటు మరియు కృష్ణా జిల్లా హౌసింగు కార్పోరేషను నుండి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటుచేసివారియొక్క ధృవీకరణ మేరకు ఆ మొత్తములను లబ్దిదారులకు అదనపు లోను క్రింద మంజూరు చేసి పనిపూర్తి చేసుకున్న వారికి ఏకమొత్తంలో సొమ్ము చెల్లించి ఫోటో తీసుకొనవలసినదిగా మార్గదర్శకాలను జారీచేసియున్నారని తెలియచేసి యున్నారు.

ది. 28-01-2014 నాటి హౌసింగ్ కార్పోరేషనువారి లేఖ ననుసరించి నగరపాలక సంస్థ తరపున ముగ్గురుచే ఏర్పాటు చేయబోవు కమిటీలో మెంబరుగా వుండుటకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హౌసింగ్ వారిని ది.05-02-2014న నామినేట్ చేయుట జరిగినది. తదుపరి హౌసింగ్ కార్పోరేషను నుండి ఏ విధమైన సమాచారము నగరపాలక సంస్థకు వచ్చి యుండలేదు.

కావున పై సమాచారమును కౌన్సిలువారికి తెలుపుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E12- 115817/08)

214/790- సర్కిల్-2 విజయవాడ నగరపాలక సంస్థ 58వ డివిజన్ నందు గల ఉడా కాలనీ నందు క్రొత్తగా నిర్మించిన రిజర్వాయర్‌నకు నీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ పైపు లైన్లు వేయుట కొరకు ఉడా నిధుల నుండి రూ.160.00 లక్షలు మంజూరు చేయబడినది. కావున నీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ పైపు లైను HDPE పైపులతో వేయుటకుగాను వి.జి.టి.మ్. ఉడా నిధులు 2013-14 నందు రూ.160.00 లక్షలు కేటాయించినారు. పై తెలిపిన పని నిమిత్తము పైపు లైన్‌లు వేయుటకు ఈ క్రిందివ అంచనా విలువ తయారుచేసి ఆమోదము కొరకు వుంచడమైనది.

| వరుస నెం. | పని పేరు | అంచనా మొత్తం రూ.లక్షలలో |
|---|---|---|
| 1 | ఉడా కాలనీ నందు క్రొత్తగా నిర్మించిన రిజర్వాయర్‌నకు నీటి సరఫరా డిస్ట్రిబ్యూషన్ పైపు లైను వేయుట. | 160.00 |

కావున ఈ అంచనా మొత్తమును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.E11-104342/2015)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.09-02-2015 సోమవారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

215/791- విజయవాడ నగరపాలక సంస్థ ఆర్ధిక పరిపుష్టి చేయుటకు గాను నగరములోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, నివాస, నివాసేతర భవనముల స్థితిగతులను పరిశీలించుటకుగాను మరియు ప్రజల సౌకర్యార్ధము కాంప్రెన్సివ్ రెవిన్యూ సర్వే నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెస్ వారి ఆధ్వర్యంలో "e గవర్నెస్ మాడ్యూల్ డేటా" తయారు చేయవలసి ఉన్నది. ఈ విధముగా కాంప్రెన్సివ్ సర్వే చేయుట వలన ఆస్థిపన్ను వాడుకములో తేడాలు మరియు నేలపన్ను విధింపులో తేడాలు ఉన్నా వాటిని సవరణ చేయుటకు మరియు నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు అనధికారముగా వినియోగించుచున్ననూ మరియు యితర పన్నులు అనగా ట్రేడ్ లైసెన్స్, ఎడ్వర్‌టయిజ్‌మెంటు ఫీజులు మొదలైన వాటిని క్రమబద్ధీకరణ చేయుటకు మరియు ఈ విధముగా క్రమబద్ధీకరణ చేసిన యెడల రెవిన్యూ అధిక మొత్తములో వచ్చుటకు అవకాశము ఉన్నందున నగరములో కాంప్రెన్సివ్ రెవిన్యూ సర్వేను నిర్వహించుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ ఉన్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C6-105263/2015)

216/792- గౌరవనీయులైన 27వ డివిజన్ కార్పోరేటర్ గారు శ్రీ షేక్ అబీబుల్లా గారి ప్రతిపాదన నందు బొబ్బూరి కమ్యూనిటీ హాలు నందు గర్భిణీ స్త్రీలకు నడుపుచున్న ప్రసూతి ఆసుపత్రితో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా యితర వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రజావైద్యశాల మరియు మంచాలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినారు. అందుపై ది.14-11-2014 తేదీ గల కౌన్సిల్ తీర్మానము నెం.476 నందు ఆఫీసు రిమార్కులు కోరినారు.

ఇందుపై సమర్పించునది ఏమనగా అర్బన్‌హెల్త్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సేవలతో పాటు అనేక రకముల వ్యాధులకు జ్వరాలు బి.పి., మధుమేహం వంటి జబ్బులకు వైద్యం జరుగుచున్నది. మరియు పై ఆసుపత్రికి '2' కిలోమీటర్ల దూరంలో అనగా 29వ డివిజన్ లేబర్ కాలనీలో రామరాజ్యనగర్ మెటర్నిటీ హోమ్‌లో వైద్య పరీక్షలు మరియు సాధారణ కాన్పులు చేయబడుచున్నవి. అంతేకాకుండా భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రాజెక్టు అమలు జరుగనున్నది. యిప్పటికే ఈ ప్రాజెక్టు పర్యవేక్షించుటకు ఒక పర్యవేక్షణాధికారిని నియమించుట జరిగింది.

నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రాజెక్టు ద్వారా అదనముగా వైద్యులు, సిబ్బంది మరియు సామగ్రి, మందులు అందుబాటులోకి వస్తాయి.

పై విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(F1-142674/2014)

217/793- గౌరవనీయులైన 41 వడివిజన్ కార్పోరేటరు శ్రీమతి పైడిమాల సుభాషిణి గారి ప్రతిపాదన యందు బాప్టిస్టుపాలెం నగరపాలక సంస్థ స్కూలు వద్ద ఉన్న కాళీబిల్డింగునందు అర్బన్ హెల్త్ సెంటరు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినారు. ది.15-11-2014 వ తేది గల కౌన్సిల్ వారి తీర్మాణము నెం.364 నందు ఆఫీసు రిమార్కులు కోరబడినవి.

అందుపై సమర్పించునది ఏమనగా భారత ప్రభుత్వం నిర్ధేశముల ప్రకారం ప్రతి 50,000 జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటరు ఉండాలి 41, 48, 50 డివిజన్ల జనాభా 46,000 గా ఉన్నది. కావున పై '3' డివిజన్లకు ఖుద్దూష్ నగర్‌లో ఒక అర్బన్ హెల్త్ సెంటర్ ఉన్నది. దూర పరంగా ఖుద్దూష్ నగర్ నుండి బాపిస్టు పాలెం సుమారుగా ఒక కిలోమీటరు దూరంలో ఉన్నది.

ప్రస్తుతం ఖుద్దూష్ నగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసరు, ఎ.యన్.యం లు పనిచేయుచున్నారు 41 వడివిజన్ ప్రజలకు అన్ని వ్యాధులపై వైద్యసేవలు అందించుచున్నారు. తరచూ మెడికల్ క్యాంపులు నిర్వహించుచున్నారు.

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ అర్బన్‌హెల్త్ విషన్ ప్రాజెక్టు ద్వారా అదనముగా వైద్యులు, సిబ్బంది మరియు సామగ్రి, మందులు అందుబాటులోకి వస్తాయి. నేషనల్ అర్బన్‌హెల్త్ మిషన్ ప్రాజెక్టులో ఇప్పటికే ఒక ప్రాజెక్టు పర్యవేక్షణాధికారిని నియమించుట జరిగినది.

పై విషయమును కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.F1-142674/2014)

218/794- గౌరవనీయులైన 48వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల గారు కౌన్సిల్ నందు 48, 41, 50 డివిజన్లకు ఒకటే ఆరోగ్య కేంద్రము వున్నదనీ, అందులో ల్యాబ్ సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదన చేసినారు. ది.13-11-2014 న గల C.R.No.392 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరినారు.

అందుపై సమర్పించునది ఏమనగా ప్రస్తుతం Khuddusnagar UHC లో మెడికల్ ఆఫీసరు, ANM 48వ డివిజన్ ప్రజలకు అన్ని వ్యాధులపై వైద్యసేవలు అందించుచున్నారు. తరచూ మెడికల్ క్యాంపులు నిర్వహించుట జరుగుచున్నది.

గవర్నమెంటు ఆఫ్ యిండియా ప్రవేశపెట్టిన NUHM Project లో భాగంగా అతి త్వరలో ప్రతి UHC లో యిద్దరు డాక్టర్లు, పదివేల జనాభాకు ఒక ANM, 3 వేల జనాభాకు ఒక ఆషా, రక్తపరీక్షలు చేయుటకు ఒక LT ను త్వరలో నియమించబడును. ప్రతినెలా ఒక లక్ష రూపాయల ఖరీదు గల మందులు ప్రతి UHC కు యివ్వడం జరుగుతుంది. వీటిని పర్యవేక్షించుటకు యిప్పటికే ఒక ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌ను నియమించుట జరిగినది.

కావున పై విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(F1-142674/2014)

219/795- గౌరవనీయులైన 37వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి గాదె ఆదిలక్ష్మి గారు విజయవాడ నగరములోని ప్రతి ఎలక్షన్ డివిజన్‌లోను ఒక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ నందు ప్రతిపాదన పెట్టియున్నారు. అందుపై తీర్మానము నెం.309, తేది: 13-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరినారు.

గవర్నమెంటు ఆఫ్ యిండియా ద్వారా త్వరలో NUHM Project రాబోతున్నది. దాని క్రింద ప్రతి 50,000 జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటరు ఉండాలని ప్రతిపాదించబడినది. దానికి సంబంధించిన ఉత్తర్వులు అందటము జరిగినది.

కావున పై విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(F1-142674/2014)

220/796- కౌన్సిల్ తీర్మానము నెం.383, తేది.13-11-2014ను చదవడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ డివిజన్ కార్పోరేటర్ తమ ప్రతిపాదన నందు విజయవాడ నగరములోని చిరు మరియు వీధి వ్యాపారములను డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజుల నుండి మినహాయించి గుర్తింపుకార్డులు మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.
అందుపై కౌన్సిల్ తీర్మానము నెం.383, తేది. 13-11-2014 ఆఫీసువారి రిమార్కులు కోరియున్నారు.

అందుపై తెలియజేయునది ఏమనగా కౌన్సిల్ తీర్మానము నెం.452, తేది.14-11-2014 ప్రకారం డిప్యూటీ మేయర్ చైర్మన్‌గా అందరు ఫ్లోర్ లీడర్లు, సి.యం.ఓ.హెచ్., ముగ్గురు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు ఒక కమిటీ ఏర్పాటు చేయడమైనది. సదరు కమిటీ డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌పై సమగ్రముగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వవలసియున్నది. సదరు కమిటి నివేదిక అందిన పిదప పరిశీలించి కమిటివారు సూచించిన విధముగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌పై తదుపరి చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.
(Rc.F9-147897/2014)

221/797- విజయవాడ నగరపాలక సంస్థ 47వ డివిజన్ కార్పోరేటరు గారు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమైన స్కూలుగా పేరొందిన AKTPM స్కూలులో ఈ రోజున అనేక సమస్యలు ఉన్నాయి. AKTPM స్కూలు విద్యార్థులకు క్లాస్ రూమ్‌లు చాలకపోవటం, ఖాళీ స్థలంలో జిమ్ నిర్మాణం సగంలో ఆగిపోయినది. అలాగే దాతలు కేవలం విద్య కోసం దానం చేసిన స్థలాన్ని జిమ్‌కి గానీ, కార్పోరేషన్ ఆఫీసులకుగానీ వినియోగించకుండా, మొత్తాన్ని AKTPM స్కూల్‌కే కేటాయించాలని, ఆ స్కూలు ఆవరణలో ఉన్న సర్కిల్-2 ఆఫీసును తాడంకి వారి వీధిలోని కార్పోరేషన్ స్థలంలోనికి మార్చవలసినదిగా ప్రతిపాదించగా ది.14-11-2014 న కౌన్సిల్ వారి తీర్మానము నెం.180/480 నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

అందుపై జిమ్ నిర్మాణమును సి.డి.పి. నిధులతో చేపట్టి శ్లాబు వరకు నిర్మాణము జరిగినది. తదుపరి పనిని రూ.3.30 లక్షలతో పూర్తి చేయుటకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు వర్కు ఆర్డరు జారీ చేయడమైనది. మూడు మాసములలో ఆ పనిని పూర్తి చేసి కార్పోరేషన్‌కు అప్పగించవలసినదిగా కాంట్రాక్టరుకు ఆదేశములు జారీ చేయడమైనది. జిమ్‌కి సంబంధించిన సామాగ్రిని పొందుపరచియుండలేదు. సదరు విషయము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.EE-II/C.R.No.180/480)

222/798- విజయవాడ నగరపాలక సంస్థ 48వ డివిజన్ కార్పోరేటరుగారు విజయవాడ నగర పరిధిలో గల సి.కె.రోడ్డులో ఉన్నటువంటి బాబూ జగజ్జీవనరామ్ ఉద్యానవనానికి కేటాయించబడిన స్థలం నిరుపయోగంగా పడి వుంది. 48, 41 డివిజన్ వాసులకు ఆ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంత ప్రజలకు మేలు చేసిన వారం అవుతాము. ఈ ప్రాంత ప్రజలు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు నందు వాకింగ్ చేయుట వలన పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున ఈ ఉద్యానవనమును సందరీకరణ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించగా ది.12-11-2014 న కౌన్సిల్ వారు తీర్మానము నెం.71/371 నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

అందుపై వాకింగ్ ట్రాక్ నిర్మాణము మీసాల రాజారావు బ్రిడ్జి ఏలూరులాకులు వరకు వాకింగ్ ట్రాక్ నిర్మాణమునకు అంచనాలు రూపొందించగా రూ.4.80 లక్షలు ఖర్చు అగును. సదరు విషయము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.EE-II/C.R.No.71/371)

223/799- విజయవాడ నగరపాలక సంస్థ 59వ డివిజన్ కార్పోరేటరు గారు విజయవాడ నగర కూడలిగా ఉన్న "ఏలూరు లాకులు" సెంటరు నందు "శ్రీ లక్కిరెడ్డి బాలిరెడ్డి" గారి సహాయముతో భారత రాష్ట్రపతిగా సేవలందించిన మన తెలుగు తేజం "శ్రీ నీలం సంజీవ రెడ్డి" గారి విగ్రహం కార్పోరేషన్ వారు ఏర్పాటు చేసి దీనికి "నీలం సంజీవ రెడ్డి సర్కిల్" గా నామకరణం చేసినారు. కానీ సరైన నిర్వహణ లేకపోవుట వలన కళావిహీనంగా తయారు అయినది. కావున దీనిని శుభ్రపరచి అందముగా తీర్చిదిద్దవలసిందిగా కోరుచున్నారు. మరియు అందరికీ తెలిపే విధముగా సర్కిల్ నందు "నీలం సంజీవరెడ్డి" సర్కిల్ అను బోర్డును ఏర్పాటు కోరుతూ ప్రతిపాదించగా ది.12-11-2014 న కౌన్సిల్ వారి తీర్మానము నెం.51/351 నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

అందుపై శ్రీ నీలం సంజీవ రెడ్డి విగ్రహం చుట్టుప్రక్కల రంగులు వేసి అధునీకరించుట జరిగినది. సదరు విషయము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.EE-II/C.R.No.51/351)

224/800- కౌన్సిల్ వారి తీర్మానము నెం.316, ది.13-11-2014 ను చదవడమైనది. 36వ డివిజను కార్పోరేటర్ శ్రీమతి షేక్ బీజాన్‌బీ గారు తమ ప్రతిపాదన నందు 36వ డివిజను ఆరు పంపుల బావి వద్ద గతంలో మలేరియా పరీక్షా కేంద్రం ఉండెడిది. కాలక్రమంలో దానిని తీసివేసినారు. పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉన్న ఈ డివిజన్‌లో స్థానికుల యిబ్బందుల దృష్ట్యా అదే ప్రదేశంలో శాశ్వత మలేరియా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.316, తేది: 13-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా నగరంలో ఏ ప్రదేశంలోనైనా మలేరియా కేంద్రాన్ని ఏర్పాటు చేయవలెనన్న అందుకు డిస్ట్రిక్టు మెడికల్ హెల్త్ ఆఫీసరు వారి అనుమతి అవసరం. అందుకొరకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుట జరుగుచున్నది. వారి అనుమతి పొందిన తరువాత మలేరియా కేంద్రం ఏర్పాటు చేయుటకు తదుపరి చర్యలు తీసుకొనబడునని కౌన్సిల్ వారికి తెలియచేయడమైనది.
(Rc.F4-103035/2015)

225/801- ప్రభుత్వమువారు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.223, ఫైనాన్స్ (పెచ్.ఆర్.ఎమ్-VI) డిపార్టుమెంటు, తేది: 15-12-2014 నందు ది.25-5-1998కు పూర్వము పదవీ విరమణ చేసి మరియు సదరు తేదీ నాటికి జీవించియున్న అందరు పింఛనుదారుల యొక్క పింఛను గతములో పదవీ విరమణ చేసిన తేదీకి ముందు 10 నెలల సగటు వేతనముపై నిర్ణయించు పద్ధతిని సవరిస్తూ ఉద్యోగి పదవీవిరమణ చేసిన తేదీ నాటికి మూలవేతనముపై పింఛను సవరించి, సదరు పింఛను సవరింపు కారణముగా చెల్లించవలసిన బకాయిలను 3 వాయిదాలలో అనగా 1/3 వంతు బకాయి మొత్తమును మొదటి వాయిదాగా 2015-16 ఆర్థిక సంవత్సరములోని మొదటి త్రైమాసికములోను (ఏప్రియల్ 2015 నుండి జూన్ 2015 లోపు), రెండవ వాయిదాగా 1/3 వంతు బకాయి మొత్తమును 2015-16 సంవత్సరములోను (అక్టోబరు, 2015 నుండి డిసెంబరు 2015 లోపు) మరియు మూడవ వాయిదాగా 1/3 వంతు బకాయి మొత్తమును 2016-17 సంవత్సరములోని 3వ త్రైమాసికములో (అక్టోబరు, 2016 నుండి డిసెంబరు 2016 లోపు) చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినారు.

కావున, సదరు జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము మరియు విజయవాడ నగరపాలక సంస్థలో ది.22-5-1998 కు పూర్వము పదవీ విరమణ చేసి మరియు సదరు తేదీ నాటికి జీవించియున్న పింఛనుదారులకు సదయ ఉత్తర్వులను అమలుపరచుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు ప్రియాంబులను చదవడమైనది.(Rc.C11-101493/2015)

226/802- శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ డివిజన్ కార్పోరేటరు గారు విజయవాడ నగరములో ప్రముఖ కూడలి అయిన ఎలూరు లాకులు సెంటరునందు శ్రీ నీలం సంజీవరెడ్డి గారి విగ్రహం ఏర్పాటుచేసినారు కాని సరైన నిర్వహణ లేక కళా విహీనంగా తయారైనదని పేర్కొనుచూ దీనిని శుభ్రపరిచి అందముగా తీర్చిదిద్ద వలసినదిగాను మరియు సర్కిల్ ముందు నీలం సంజీవరెడ్డి సర్కిల్ అను బోర్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేసియున్నారు అందుపై కౌన్సిలు వారు తీర్మానము నెం.351 ది.13-11-14 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు

అందుపై సమర్పించునది ఏమనగా శ్రీ నీలం సంజీవరెడ్డి గారి విగ్రహం దగ్గర గల ఖాళీ స్థలము నందు ఉద్యానవన విభాగము ద్వారా గ్రీనరీ అభివృద్ధి చేసి అందముగా తీర్చిదిద్దడమైనదని తెలియచేయడమైనది. కావున సదరు విషయమును తెలియచేయుచూ రిమార్కులతో వ్రాసిన ప్రియాంబులు కౌన్సిలు వారి ముందుంచడమైనది

(Rc.H1-103121/2015)

227/803- శ్రీమతి షేక్ బీ జాన్ బీ, 36వ డివిజను కార్పోరేటరు గారు నైజాంపేట సెంటర్‌లో మసీదు ఎదురుగా అవుట్‌ఫాల్ డ్రైయిన్ ప్రక్కన గల ఖాళీ స్థలములో గతములో స్థానికులు షుమారు 20 వరకు బడ్డీకొట్లు పెట్టుకొని జీవనము సాగించేవారు. వాటిని గతములో తొలగించారు. ప్రస్తుతము ఖాళీగా ఉన్న ఆ స్థలము ఆక్రమణలకు గురిఅవుతోంది. కావున ఆ ఖాళీ స్థలములో విజయవాడ నగరపాలక సంస్థ వారు స్థానికుల భాగస్వామ్యముతో కొట్లు నిర్మిస్తే వి.యం.సి.వారికి ఆదాయము రావడముతో పాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది అని ప్రతిపాదించిన మేరకు కౌన్సిలు వారు నెం: 321, ది.13-11-2014లో ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు.

అందుపై సదరు స్థలమును పరిశీలించగా మసీదుకు ఎదురుగా అవుట్‌ఫాల్ డ్రైయిన్‌ఫాల్‌కు ఆనుకొని ప్రస్తుతము ఉన్న సిమెంటు రోడ్డునకు మధ్య 20'-0" వెడల్పున 100'-0" పొడవున ఖాళీగా ఉన్న స్థలము నందు ప్రస్తుతము పుష్‌కార్ట్స్ (తోపుడుబళ్ళు) పెట్టుకొని వ్యాపారము చేయుచున్నారు. సదరు స్థలమునకు ఆనుకొని ఉన్న రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారము 60'-0" వెడల్పు యున్నది. ప్రస్తుతము గ్రౌండు పై 60'-0" వెడల్పుగా యున్నది. సదరు స్థలము నందు తాత్కాలిక షాపులు నిర్మాణము చేయుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియపరచుచూ సదరు విషయమును కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-160642/2014)

228/804- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతములలో నివసించుచున్న ఆక్రమదారులను తొలగించి, ప్రత్యామ్నాయముగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకము క్రింద జక్కంపూడిలో నిర్మించిన గృహ సముదాయములో ప్లాట్లను కేటాయించడమైనది.

సదరు ఇళ్లలో నివశించుచున్న వేరు వేరు మతాలవారు / సంఘాల వారు ప్రార్ధనలు చేసుకొనుటకు స్థలములు కేటాయించవలసినదిగా కోరుచున్నారు. అయితే జక్కంపూడి లేఅవుట్ నందు చర్చి (480 చ.గ.లు), గుడి (416 చ.గ.లు), మాస్క్ (444 చ.గ.లు)లకు వేరు వేరు చోట్ల స్థలములు స్కెచ్‌లో చూపిన విధముగా గుర్తించబడి యున్నవి. ప్రార్ధనా మందిరము, గుడి, మాస్క్‌ల కొరకు వేరు వేరు సంఘాలవారికి స్థలములు కేటాయించుటకు ఉన్న ఇబ్బందుల దృష్ట్యా, సదరు స్థలములను విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధీనములోనే ఉంచుకొని సదరు కాలనీలోని నివాసుల అభీష్టము మేరకు వారి వారి మతాల వారి ఖర్చులతోనే నియమ నిబంధనల ప్రకారము చర్చి, గుడి మరియు మాస్క్‌లను నిర్మించుకొని ఎటువంటి వివాదము లేకుండా వారే నిర్వహించుకొనే విధముగా అనుమతించిన యెడల సదరు కాలనీలో నివసించు వారికి ఆధ్యాత్మిక కార్యక్రమములకు ఉపయోగపడును.

కావున జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. ఇళ్ల సముదాయములో చర్చి, గుడి మరియు మాస్క్‌ల నిమిత్తము గుర్తించబడిన పైన తెలిపిన స్థలములు నగరపాలక సంస్థ ఆధీనములోనే ఉంచుకొని ఆయా మతముల వారు సమిష్టిగా చర్చి, గుడి మరియు మాస్క్‌లను నిర్మించుకొని నిర్వహించుకొనుటకు అనుమతించు వాటిపై కౌన్సిలు వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.జి7-155139/2009)

229/805- గౌరవనీయులైన శ్రీమతి కోసూరు శైలజ, 20వ డివిజను కార్పోరేటరు గారు తమ ప్రతిపాదనలో ఏలూరు రోడ్డు రద్దీగా ఉండి ప్రయాణీకులు నానా కష్టాలు పడుచున్నందున విజయ డైరీ పార్లర్ నుండి బి.ఆర్.టి.యస్.రోడ్డు వరకు సాంబమూర్తి రోడ్డుకు సమాంతరముగా రోడ్డు వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదించగా కౌన్సిలు వారు తమ తీర్మానము నెంబరు: 278, ది.07-08-2014లో ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియచేయునది గతములో విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ఓ.డి.ఏ. స్కీము కింద విజయ డైరీ పార్లర్ నుండి బి.ఆర్.టి.యస్.రోడ్డు వరకు 30'-0" వెడల్పు గల సిమెంటు రోడ్డు వేసియున్నారు. సదరు సి.సి.రోడ్డునకు ఉత్తరము వైపున కాలువ గట్టు మీద షుమారు 2000 (రెండు వేల) కుటుంబాల వారు ఆక్రమణ చేసి నివాసము ఉంటున్నారు. సి.సి.రోడ్డునకు దక్షిణము వైపున ప్రయివేటు స్థలములలో పక్కా భవనములు నిర్మాణము చేసియున్నవి. సదరు రోడ్డును 60'-0" వెడల్పు రోడ్డు వేయవలెనన్న కాలువ గట్టు మీద ఉన్న ఆక్రమణలు తొలగించి పునరావాసం కల్పించవలసి యున్నది మరియు దక్షిణము వైపున అవసరమైన మేరకు ప్రయివేటు స్థలములు సేకరించవలసి యున్నది. అయితే ప్రస్తుతము కృష్ణానది మరియు బుడమేరు కాలువల ఆక్రమణదారులు తొలగింపునకు వారి పునరావాసానికి ప్రాధాన్యత ఇవ్వబడుచున్నది.

పైన తెలిపిన ఆఫీసు రిమార్కుల ప్రకారము ఈ అంశములపై తదుపరి నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందుంచబడిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.జి1-40639/2014)

230/806- శ్రీ గుండారపు హరిబాబు, టి.డి.పి.ఫ్లోర్ లీడరు, 26వ డివిజను కార్పోరేటరు గారు భవానీపురం లారీస్టాండు ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు ఏ విధమైనటువంటి ఆదాయము లేనందున మరియు లారీలు నిలుపుట లేనందున సదరు స్థలములో ఒక మల్టీపర్పస్ నిర్మాణము (బహుళ అంతస్తుల) వాణిజ్య సముదాయ నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించగా కౌన్సిలు తీర్మానము నెం:415, ది.13-11-2014న ఆమెదించడమైనది.

అందుపై సదరు స్థలమును పరిశీలించగా ప్రస్తుతము ఖాళీగా వున్నది. సదరు స్థలము యందు పూర్వము లారీస్టాండుగా ఉపయోగించినారు. సదరు స్థల విస్తీర్ణము మొత్తము ఎ.3.76 సెంట్లు. సదరు విజయవాడ నగరపాలక సంస్థ వారి స్థలము మాస్టరు ప్లాను ప్రకారము ల్యాండు యొక్క ఉపయోగము కమర్షియల్‌గా ఉన్నది. సదరు స్థలమునకు దక్షిణము వైపున నేషనల్ హైవే రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారము 200'-0" వెడల్పు రోడ్డుగా ఉన్నది. సదరు స్థలము బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయ నిర్మాణమునకు అనుకూలముగా ఉన్నందున సదరు నిర్మాణమును చేపట్టుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియపరచుచూ సదరు విషయమును కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.జి1-160643/2014)

231/807- ది.14-11-2014న గల కౌన్సిల్ వారి తీర్మానము నెం.509 నందు తీర్మానించిన విధముగా గౌరవ విజయవాడ సబ్ రిజిష్ట్రార్, పటమట వారు జారీచేసిన ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారము నగరపాలక సంస్థ వారు విక్రయించదలచిన లబ్బీపేట బృందావన అపార్ట్‌మెంట్స్ నందలి 15 ఫ్లాట్‌ల యొక్క విలువ ఒక్కొక్క చదరపు గజమునకు రూ.33,000లు మరియు భవన నిర్మాణము విలువ ఒక్కొక్క చదరపు అడుగునకు రూ.2,500లు చొప్పున నిర్ధారించబడినవి. కౌన్సిల్ వారు పై తెల్పిన తీర్మానము చేసిన నాటి నుండి ప్రస్తుత సబ్ రిజిష్ట్రార్ మార్కెట్ విలువలలో ఎటువంటి మార్పు జరిగియుండలేదు.

కావున, ది.10-11-2014న కౌన్సిల్ వారికి సమర్పించిన ప్రియాంబులు నందు సదరు ఫ్లాట్‌లు విక్రయించినట్లయితే వచ్చు ఆదాయము (సుమారు రూ.11 కోట్లు) మరియు ప్రస్తుత సబ్ రిజిష్ట్రార్ మార్కెట్ విలువలతో పోల్చగా, ఆసించిన ఆదాయములో వచ్చు మార్పు ఏమియు లేనందున, హైదారాబాద్ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షన్ 148 (3) ననుసరించి ఏదైనా ఆస్థిని విక్రయించవలెనన్న ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము చేయవలసియున్నందున సదరు లబ్బీపేట బృందావన్ కాలనీలో గల 15 అపార్టుమెంట్

ప్లాట్స్‌ను టెండరు-కం-బహిరంగ వేలము పద్ధతి ద్వారా విక్రయించుటకుగాను ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు తగు నిర్ణయము తీసుకొనుటకుగాను ప్రతిపాదించుచున్న ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.N5-44842/2005)

232/808- కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదారాబాదు వారు విజయవాడ నగరపాలక సంస్థకు 2010-2011 సంవత్సరమునకు రూ.791.39 లక్షలకు Roc.No.6267/CDMA/ 13th FC/ADPH1/2010, Dt.20-11-2010 ద్వారా మంజూరు చేసియున్నారు. సదరు మొత్తమునకు సంబందించి, వార్షిక అభివృద్ధి ప్రణాళిక [Annual Development Plan (ADP)] Proceedings No.6267/13th FC/2010-11/H1/42, Dt.24-03-2011 ద్వారా రూ.400.00 లక్షలకు మంజూరు చేసియున్నారు. తదుపరి 2010-2011 సంవత్సరమునకు సంబందించి, రూ.787.51 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థకు జమ చేసియున్నారు.

రూ.400.00 లక్షలకు పనులు చేపట్టగా, ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా రూ.419.74 లక్షలు ఆదా అగుచున్నవి.

| Allocated amount for 2010-11 Rs. in Lakhs | Total Sanctioned amount as per ADP Rs. in Lakhs | Amount Released Rs. in Lakhs | Committed expenditure Rs. in Lakhs | Savings Rs. in Lakhs |
|---|---|---|---|---|
| 791.39 | 400.00 | 787.51 | 367.77 | 419.74 |

కావున ఆదా అయిన నిధులుకు గాను, ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా ప్రతిపాదనలు తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలు |
|---|---|---|---|
| 1 | 1 | Providing 300mm DI pumping main from Chittinagar Junction to K.L.Rao park road junction along K.T.Road in Circle-1 area. | 50.00 |
| 2 | 2 | Construction of stair case to Santhi Nagar ELSR in 55th division. | 10.00 |
| 3 | 2 | Construction of stair case to Rajiv Nagar ELSR in 58th division. | 10.00 |
| 4 | 2 | Construction of stair case including painting to Satyanarayanapuram ELSR in 47th division. | 15.00 |
| 5 | 2 | Providing Water supply distribution network to Andhraprabha Colony area in Singh Nagar. | 95.00 |
| 6 | 3 | Laying of 1000 mm dia D.I Pumping main from Model Guest House (Near Prakasam Barriage) to 16 MGD Raw water Intake well in Head Water Works. | 239.74 |
| | | **Total** | **419.74** |

కావున 2010-2011 సంవత్సరమునకు ఆదా అయిన నిధులకుగాను పైన పేర్కొనబడిన పనులకు కౌన్సిలు వారి ఆమోదముతో కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదారాబాదు వారికి పరిపాలనా అనుమతి కొరకు పంపుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.V1-144464/2010)

233/809- విజయవాడ నగరము ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా ప్రకటించి యున్నందున మరియు ప్రస్తుతము ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ సరిగా లేనందున ఇటీవల జరిగిన ట్రాఫిక్ ఎడ్వయిజరి కమీటి సమావేశము నందు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో గ్రేటర్ హైదరాబాదు నగరములో మాదిరిగా ట్రాన్స్‌పోర్టేషన్ మరియు టాఫ్రిక్ మేనేజమెంటు సిస్టమ్‌ను ఏర్పాటుచేయుటకు ఒక విభాగము తో ఈ క్రింది తెలిపిన సిబ్బంది యొక్క సేవలు అవసరమగును.

1. కార్యనిర్వాహక ఇంజనీరు - 1
2. ఉపకార్యనిర్వాహక ఇంజనీరు - 1
3. సహాయక ఇంజనీర్లు - 2
4. డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ - 1

పైన తెలిపిన సిబ్బందికి వేతనములకు సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వము వారు ఏర్పాటుచేయవలసి ఉన్నది. మరియు సంకేతిక పరిజ్ఞానం బి.ఇ.యల్ వారు సమకుర్చవలసి యున్నది.

కావున నగరపాలక సంస్థకు పైన తెలిపిన పోస్టులను ఏవిధమైన ఆర్థిక భారము లేనివిధముగా మంజూరు చేయవలసినదిగా గవర్నమెంటు వారికి ఆమోదము కొరకు నగరపాలక సంస్థపై వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.CE-11318/06)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

234/810 - స్వర్గీయ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు స్వయం సహాయక సంఘాల మహిళల ఆసరా కొరకు ప్రవేశపెట్టినటువంటి డా. వై.యస్.ఆర్. అభయహస్తం పథకంలో కొత్తగా సంఘాలలో చేరినటువంటి మహిళలకు కూడా అవకాశము కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నగరపాలక సంస్థ ద్వారా తీర్మానము చేసి పంపించుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.332, ది.13-11-2014 నందు కౌన్సిల్ వారు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు.

సదరు విషయమై మెప్మా వారి నుండి ఉత్తర్వులు రావలసియున్నది. కావున పై సూచికలోని కౌన్సిల్ వారి తీర్మానము ననుసరించి అభయహస్తం పథకములో కొత్తగా సంఘాలలో చేరినటువంటి మహిళలకు కూడా అవకాశము కల్పించుటకు తగుచర్యలు తీసులకొనవలసినదిగా మిషన్ డైరక్టరు, మెప్మా వారికి లెటరు వ్రాయడమైనదని ఆఫీసువారు తీసుకున్న చర్యలను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.U2-135259/2009)

235/811- 36వ డివిజన్ కార్పోరేటరు శ్రీమతి షేక్ బీజాన్‌బీ గారు 36వ డివిజన్ వించిపేట రెల్లి వీధి కొండ పై భాగమున గల అతి పెద్ద వాటర్ ట్యాంకుకు ఏ మాత్రం రక్షణ లేదు. దీనివల్ల అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేలాది మంది త్రాగు నీరును అందిస్తున్న ఈ ట్యాంకు నీరు ఈ కార్యక్రమాలవల్ల కలుషితమయ్యే ప్రమాదముంది. కావున, తక్షణమే ఈ వాటర్ ట్యాంకుకు రక్షణ గోడ నిర్మించి, గేటును ఏర్పాటుచేసి సిబ్బంది ఒకరిని ఉంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

కౌన్సిల్ తీర్మానం నెం.318, తేది.13-11-14 లో ఆఫీసు రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించారు.

36వ డివిజన్‌లో వించిపేట రెల్లి వీధిలోని మంచినీటి రిజర్వాయర్‌కు చుట్టూ రక్షణ గోడ గేటును మరియు ఫెన్సింగును ది.31-12-2014న ఏర్పాటు చేయుట జరిగినది. వాల్వు ఆపరేటరు ప్రతిరోజూ పర్యవేక్షించుట జరుగుచున్నది. కావున కౌన్సిల్ వారికి సమాచారం కొరకు సమర్పించడమైనది.

236/812- డా. వై.ఎస్.ఆర్. అభయహస్తం పథకంలో సభ్యులుగా వుండి 60 సం.లు నిండినటువంటి మహిళలందరికీ త్వరితగతిన అభయహస్తం పెన్షను యిచ్చే విధంగా తగు చర్యలు తీసుకొనవసినదిగా కౌన్సిలు వారి తీర్మానము నెం.334, ది.13-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

అభయహస్తం పెన్షను మెప్మా వారిచే మంజూరు చేయబడుట జరుగును.

కావున అర్హులైన అభయహస్తం సభ్యులకు త్వరితగతిన పింఛన్లు మంజూరు చేయవలినదిగా కోరుచూ మిషన్ డైరక్టరు, మెప్మా వారికి లెటరు పంపడమైనదని ఆఫీసు వారు తీసుకున్న చర్యలను కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.U2-135259/2009)

237/813- శ్రీమతి పి.హ్యాపిమోజెస్, యస్.జి.టి. గారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరవలి గుంటూరు జిల్లా నుండి స్పౌస్ కేస్‌పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకుగాను నిరభ్యంతర సర్టిఫికెట్ కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో జులై 31, 2013 నాటికి 38 సెకండ్రీ గ్రేడు పోస్టులను డిస్ట్రిక్టు సెలక్షను కమిటీ వారికి వ్రాయటమైనది. తదుపరి శ్రీమతి పి.సుమ, యస్.జి.టి. గారు విజయవాడ నగరపాలక సంస్థ నుండి కాకినాడ కార్పోరేషన్‌కు ది.22-08-2013న బదిలీపై వెళ్లగా ప్రస్తుతము ఒక యస్.జి.టి. పోస్టు ఖాళీగా ఉన్నదని మరియు యస్.జి.టి. పోస్టు రోష్టరు పాయింటు 21 నందు "OC" వారి కొరకు కేటాయించుట జరిగినది.

మరియు MPDO, వేమూరు మండలము వారు పై అర్జీదారురాలి బదిలీపై అభ్యంతరము లేదని తెలిపినారు. మరియు ప్రభుత్వపు ఉత్తర్వులు నెం.G.O.Ms. No.823, ది.31-10-2007 ప్రకారము స్పౌస్ కేస్‌ను పరిగణలోకి తీసుకొనవచ్చును.

కనుక సదరు విషయమై అర్జీదారునకు నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయమై వ్రాయబడి ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.
(Rc.K2-140838/14).

238/814- శ్రీమతి ఎ.కె. అన్నపూర్ణ, గేడ్-2 తెలుగు పండిట్ విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్నారు. ది.08-01-2015న దాఖలు పరచిన అర్జీలో శ్రీమతి ఎ.కె. అన్నపూర్ణ, గ్రేడ్-2 తెలుగు పండిట్ తన యొక్క ఆరోగ్య పరిస్థితి మరియు వ్యక్తిగత మానసిక కారణముల దృష్ట్యా తన విధులను సక్రమముగా నిర్వర్తించలేకపోవుచున్నానని, కావున ది.28-02-2015 నుండి స్వచ్ఛంధముగా పదవి నుండి వైదొలగుటకు అనుమతించవలసినదిగా ఆఫీసు వారిని కోరియున్నారు. సదరు శ్రీమతి ఎ.కె. అన్నపూర్ణ, గ్రేడ్-2 తెలుగు పండిట్ గారి సర్వీసు పుస్తకము ననుసరించి వీరికి ది.29-02-2020 వరకు సర్వీసు యున్నది. ఆఫీసు వారు వీరి యొక్క స్వచ్ఛంద విరమణ గురించి మరియొకసారి పునరాలోచించుకొనవలసినదిగా ది.24-07-2014 తేదీన జారీ చేయబడిన నోటీసు ద్వారా తెలియజేయగా, దరిమిలా ఆఫీసు వారిచ్చిన నోటీసునకు బదులుగా తాను స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనియున్నానని, ది.28-02-2015 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, శ్రీమతి ఎ.కె. అన్నపూర్ణ, గ్రేడ్-2 గారిని ది.28-02-2015 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతి మంజూరు చేయుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (Rc.K3-108502/2014).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.09-02-2015 సోమవారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణా దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీ జాస్తి సాంబశివరావు
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి కొత్త రమాదేవి.
12. శ్రీ చెన్నుపాటి గాంధీ
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గౌరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్య
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి నాగోతి నాగమణి
30. శ్రీమతి కొరకాని అనురాధ
31. శ్రీమతి సుకాషి సరిత
32. శ్రీమతి టిప్పరమల్లి జమల పూర్ణమ్మ
33. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
34. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
35. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
36. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
37. శ్రీ షేక్ ఆసిఫ్
38. శ్రీమతి పైడిమాల సుభాషిణి
39. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
40. శ్రీమతి కె. అనసూయ
41. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
42. శ్రీ ఆత్కూరి రవికుమార్
43. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
44. శ్రీ గండూరి మహేష్
45. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
46. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
47. శ్రీ బుల్లా విజయ కుమార్
48. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
49. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
50. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
51. శ్రీమతి పిరియా జగదాంబ
52. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
53. శ్రీ నందెపు జగదీష్
54. శ్రీమతి పైడి తులసి
55. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
3. శ్రీ కోలపల్లి గణేష్
4. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
5. శ్రీ మహ్మద్ ఫాతుల్లా

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

### సంతాప తీర్మానములు :

(1) విజయవాడ నగరపాలక సంస్థలో 40వ డివిజన్ కార్పోరేటర్‌గా మార్చి, 2000 సం.ము నుండి మార్చి, 2005 వరకు పనిచేసి నగరాభివృద్ధికి సేవలందించిన శ్రీ వల్లూరి శ్రీనివాసులు గారు ది.15-12-2014 న మృతికి వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

(2) కృష్ణాజిల్లా నూజివీడు శాసన సభ్యుడిగాను, మంత్రిగాను, ఎమ్.ఎల్.సి. గా సేవలందించిన శ్రీ పాలడుగు వెంకట్రావు గారు ది.19-01-2015 న మృతికి వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

1/577 ధృవపరచడమైనది.

2/578 ప్రశ్నలు - సమాధానములు

3/579 ప్రభుత్వ అనుమతికి లోబడి, రెండు నెలలలో నిర్మాణం చేపట్టవలెననే షరతుతో స్థలమును కేటాయించుటకు ఆమోదించడమైనది.

4/580 ప్రభుత్వ ఉత్తర్వులు త్వరితగితిన వచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి చర్యలు తీసుకోవాలని తీర్మానించడమైనది.

5/581 ఆఫీసు సూచన ఆమోదిస్తూ, నగరపాలక సంస్థ చెల్లించే విధముగా ఆమోదించడమైనది.

6/582 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
7/583 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
8/584 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
9/585 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

10/586 పని జరుగుచున్నందున తీర్మానం అవసరం లేదని తెలియచేయడమైనది.

11/587 నగరపాలక సంస్థ షరతులకు లోబడి గ్రంధాలయము ఏర్పాటుకు స్థలము కేటాయించుటకు తీర్మానించడమైనది.

12/588 ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

13/589 తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

14/590 UCD విభాగములో ప్రత్యేకముగా ఒక ఉద్యోగిని నియమించి వచ్చిన అన్ని రకముల అర్జీలు పరిశీలించి తగు రశీదు యిచ్చు విధముగా చేయుటకు తీర్మానించటమైనది.

15/591 నిర్బంధ భీమా విధానము అమలు పరచుటకు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

16/592 సర్వశిక్ష అభియాన్ నిబంధనల ప్రకారం గౌరవ కార్పొరేటర్లు సలహాదారులుగా 8వ తరగతి వరకు విధ్యార్థుల తల్లి దండ్రులతో కూడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను 9, 10 తరగతుల వారికి స్కూల్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేస్తూ తరచూ సమావేశములు ఏర్పాటు చేస్తూ నగరపాలక సంస్థ విద్యా, సాంస్కృతిక ప్రత్యేక కమిటీ చైర్మన్ పాల్గొనేలా తీర్మానించడమైనది.

17/593 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

18/594, 30/606, 55/631, 205/781 } రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం చెల్లించుటకు తీర్మానించడమైనది. ఉత్తర్వులను రికార్డు చేయడమైనది.

19/595 జన్మభూమిలో వచ్చిన అర్జీలన్నీ పరిశీలించి ఆన్‌లైన్‌లో వుంచి ఆయా శాఖలకు పంపించుటయేగాక స్థానిక కార్పోరేటర్లకు కూడా ఒక నివేదిక యివ్వవలసినదిగా తీర్మానించటమైనది.

20/596 రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు పొందుటకు వీలుగా తగు ప్రణాళికలు రూపొందించి తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

21/597<br>34/610 } ప్రతిపాదన ఆమోదిస్తూ, తెలుగులో బోర్డులు ఏర్పాటు చేస్తూ తక్షణమే బోర్డులు ఏర్పాటు చేయించవలసినదిగా తీర్మానించడమైనది.

22/598<br>44/620<br>152/728<br>190/766<br>191/767<br>192/768 } ప్రస్తుతము వున్న మరుగు దొడ్లకు మరమ్మత్తులు నిర్వహించి, పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా కోరడమైనది.

23/599 అర్హులైన వారందరికి పింఛనులు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

24/600 అవగాహన కల్పించే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

25/601 పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా కోరడమైనది.

26/602 సత్వర చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

27/603 ప్రతిపాదన ఆమోదిస్తూ, మేయరు, కమీషనరు గార్లతో కూడిన విజయవాడ నగర పింఛనుల కమిటి విచారణ జరిపి చర్యలు చేపట్టవలసినదిగా కోరడమైనది.

28/604 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

29/605 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

31/607 రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున తగిన విధంగా చర్యలు అమలు జరపాలని తీర్మానించడమైనది.

32/608 పింఛను కోసం వచ్చి మరణించిన పడాల కాంతమ్మ అను ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం అందచేసినందున తీర్మానం అవసరం లేదని తీర్మానించడమైనది.

33/609 తగు యంత్రాంగమును ఏర్పాటు చేయుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

35/611<br>106/682 } పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

36/612 మరమ్మత్తులు నిర్వహించి చుట్టూ వున్న పొదలు తొలగించవలసినదిగా తీర్మానించడమైనది.

37/613 పాత రాజరాజేశ్వరిపేటలో ఇ-సేవా కేంద్రమును ఏర్పాటు చేయవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

38/614 ప్రతిపాదన ఆమోదించడమైనది.

39/615 ట్రై సైకిళ్లు, రిక్షా బండ్లు తయారు చేసిన వెంటనే ప్రాధాన్యతా క్రమములో పంపిణి చేయుటకు తీర్మానించడమైనది.

40/616, 47/623, 62/638, 76/652, 108/684 ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది

41/617 రాష్ట్రం విడిపోయినందున ఆంధ్రప్రదేశ్‌లో కార్పోరేషన్‌లు, మున్సిపాలిటీలకు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం రూపొందించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

42/618, 65/641 సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద రిపేర్లు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

43/619 డివిజనులు వారీగా పింఛను విడదీసి ఏ డివిజన్ పింఛనులు ఆ డివిజన్‌లోనే వుండునట్లుగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

45/621 ప్రతిపాదన ఆమోదించడమైనది.

46/622 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

48/624 పరిశీలన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి పంపుటకు నిర్ణయించడమైనది.

49/625 జనాభా ప్రాతిపదికన చర్యలు చేపట్టవలసినదిగా ఆరోగ్య శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

50/626, 51/627, 68/644 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

52/628, 206/782 ఖాళీలను భర్తీచేయు విషయములో ఒక విది విధానం నిర్ణయించి తగు నిర్ణయం చేయుటకు మేయర్ గారికి అధికారం ఇస్తూ తీర్మానించడమైనది.

53/629 ఇప్పటికే దుకాణంలు కేటాయింపులు జరిగినందున రాబోయే కేటాయింపులలో సీనియారిటీ గ్రూపులకు ప్రాధాన్యత కల్పించవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

54/630 రంగులతో నిమిత్తం లేకుండా నగరపాలక సంస్థ పేరుతోపాటు లోగోను కూడా ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

56/632 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

57/633 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

58/634, 72/648, 88/664 దాతల సహకారంతో బస్ షెల్టర్ల నిర్మాణమునకు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను, ఆర్.టి.సి. వారిని కోరడమైనది.

59/635 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

60/636 తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరడమైనది.

61/637, 67/643 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

63/639 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

64/640 పార్కులు, లైటింగ్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

66/642 బి-ఫారం, డి-ఫారం పట్టా స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

69/645 ప్రతిపాదన ఆమోదిస్తూ, చుండూరు వెంకట రెడ్డి గారి కుటుంబ సభ్యుల సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు కొరకు తీర్మానించడమైనది.

70/646 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

71/647 Traffic & Sports ప్రత్యేక కమీటీకి రిఫరు చేయడమైనది.

73/649 సత్వరమే పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

74/650 పాత యూరినల్స్‌కు మరమ్మత్తులు నిర్వహించి వాడుకలోకి తీసుకురావాలని తీర్మానించడమైనది.

75/651 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

77/653, 89/665, 90/666 సత్వరమే తగు చర్యలు చేపట్టవలసినదిగా ఆరోగ్య శాఖ వారిని కోరుతూ వైరాలజి లేబరెటరీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

78/654 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

79/655 ప్రతిపాదన ఆమోదించడమైనది.

80/656 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

81/657 ప్రతిపాదన ఆమోదించడమైనది.

82/658 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.
83/659 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

84/660 ఉన్నది ఉన్నట్లుగా టెండర్లు పిలిచి, టెండరు ద్వారా వచ్చిన నిధులతో నిర్మాణం పూర్తి చేయుటకు తీర్మానించడమైనది.

85/661 మార్కెటింగ్ శాఖ వారితో సంప్రదింపులు నిర్వహించి తరలించుటకు తీర్మానించడమైనది.

86/662 ప్రతిపాదన ఆమోదించడమైనది.

87/663 ప్రతిపాదన ఆమోదించడమైనది.

91/667 ప్రతిపాదన ఆమోదిస్తూ, సత్వర చర్యలు చేపట్టవలసినదిగా పట్టణ ప్రణాళికా శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

92/668 ప్రతిపాదన ఆమోదిస్తూ, సత్వర చర్యలు చేపట్టవలసినదిగా రెవెన్యూ, పట్టణ ప్రణాళికా శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

93/669 సర్వే నిర్వహించి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

94/670 ప్రతిపాదన ఆమోదించడమైనది.

95/671 బస్ ఏర్పాటు చేయవలసినదిగా ఆర్.టి.సి. వారిని కోరుతూ తీర్మానించడమైనది.

96/672 ప్రతిపాదన ఆమోదించడమైనది.

97/673 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

98/674 ఇళ్లలోని విద్యుత్ స్థంభాలను మార్చవలసినదిగా విద్యుత్ శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

99/675 ఈద్గ మోతా మసీదు కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

100/676 సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద రిపేర్లు, తగు ఏర్పాట్లు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

101/677 }
104/680 } సత్వర చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత శాఖల అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

102/678 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

103/679 పెండింగ్‌లో వున్న అన్ని పింఛనులను, వితంతువులకు, హెచ్.ఐ.వి. ఉన్న వారికి అధిక ప్రాముఖ్యతనిచ్చి పింఛనులు మంజూరు చేయవలసినదిగా డి.ఆర్.డి.ఏ మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

105/681 స్వయం సహాయక సంఘాలకు పూర్తి అవగాహన కల్పించి, మెప్మా వారి సూచనల మేరకు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరడమైనది.

107/683 ప్రతిపాదన ఆమోదించడమైనది.

109/685 ప్రస్తుత దాత కోరిక మేరకు బస్ స్టాపు పున:నిర్మాణం చేసి వారు కోరిన పేర్లతో బస్ స్టాప్‌ను నిర్మించుటకు తీర్మానించడమైనది.

110/686 నగరంలో ఏ ఏ ప్రాంతాలలో ఎక్కడెక్కడ వంతెనలు అవసరమో గుర్తించి వాటికి అంచనాలు రూపొందించి తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరడమైనది.

111/687, 112/688, 113/689, 114/690, 115/691 } రోడ్లు, డ్రైయిన్లు, భవనాల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

116/692, 211/787 } ఆఫీసు వారి సూచన ప్రకారం గ్రీనరీ ఏర్పాటు చేసి పార్కుగా అభివృద్ధి చేయాలని, దోభిఖానా నిర్మాణం ఏర్పాటు సాధ్యం కాదని తీర్మానించడమైనది.

117/693 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

118/694 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

119/695 సర్వశిక్ష అభియాన్ నిధుల నుండి పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

120/696 విద్యా, సాంస్కృతిక కమిటీకి రిఫర్ చేయడమైనది.

121/697 తగు చర్యలు చేపట్టవలసినదిగా పట్టణ ప్రణాళికా శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

122/698 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

123/699 రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు, భవనాలు శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

124/700 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

125/701 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

126/702 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

127/703 ఆర్చీల నిర్మాణమునకు అనుమతులు లేనందున ఈ ప్రతిపాదన అమలు చేయటం సాధ్యంకాదని తెలియచేయడమైనది.

128/704 పూర్తి సమాచారముతో ప్రతిపాదన తదుపరి సమావేశము నందుంచవలసినదిగా గౌరవ సభ్యురాలిని కోరుతూ తీర్మానించడమైనది.

129/705 ప్రభుత్వ విధాన ప్రకటన కనుక దీన్నిపై తీర్మానం చేసే అవసరం నగరపాలక సంస్థకు లేదని తెలియచేయడమైనది.

130/706 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

131/707 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

132/708 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

133/709 రోడ్లు, డ్రైయిన్లు, భవనాల ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

134/710 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

135/711 పార్కులో క్రీడా కోర్టులు ఏర్పాటుకు అవకాశం లేనందున, ప్రత్యామ్నాయ స్థలమును పరిశీలించి తదుపరి సమావేశము నందుంచవలసినదిగా అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

136/712 సరియైన స్థలమును గుర్తించి శానిటరీ కార్యాలయము నిర్మాణము చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

137/713 సాంకేతిక నిపుణుల సలహా మేరకు తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

138/714 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

139/715 ప్రతిపాదన ఆమోదించడమైనది.

140/716 సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద రిపేర్లు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

141/717 పూర్తి స్థాయిలో చర్చించి కొత్త పద్ధతిలో నియంత్రణకు చర్యలు చేపట్టుటకు కమీషనర్ గారికి అధికారం ఇస్తూ తీర్మానించడమైనది.

142/718 సమగ్ర సర్వే నిర్వహించి పట్టణ ప్రణాళికా మరియు ఇంజనీరింగ్ శాఖ వారు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

143/719 అవసరమైనచోట్ల తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

144/720 ఆగిపోయిన 3000 పైచిలుకు రోల్‌బ్యాక్ పింఛనులను తక్షణమే పరిశీలించి మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

145/721 గౌరవ కార్పొరేటర్లు చైర్మన్‌లుగా వున్న డివిజను స్థాయి జన్మభూమి కమిటి వారు సూచించిన వారికి బ్యాంక్‌లతో సంప్రదించి అన్ని రకముల లోనులు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత శాఖాధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

146/722 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటీకి రిఫర్ చేయడమైనది.

147/723 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

148/724 రోడ్లు, డ్రైయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

149/725 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

150/726 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

151/727 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

153/729 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

154/730 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

155/731 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

156/732 ప్రతిపాదన ఆమోదించడమైనది.

157/733 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

158/734 విగ్రహాలకు అనుమతి లేనందున ఈ ప్రతిపాద అమలు సాధ్యం కాదని తెలియచేయడమైనది.

159/735 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

160/736 రోడ్లు, డ్రైయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

161/737 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

162/738 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

163/739 ప్రతిపాదన ఆమోదించడమైనది.

164/740 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

165/741 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటికి రిఫర్ చేయడమైనది.

166/742 ప్రతిపాదన ఆమోదించడమైనది.

167/743 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

168/744 తగు చర్యలు చేపట్టవలసినదిగా అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

169/745 ప్రతిపాదన ఆమోదించడమైనది.

170/746 తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

171/747 ప్రతిపాదన ఆమోదించడమైనది.

172/748 ప్రతిపాదన ఆమోదించడమైనది.

173/749 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

174/750 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటీకి రిఫర్ చేయడమైనది.

175/751 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది.

176/752 పార్కులు, లైటింగ్ ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

177/753 మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల కమిటీకి రిఫర్ చేయడమైనది.

178/754 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

179/755 రోడ్లు, డ్రైయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

180/756 పార్కులు, లైటింగ్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

181/757 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

182/758 ప్రతిపాదన ఆమోదిస్తూ అన్ని పోస్టులను మంజూరుచేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

183/759 రోడ్లు, డ్రైయిన్లు,భవనాలు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది.

184/760 సత్వరమే తగు చర్యలు చేపట్టవలసినదిగా సంబంధిత అధికారులను కోరడమైనది.

185/761 S.C., S.T. నిధుల నుండి మరమ్మత్తులు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

186/762 ప్రతిపాదన ఆమోదిస్తూ, రిజిస్ట్రేషన్స్ సౌకర్యం కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

187/763 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

188/764 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

189/765 రోడ్లు, డ్రైయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

193/769 ప్రతిపాదన ఆమోదించడమైనది.

194/770 రోడ్లు, డ్రైయిన్లు, భవనాలు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

195/771 ఆర్చీల నిర్మాణమునకు అనుమతులు లేనందున ఈ ప్రతిపాదన అమలుచేయటం సాధ్యంకాదని తెలియచేయడమైనది.

196/772 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

197/773 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

198/774 మిగిలిన పాత్రికేయులకు కూడా హెల్త్ కార్డులను మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

199/775 ప్రతిపాదన ఆమోదించడమైనది.

200/776 ప్రతిపాదన ఆమోదించడమైనది.

201/777 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

202/778 అర్హులైన వారందరికి పింఛనులను తక్షణమే మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

203/779 ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

204/780 ప్రతిపాదన ఆమోదించడమైనది.

207/783 ప్రతిపాదన ఆమోదిస్తూ, సంబంధిత విద్యుత్ శాఖ వారు షరతులకు అంగీకరిస్తూ లేఖలను కమీషనర్ గారికి సమర్పించే విధంగా తీర్మానించడమైనది.

208/784 ఆఫీసు సూచన ప్రకారం ఇళ్ల కేటాయింపులు చేపట్టుటకు తీర్మానించడమైనది.

209/785 అంచనాలు రూపొందించి తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

210/786 ఆఫీసు సూచన ప్రకారం ఈ ప్రతిపాదన అమలు చేయుటం సాధ్యం కాదని తెలియచేయడమైనది.

212/788 నగరపాలక సంస్థకు చెందిన పార్కులు అభివృద్ధి మరియు ఆదాయం దృష్టినందుంచుకొని గతంలో ఆశక్తి వ్యక్తీకరణ వ్యక్తం చేసిన గుత్తేదారుని పిలిచి, చర్చలను జరిపి పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

213/789 ఆఫీసు వారి సూచన ప్రకారం హౌసింగ్ కార్పొరేషన్ వారితో చర్చించి తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

214/790 ప్రతిపాదన ఆమోదించడమైనది.

215/791 సమగ్ర సర్వే నిర్వహించుటకు కమీషనరు గారికి అధికారము ఇస్తూ తీర్మానించడమైనది.

216/792 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

217/793 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

218/794 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

219/795 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

220/796 సమగ్ర సర్వే అనంతరము వచ్చే నివేదికను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనుటకు తీర్మానించడమైనది.

221/797 జిమ్ నిర్మాణము జరిగినందున జిమ్ సామాగ్రి ఏర్పాటు చేయుటకు, ఇకపై సదరు ఎ.కె.టి.పి.ఎం. స్కూలులో ఏ విధమైన కేటాయింపులు జరగరాదని తీర్మానించడమైనది.

222/798 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

223/799 } ఇప్పటికే పని జరిగినందున తీర్మానం అవసరం లేదని తెలియచేయడమైనది
226/802 }

224/800 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

225/801 ప్రభుత్వ జి.ఓ.ను రికార్డుచేస్తూ ఉత్తర్వులను అమలుపరుస్తూ తీర్మానించడమైనది.

227/803 పరిశీలన నిమిత్తం వాయిదా వేయడమైనది.
228/804 పరిశీలన నిమిత్తం వాయిదా వేయడమైనది.

229/805 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

230/806 మల్టీ పర్పస్ నిర్మాణము చేపట్టుటకు కమీషనర్ గారికి అధికారము ఇస్తూ తీర్మానించడమైనది.

231/807 టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా విక్రయించటం కాక ఉన్నది ఉన్నట్లుగా లీజుకిచ్చుటకు గల అవకాశములను పరిశీలించుటకు తీర్మానించడమైనది.

232/808 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

233/809 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములపై తీర్మానములు**

234/810 మెప్మా వారి నుండి ఆదేశములు వచ్చిన వెంటనే అమలుపరచుటకు తీర్మానించడమైనది.

235/811 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

236/812 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

237/813 ప్రతిపాదన ఆమోదించడమైనది.

238/814 ప్రతిపాదన ఆమోదించడమైనది.

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో రాత్రి గం.7.50 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- జి. నాగరాజు,
అదనపు కమీషనర్ (జెనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.